


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 299 • పేజీలు : 12 • ఆదివారం 21 జూలై 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati



## ఎంపీలకు దిశానిర్దేశం

- అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలి
- సమన్వయంలో సమస్యల సాధనకు కృషి
- అమరావతి, పోలవరం సాధన కోసం గట్టిగా పట్టు
- పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడాల్సిన అంశాలపై చర్చ
- కేంద్ర పథకాల ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు
- విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను గాడిన పెట్టేందుకు చర్యలు
- విభజన హామీల్లో రాష్ట్రానికి రావాల్సిన అంశాలపై చంద్రబాబు సూచనలు
- పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** ఏపీ అభివృద్ధే ప్రధాన అజెండాగా పోటీపడి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఈనెల 22 నుంచి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. మంత్రుల నుంచి వివిధ శాఖలకు చెందిన సమాచారం తీసుకుని కేంద్రంతో సంప్రదింపులు జరపాలని సీఎం బాబు సూచించారు. అవసరాన్ని బట్టి రాష్ట్ర మంత్రులను వెంటబెట్టుకుని ఆయా శాఖలకు చెందిన కేంద్ర మంత్రులను కలవాలని ఆదేశించారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు రావాల్సిన నిధులపై భేటీలో చర్చించారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖల నుంచి తెచ్చుకోవాల్సిన నిధులు, వివిధ కేంద్ర పథకాల ద్వారా మరింత ప్రయోజనం పొందేందుకు చేయాల్సిన కృషిపై సీఎం చంద్రబాబు సూచనలు చేశారు. అమరావతి, పోలవరం వంటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వ సాయం వంటి అంశాలపై విస్తృత సమన్వయంపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కోసం ఒక్కో ఎంపీకి ఇప్పటికే కొన్ని శాఖలు చొప్పున బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. నేటి సమావేశంలో మంత్రులను కూడా ఎంపీలకు సీఎం జతచేయనున్నారు. పార్లమెంటు సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో వివిధ ప్రాజెక్టులకు భూముల కేటాయింపునకు

మిగతా 7లో

### మాజీ సీఎం జగన్‌కు ధైర్యం లేదు: సీఎం చంద్రబాబు

*అసెంబ్లీ సమావేశాల నుంచి పారిపోయేందుకే జగన్ ఢిల్లీ డ్రామాలు ఆడుతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. " శ్వేతపత్రంలోని వాస్తవాలను ఎదుర్కొనే ధైర్యం జగన్‌కు లేదు. ఆయన పెంచిపోషించిన గంజాయి, డ్రగ్స్ సంస్కృతి వల్లే అనర్థాలు. వినుకొండ హత్య గంజాయి వల్లే జరిగినట్లు వైకాపా నేతలే ఒప్పుకొన్నారు. శాంతిభద్రతల అంశంలో నేతలంతా క్రమశిక్షణ పాటించాలి. వైకాపా అబద్ధపు విషప్రచారాన్ని సమర్థంగా తిప్పికొడదాం. ఒకట్రెండు కార్పొరేషన్లకే జగన్ నిధులు మళ్లించారు. ఖజానా మొత్తాన్ని ఖాళీ చేసి వెళ్లిపోయారు" అని చంద్రబాబు అన్నారు. శాంతిభద్రతలపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేస్తామన్నారు.*

## ఏపీని వదలని వర్షాలు



- పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు
- ప్రకాశం బ్యారేజీ నుంచి నీటి విడుదల
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తం
- మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లొద్దని సూచన
- ఏపీ, ఒడిశా మధ్య నిలిచిపోయిన రాకపోకలు
- పలు జిల్లాల్లో ప్రత్యక్ష చర్యల్లో కలెక్టర్లు

**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** కురుస్తున్న భారీ వర్షాలు ఏపీలోని పలు జిల్లాలను అతలాకుతలం చేస్తున్నాయి. ఉమ్మడి విశాఖ జిల్లాను భారీ వర్షాలు ముంచెత్తాయి. విశాఖ జిల్లాలో భారీ వర్షాల కారణంగా విద్యా సంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు. అనకాపల్లి జిల్లాలో కల్యాణపులోవ జలాశయం

మిగతా 7లో

## బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం ఉంటుంది

### కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు



**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** ఈసారి కేంద్ర బడ్జెట్ ఏపీకి న్యాయం జరిగేలా ఉంటుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీలో వెనుకబడిన జిల్లాలు ఉన్న క్రమంలో ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్ విషయంలో వెసులుబాటు కల్పించాలని కేంద్రాన్ని కోరతామన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కాబోదని అన్నారు. కేంద్ర నిధులను గత జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని, కేంద్ర పథకాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని చెప్పారు.

## సీఎం కార్యాలయంలో శాఖల కేటాయింపు




**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయంలోని నలుగురు అధికారులు పర్యవేక్షించాల్సిన శాఖలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీఎం ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్రకు సీఎం కార్యాలయం, సాధారణ పరిపాలనశాఖ, హోమ్, ఆర్థిక, ఎక్సైజ్, రెవెన్యూ, దేవాదాయ శాఖలు కేటాయించారు. ఏవీ రాజమౌళికి జలవనరులు, విద్యుత్, గనులు, వ్యవసాయం, సీఎంఆర్ఎఫ్, ఫిర్యాదులు తదితర శాఖలు పర్యవేక్షించనున్నారు. ప్రద్యుమ్నకు రవాణా, పురపాలక, పంచాయతీరాజ్, ఆర్టీజీఎస్, అటవీ, పౌరసరఫరాల శాఖలు కేటాయించారు. కార్తికేయ మిశ్రాకు ఆర్థిక, ఐటీ, ఎస్ఆర్ఎస్ఐ వ్యవహారాలు, సమాచార పౌరసంబంధాలు, పరిశ్రమలు, సీఎం ఢిల్లీ, విదేశీ పర్యటనల సమన్వయం తదితర విభాగాలు చూడనున్నారు.



విశాఖపట్నం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గిరిప్రదక్షిణలో శ్రీ స్వామివారి రథం, ఆలయ వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజు ప్రారంభించారు. ఈ ఊరేగింపులో అశేషంగా భక్తులు పాల్గొన్న దృశ్యం....

## బంగ్లాదేశ్‌లో అల్లర్లు



- అట్టుడుకుతున్న బంగ్లాదేశ్
- అల్లర్లు, కర్ఫ్యూతో అల్లకల్లోలం
- ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఎత్తేయాలంటూ విద్యార్థి సంఘాల ఆందోళనలు
- సైన్యాన్ని రంగంలోకి దింపిన బంగ్లా ప్రభుత్వం
- స్వదేశానికి వస్తున్న భారతీయ విద్యార్థులు
- హింసాత్మక ఘటనల్లో వంద మందికిపైగా మృతి

7



## ఎందుకింత అహంకారం?

- పార్లమెంట్‌లో రాహుల్ ఎన్నోసార్లు అహంకారం ప్రదర్శించారు
- పార్టీ మీటింగ్‌లో అమిత్ షా వ్యాఖ్యలు

7

## సెర్చ్ ఆపరేషన్లు చేపడుతున్న భద్రతా దళాలు

- చర్యలను వేగవంతం చేసిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు
- ఉగ్రవాదులకు మద్దతిచ్చే వారిపై ప్రత్యేక దృష్టి
- 500 మంది పారా స్పెషల్ ఫోర్సెస్ కమాండోల మోహరింపు



**న్యూఢిల్లీ, జూలై 20:** జమ్మూకశ్మీర్ జవాన్లపై జరుగుతున్న ఉగ్రదాడులు ఆందోళనకు గురి చేస్తున్నాయి. ఈ దాడుల్లో సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారు. జమ్మూ, రాజౌరీ, పూంచ్, రియాసి, కథువా జిల్లాలు ఉగ్రవాదులకు లక్ష్యంగా మారుతుండడంతో భద్రతా దళాలు సెర్చ్

మిగతా 7లో

## ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

7

## చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలి

ఏపీ హైకోర్టు వెల్లడి

7






## యూపీఎస్సీ ఛైర్మన్ రాజీనామా

- ఐదేళ్ల పదవీకాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా
- పదిహేను రోజుల క్రితమే రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు వెల్లడి
- రాజీనామాను స్వీకరించలేదని సమాచారం

7



## రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

- ప్రజల్లో ఆగ్రహానికి దారితీసేలా పాలన
- పార్లమెంటులో అరాచకాలపై గళమెత్తండి
- రాష్ట్రపతి పాలనకు డిమాండ్ చేయండి
- చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలి
- పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదు
- బుధవారం ఢిల్లీలో నిరసన తెలుపుతాం
- ఇప్పటి వరకు రాష్ట్రంలో 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారు..
- ఎంపీల సమావేశంలో వైఎస్ జగన్ సూచన

**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో తీవ్ర వైఫల్యం జరిగిందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. వైఎస్సార్‌సీపీని అణగదొక్కడం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సాధ్యం కాదని, పైగా ఈ అరాచక పాలన ప్రజల్లో ఆగ్రహానికి దారి తీస్తుందని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. పార్లమెంట్ సమావేశాల్లో చర్చించాల్సిన అంశాలపై ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో హత్యలు, దాడులు, ఇతర హింసాత్మక

మిగతా 7లో



## ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపేస్తా

- నాపై జరిగిన దాడిని ఖండించిన జెలెన్స్కీ
- ఎన్నికల్లో గెలిస్తే అధికారం చేపట్టకముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తా..
- ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి డొనాల్డ్ ట్రంప్ భరోసా

**వాషింగ్టన్, జూలై 20:** చర్చల ద్వారా రష్యాతో జరుగుతున్న ఘర్షణ ఆగేలా చూస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి డొనాల్డ్ ట్రంప్

మిగతా 7లో

## నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం




- సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, జూలై 20 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే

మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# చదువు-బతుకుతెరువు

విద్యా వ్యవస్థలో కొత్త విధానాలు వచ్చేశాయి,ఇంకా ఇంకా వస్తున్నాయి.చదువుల్లో ఎన్నో మార్పులు రావాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. విద్యా విధానంలో సంస్కరణలు సమగ్రంగా జరగాలని పెద్దలు దశాబ్దాలుగా సూచిస్తున్నారు. నూతన విద్యా విధానం-2020ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించి కూడా చాలా కాలమైంది.దీని ప్రభావం, పరిణామాలు,ఫలితాలపై సమగ్ర సమీక్షలు జరగాలి.మనో వికాసానికి -ఉపాధికి - జాతి ప్రగతికి తోడ్పడని విద్య నిరర్ధకం.చాలా ఏళ్ళ నుంచి పాత చింతకాయ పచ్చడి జాడీల్లోనే విద్య ఉండి పోయింది. చాలా తక్కువ కోర్సులకే డిమాండ్ ఉండి,ఎన్నో సబ్జక్ట్స్ నిరర్ధకంగా మారిపోయిన సందర్భాలు ఇంకా సమసిపోలేదు. 'డిమాండ్-సప్లై' సూత్రం అమలులో సంపూర్ణత్వం సాధించాల్సివుంది. పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదివి కూడా చిన్న చిన్న ఉద్యోగాలకే, చాలీ చాలని జీతాలకే పరిమితమైపోయిన వారు ఎందరో మన మధ్య అలాగే ఉన్నారు. అటు వృత్తి నైపుణ్యం లేదు - ఇటు కమ్యూనికేషన్ స్కిల్స్ లేవు. కేవలం సర్టిఫికెట్స్ తప్ప జ్ఞానం అంతంతమాత్రమే అనే పరిస్థితుల్లో చాలామంది ఉన్నారు. ఆ సర్టిఫికెట్స్ కూడా అన్ని ఉద్యోగాలకు పనికి రావు. చదివిన విద్యకు - చేసే ఉద్యోగానికి ఏమాత్రం సంబంధం లేకుండానే విద్యా వ్యవస్థ నిన్నటి వరకూ బలంగా వేళ్లూనుకొని ఉంది. 75 ఏళ్ళ స్వతంత్ర భారతంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి. కానీ,ప్రపం చంలో మారుతున్న పరిస్థితులకు,అవసరాలకు అనుగుణంగా విద్యా వ్యవస్థను మార్చుకుంటూ వెళ్లడంలో బలమైన అడుగులు పడలేదు.ఎక్కువమంది చిరుద్యోగులుగా, నిరుద్యోగుల ుగా మిగిలిపోయారు. దేశ అవసరాలకు ఈ చదువులు ఉపయోగ పడిన దాఖలాలు తక్కువే. వ్యక్తిగతంగానూ ఆ విద్యార్థికి అవి ఉపయోగపడలేదు. అలా విద్యా విధానం రెంటికి చెడ్డ రేవడి చందంగా మారింది. ప్రధానంగా నిపుణుల కొరత చాలా ఎక్కువగా ఉంది.పరిశోధన చాలా పేదగా ఉంది.కొన్ని కోర్సులు మాత్రమే ఉపయోగపడ్డాయి. కొంతమంది మాత్రమే ప్రయోజ కులయ్యారు. కొందరు బ్రెయిన్ డ్రయిన్ పేరుతో విదేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. భారతదేశంలో ప్రతిభకు ఢోకా లేదు.మానవ వనరులు పుష్కలంగా ఉన్నాయి. వ్యవస్థీకృతమైన విధానాలలో ఉన్న లోపాల వల్ల,మనం చైనా,మరికొన్ని దేశాలను దాటి ముందుకు వెళ్లలేకపోయాము. విద్యా విధానం సక్రమంగా, ఫలవంతంగా ఉండి ఉంటే, ఎన్నో దేశాలను ఈపాటికే అధిగమించి వుండే వాళ్ళం. ఈ ఆధునిక విద్యా విధానం రాక ముందు, మనం జ్ఞాన స్వరూపులం. భారతదేశం జ్ఞానభూమిగా వాసికెక్కిన చారిత్రక వైభవం గతంలోకి వెళ్ళిపోయింది. అపారమైన జ్ఞానానికి నెలవైన వేదభూమి మనది. లార్డ్ మెకాలే మొదలు, ఎందరో పాశ్చాత్యులు మన మూలాలనే దెబ్బతీశారు. అటు సంప్రదాయ జ్ఞానం లేదు. ఇటు కావాల్సినంత అత్యాధునికత లేదు. ఇన్నాళ్ల కు, ఇన్నేళ్లకు కేంద్ర ప్రభుత్వం కదిలి వచ్చి, కొత్త విద్యా విధానం తీసుకువచ్చింది. ఇందులో కొన్ని బాగున్నాయి, కొన్ని ఆచరణకు దూరంగా ఉన్నాయి.మరికొన్ని సమగ్రతకు దగ్గరగా లేవు. విద్యా విధానంపై తరచూ పునః సమీక్షలు చేసుకుంటూ ముందుకు సాగాలి.బోధనలో ఎడ్యుకేష నల్ సైకాలజీని మరువ రాదు.న్యూరోలాజికల్, బయోలాజికల్ అంశాలు కూడా పరిగణలోకి తీసుకోవాలి. నూతన విద్యా విధానంపై ఇంకా అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉంది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం చాలా ముఖ్యం. ఫెడరల్ వ్యవస్థలో విద్యారంగం ఉమ్మడి లిస్ట్ (కాన్ కరంట్)లో ఉంది. సబ్జక్ట్స్ తో పాటు బోధనా భాష కూడా ముఖ్యమైంది.ఇది కేవలం భాషాపరమైన అంశం కాదు. విద్యార్థి మానసిక స్థాయి, గ్రహణశక్తికి కూడా సంబంధించిన విషయం.జాతీయ విద్యా విధానమంతా ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. ఆరోగ్య,న్యాయ విద్యలను ఎందుకు ప్రత్యేకంగా ఉంచారో స్పష్టత రావాలి. విద్యార్థి దశలో బాల్యం చాలా కీలకమైంది. ముఖ్యంగా 10-11ఏళ్ళ వయస్సు వరకు మాత్రమే మెదడూ ఎదుగుతూ ఉంటుంది.ఆ తర్వాత ఎదుగుదల పెద్దగా ఉండదని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, మనం ఇచ్చే ఆహారం,కల్పించే వాతావరణం,బోధనా విధానాలు చాలా చాలా కీలకమైనవి. వివిధ వయస్సుల్లో, మెదడు ఎదుగుదలకు తగ్గట్టుగా చదువులు ఉండాలి.ఐదవ తరగతి వరకూ,అంటే కనీసం 10ఏళ్ళ వయస్సు వరకూ మాతృభాషలో లేదా స్థానిక భాషలో బోధన ఉండడమే సరియైన పద్ధతి. గ్రహణశక్తి ఈ భాషలకే ఉంటుంది, అంతర్జాతీయ,జాతీయ భాషలను ఒక సబ్జెక్టుగా ఉంచితే సరిపోతుందని భాషాశాస్త్రవేత్తలు, ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్స్ అభిప్రాయప డుతున్నారు. అంతర్జాతీయంగా ఉపయోగపడే ఇంగ్లిష్ విద్యా బోధన 10-11ఏళ్ళ వయస్సు నుంచి ప్రవేశపెట్టవచ్చు. ఉన్నత విద్యలోకి చేరేంత వరకూ తప్పనిసరిగా మాతృభాష ఒక సబ్జెక్టు గా ఉండాలి. భాషా సంస్కృతులపై విద్యార్థికి తప్పకుండా అభిమానం,ప్రేమతో కూడిన అవగాహ న కల్పించాలి. సంస్కృతిని విద్యార్థి సొంతం చేసుకోవాలి. సబ్జక్ట్స్‌తో పాటు కళలు, యోగా, ఆటలు, వినోదాలు కూడా చాలా అవసరం. సరికొత్త విద్యావిధానంలో వీటిని కూడా ఇప్పుడు చేర్చారు. ఇది మంచి పరిణామమే. వృత్తివిద్యను కూడా జోడించి, బోధన సాగించాలనేది కూడా మంచి ఆలోచన. ఒక్కొక్క రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క విద్యా విధానం పాటించడం ఆహ్వానించదగ్గ పరిణామం కాదు. విద్యా విధానంలో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు బడ్జెట్ కేటాయింపులు కూడా ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ అంశాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలి.హక్కులు-అవసరాలు- ఆచరణ- సంస్కృతి-సంప్రదాయం -సామాజిక స్వరూపం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొనే రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉండాలి. చదివిన చదువు విద్యార్థికి, కుటుంబానికి,రాష్ట్రానికి,దేశానికి ఉప యోగపడినప్పుడే ఆ విద్య ప్రయోజనం సంపూర్ణంగా నెరవేరుతుంది.6వ తరగతి నుంచే వృత్తి విద్యను ప్రవేశపెట్టడంపై మిశ్రమమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వయస్సువారికి ఈ విధానాన్ని రూపకల్పన చెయ్యడం ఎంతవరకూ సబబు? అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎం.ఫిల్ ఎత్తివేయడం మంచి ఆలోచన.అదే సమయంలో పి.హెచ్.డిల్లో కూడా ఎక్కువ భాగం నాణ్యతాలోపం ఉంది. మిగిలిన తరగతుల్లాగా,జ్ఞానం తక్కువ, సర్టిఫికెట్ ప్రధానంగా ఇప్పటి వరకూ నడిచాయి. పరిశోధనల్లో ప్రతిభ, ప్రావీణ్యతలు ముఖ్యం. అది ఏ సబ్జెక్టు అయినప్పటికీ, కఠినమైన పర్యవేక్షణ ఉండాలి. విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు సమృద్ధిగా ఉండాలి. ఉపాధ్యాయుల శిక్షణ, నియామకాల్లో కఠినమైన, నిష్పక్షపాతమైన,సమగ్రమైన వైఖరి అవలంబించాలి. ప్రతి సబ్జెక్టుకూ ప్రాముఖ్యత ఉండాలి.ప్రతి చదువూ ఉపయుక్తంగా ఉండాలి. ప్రతిభకు పెద్ద పీట వెయ్యాలి. సోమరి పోతుల చీటీ చించెయ్యాలి. ఐ.ఏ.ఎస్,ఐ.ఆర్.ఎస్ లాగానే ఐ.ఇ.ఎస్ (ఇండియన్ ఎడ్యుకేషనల్ సర్వీస్) ఏర్పరిస్తే బాగుంటుందని కొందరు మేధావులు చేస్తున్న సూచనలపై చర్చ జరగాలి. పరిశ్రమలు,వ్యాపార సంస్థలు, పరిపాలనా కార్యాలయాలతో విద్యార్థులను అనుసంధానం చెయ్యాలి.ఆయా సంస్థల పెద్దలు లేదా నిపుణు లతో విద్యార్థులకు మెళుకువలు,ఆచరణ,అమలులో ఉండే కష్ట సుఖాలపై క్రాష్ కోర్సుల తరహా లో పాఠాలు చెప్పించాలి. ఆ సంస్థల్లో ప్రాజెక్టు వర్క్ చేయించాలి. జాతీయ విద్యా స్టాండింగ్ కమిటీ ఏర్పాటుచేసి, అందులో వివిధ రంగాల నిపుణులను సభ్యులుగా వెయ్యాలి.ఈ నియామ కంలో పారదర్శకత ముఖ్యం. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ విద్యా విధానం మొత్తంమీద బాగానే ఉందనే అభిప్రాయాలు వెల్లడవుతున్నాయి. జ్ఞాన సముపార్జన నిరంతర స్రవంతి. అద్భుతమైన ప్రాచీన విద్యా విధానం-అత్యాధునిక వ్యవస్థల సంగమంగా నూతన విద్యా వ్యవస్థ ఉండాలి.మూడు దశాబ్దాల వరకూ విద్యా విధానంలో సంస్కరణలు, మార్పులు చెయ్యకుండా ఉండడం మన ప్రభుత్వాల డొల్లతనానికి, బాధ్యతా రాహిత్యానికి అద్దం పట్టాయి.ఇకనుంచైనా, ఎప్పటికప్పుడు సమీక్షలు, సంస్కరణలు,ఆచరణలతో భారతీయ విద్యావిధానాన్ని ప్రపంచంలోనే తలమానికంగా నిలబెట్టాలి.విద్య-ఉపాధి-ప్రగతి కలిసి సాగాలి.చదువుల కోసం, ఉద్యోగాల కోసం ఇంకా విదేశాల వైపే చూస్తున్నాం.అది ఆగినప్పుడు మాత్రమే ,మన ప్రగతి ప్రయాణం మరింత దూసుకు వెళ్లినట్లవుతుంది .

# అమరావతి



ఇప్పుడంటే ఆంధ్రుల రాజధాని కోసం అమరావతి పేరుతో కొత్తగా నగరం నిర్మిస్తున్నారు. గానీ అమరావతికి రెండువేల ఏళ్ళ చరిత్ర ఉంది. ఆ రోజు ఈ ప్రదేశాన్ని ధనకటకం, ధాన్యకటకం, ధాన్యవాటి అని ఈ వ్యవహరించేవారు. మధ్యయుగంలో ధరణికోట అని కూడా వ్యవహారంలో ఉండేది. అమరావతి నగర పరిధి బయటపడిన అవశేషాలను బట్టి ప్రాచీన యుగంలో ఇక్కడ గొప్ప బౌద్ధక్షేత్రం వర్ధిల్లిందని తెలుస్తోంది. ఇందులో కొన్ని అవశేషాలు అశోకచక్రవర్తి కంటే కూడా పూర్వపువని నిశ్చయించారు. అశోకుడి తర్వాతి కాలంలో ఆయన ఆదేశం ప్రకారం మహా దేవభిక్షువనే బౌద్ధ మతాచార్యులు ఆంధ్రదేశం వచ్చాడు. బౌద్ధమత ప్రచారానికి తన అనుచరులతో కలిసి అమరావతి ప్రాంతం నుండే సింహళ దేశానికి వెళ్ళాడని చరిత్రకారులు చెప్తున్నారు. కృష్ణానదీ ప్రాంతానికి సముద్రమార్గంలో సింహళదేశంతో వ్యాపారసంబంధాలు ఉండేవి. కృష్ణా ప్రాంతంలోని బౌద్ధ భిక్షువులకూ, సింహళంలోని బౌద్ధభిక్షువు లకూ స్నేహ సద్భావాలు ఉండేవి. రెండు ప్రాంతాల మధ్యా జరుగుతున్న వ్యాపారం స్నేహ సద్భావాలకు దోహదం చేసి ఉండ వచ్చు. వర్తక జాతులవారే ఎక్కువగా బౌద్ధమతం అవలంబించటానికి కూడా ఈ స్నేహసంబంధాలే కారణం. తమ సంపదతో వర్తకులు వారి ప్రభువుల చేత మహా స్తూపాలూ చైత్యాలు వంటి దివ్య నిర్మాణాలు చేయించగలిగారు. ఆంధ్రశాతవాహనుల కాలంనాటి శాసనాలు అమరావతిలో దొరికాయి. అమరావతి స్తూపం నిర్మాణం క్రీస్తు పూర్వం 100 నుండి క్రీస్తుశకం 300 సంవత్సరాల వరకూ జరిగిందని చరిత్రకారుల అభిప్రాయం. అమరావతి ఆంధ్ర శాతవాహనుల కాలంలో గొప్ప వైభవం అనుభవించిన నగరం. కాలక్రమాన అమరావతీ నగరం, బౌద్ధ స్తూపం కూడా కనుమరుగు అయ్యాయి. అమరావతిలోని అమరేశ్వరాలయం క్రీస్తుశకం పదవశతాబ్దం నాటి దైవక్షేత్రం అని ఒక శాసనం ద్వారా తెలుస్తున్నది. పదకొండు, పన్నెండు, పదమూడు శతాబ్దాలలో స్వతంత్రులైన వెలనాటి చోళులు ధాన్యకటక ప్రాంతాన్ని పరిపాలించారు. వీరు అమరేశ్వరుడినే కాక బుద్ధ భగవానుడిని కూడా ఆరాధించారు. దీనిని బట్టి ఆ కాలం వరకూ ధాన్యకటకంలో బౌద్ధమతం ప్రాచుర్యంలో ఉందని అనుకోవచ్చు. కాకతీయ సామ్రాజ్యం పతనమైన తర్వాత, బహమనీ రాజ్యం పరిపాలించి న అల్లాఉద్దీన్ ధరణికోటలో అమరేశ్వ రాలయాన్ని అక్కడి బౌద్ధ నిర్మాణాలను ధ్వంసం చేశాడు. శ్రీకృష్ణదేవరాయలు కొండవీడును స్వాధీనం చేసుకున్న సందర్భంగా అమరేశ్వరుడిని దర్శించి, అమూల్యమైన కానుకలను అర్పించాడు. 1548లో అమరేశ్వరుడిని పునః ప్రతిష్ఠ చేసిన హంద్రీ పెదప్ప అనే భక్తుడు అ దేవుడిని మొదట దేవేంద్రుడు ప్రతిష్ఠించా డని, అనవేమారెడ్డి రెండవమారు ప్రతిష్ఠ చేశాడని, మూడవ మారు తాను ప్రతిష్ఠ చేస్తున్నానని ఒక శాసనంలో పేర్కొన్నాడు. పద్దెనిమిదవ శతాబ్దంలో చింతపల్లి జమిందారు రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు చింతపల్లి కోటను వదిలిపెట్టి అమరావతికి వచ్చి ఆ పట్టణాన్ని తన రాజధానిగా చేసుకుని అభివృద్ధి చేశాడు, ధరణికోట, ధాన్యకటకం, అని మధ్య యుగంలో వ్యవహూతింపబడుతున్న ఆ నగరానికి అమరావతి అనే పేరు పద్దెనిమిదో శతాబ్దం నుండే స్థిరపడింది.కుమారస్వామి తారకాసురుడిని సంహరించినప్పుడు తారకుడి కంఠంలో ఉండే అమృతలింగం విరిగి అయిదుముక్కలై అయిదు చోట్ల పడ్డాయిట. ఆ ప్రదేశాలే...పంచారామాలు. వాటిలోని మొదటిది అమరారామం. ఆ దేవుడు అమరేశ్వరుడు. ఆ క్షేత్రం అమరావతి. అమరాధిపతి ఇంద్రుడి చేత మొదట ప్రతిష్ఠింపబడినది. కాబట్టి అమరావతి అయింది. గుంటూరు నుంచి 32 కిలో మీటర్ల దూరంలో కృష్ణా నదీ తీరంలో ఉంది అమరావతి. ఇక్కడ కృష్ణా నది ఉత్తరాభి ముఖంగా ప్రవహిస్తూ ఉండటం విశేషం.. అమరేశ్వరాలయంలో అర్చా మూర్తి 15 అడుగుల ఎత్తు రెండడుగుల వెడల్పుతో ఉన్న పాలరాతి లింగం. అమ్మవారు శ్రీ బాల చాముండేశ్వరీ దేవి. గర్భాలయంలో అభిషేకాదులకూ, ప్రత్యేక పూజలు జరపటానికి ఆలయంలో నాలుగు దిక్కులా నాలుగు ధ్వజస్తంభా లుండటం విశేషం. మూల విరాట్టుకు ఎడమ పక్కగా మెట్లు కట్టారు. దానిపై నుంచి అర్చకులు పూజలు నిర్వహిస్తారు. ఒకప్పుడు కొన్ని పరిస్థితుల వల్ల స్వామి వారికి ధూప దీప నైవేద్యాదులకు ఆటంకం వచ్చింది. స్వామి వారి అర్చకులు హైదరాబాదు వెళ్ళి నవాబుగారిని సహాయం అడిగారు. అందుకు నవాబు గారు నవ్వి 'మీ స్వామి కూడా నాకు చేప్తే అప్పుడు చూద్దాం' అన్నారుట. ఆ రోజు రాత్రి అమరేశ్వర స్వామి నవాబు గారికి కలలో కనిపించి తన భక్తుల కోరిక నెరవేర్చమని ఆదేశం చారుట. నవాబుగారు పరమానందపడి ఖమ్మం జిల్లా దెందుకూరు గ్రామంలో 450 ఎకరాల భూమిని స్వామివారి ఆలయానికి మాన్యంగా ఇచ్చారుట. ఆ విధంగా నవాబు మత సామరస్య విషయంగా వితరణ శీలంలోనూ కూడా పేరు పొందారు. అమరావతికి అమరేశ్వరాలయం వల్లనే కాకుండా కళా విషయకంగా ప్రఖ్యాతి కలిగింది అక్కడి బౌద్ధ స్తూపం వల్లనే. ఆ స్తూపం శిల్పాల వల్ల ఆనాటి ఆంధ్రుల సంస్కృతి, వేషభూషలు, వస్త్రాలంకరణ, శిరోజాలంకరణ తెలుస్తున్నాయి. నాటి స్తూప శిల్పాలు, గుహా శిల్పాలు గాంధార, గ్రీకు, రోమను శిల్పకళా ఛాయల్లో కనిపిస్తాయి. స్త్రీ పురుషులు వస్త్రధారణ లో ఆయా విదేశీ సంప్రదాయాలను అనుసరించినట్లు ఊహించవచ్చు. గ్రీకు, రోమను దేశాలకీ, భారతదేశానికీ, ముఖ్యంగా అమరావతికీ కళా విషయకంగా కూడా స్నేహసంబంధాలు ఉండేవని తెలుస్తున్నది. అమరావతి స్తూపాన్ని ప్రాచీన శాసనాల న్ని మహా చైత్యం అనే పేర్కొన్నాయి. బుద్ధదేవుని ధాతువుపై నిర్మింపబడిన ఈ స్తూపం పరిపూర్ణ, స్తూప లక్షణాలు కలిగి శిల్పకళా ప్రపంచంలో పేరు పొందింది. ఆ స్తూపం శిల్పాలు, వాటి విలువ తెలియని స్థానికులు ఆస్తూపాన్ని, దిబ్బలను తవ్వి రాళ్ళు ఇటుకలు తమ గృహ నిర్మాణాలకు, ఇతర అవసరాలకు తీసుకుపోయారు. బ్రిటిష్ అధికారులు ఆ కళారూపాల విలువ తెలిసి పరిశోధనల నిమిత్తంగానూ, కళాప్రియత్వం తోను వాటిని తవ్వి తీసుకుపోయారు. మిగిలిన శిధిరాలు అవి ఇప్పుడు లండన్ బ్రిటిషు మ్యూజియం లోనూ, కొన్ని మద్రాసు మ్యూజియం లోనూ, కొన్ని కలకత్తా మ్యూజియం లోనూ ఉన్నాయి. మిగిలిన శిధిలాలు అమరావతి మ్యూజియంలో భద్రపరచి ఉన్నాయి. ఈ మహా చైత్యం బయలుపడిన చోటనే స్థానికులు ఇప్పుడు దీపాల దిన్నె అనీ, వజ్రాలదిన్నె అనీ అంటున్నారు. ఒకప్పుడు మహా మహా చైత్యం ఉన్న స్థలం ఇప్పుడు ఒక దిబ్బగా కనిపిస్తున్నది. ఇప్పుడు నవ్యాంధ్రప్రదేశ్‌కి రాజధానిగా అమరావతి పేరుతో నగరాన్ని కొత్తగా నిర్మిస్తున్నారు. మరిన్ని వందల ఏళ్ళు పాటు అమరావతీ నగరం వైభవంగా వెలగాలని, తెలుగు ప్రజల ఆకాంక్షలను, ఆశయాలనూ నెరవేరుస్తూ చల్లగా వర్ధిల్లాలని కోరుకుందాం..

# కాంగ్రెస్ పార్టీ 'ఊపిరి'గా జీవించిన షేక్ గాలిబ్ సాహెబ్



ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో ఉద్యమించారు. ఫలితంగా అరెస్టయ్యారు. ఏళ్ళ తరబడి జైళ్ళలో గడిపారు. ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యునిగా కొనసాగారు. మాజీ ముఖ్యమంత్రికి రాజ్యసభలో అవకాశం కల్పించటం కోసం తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా సమర్పించిన నిష్కళంక దేశభక్తుడు షేక్గాలిబ్ సాహెబ్. గాలిబ్ సాహెబ్ 1904 జూలై 15న జన్మించారు. గుంటూరు వీరి జన్మస్థలం. తల్లి అమీనాబీ, తండ్రి చింగాషా. గాలీ సాహెబ్ చదువు పూర్తిగా గుంటూరులోనే సాగింది. ఊహ తెలిసినప్పటి నుంచి జాతీయోద్యమంపై మక్కువ పెంచుకున్నారు. యస్.యస్.యల్.సి పూర్తయిన పిమ్మట ఉద్యమ కార్యక్రమాలలో ముమ్మరంగా పాల్గొనటం ప్రారంభించారు. 1928లోనే కాంగ్రెసు పార్టీ సభ్యునిగా రాజకీయ జీవితం ప్రారంభించారు. అదే ఏడాది గుంటూరు యువజన సమితి ఏర్పాటైంది. 1929లో విద్యార్థి సమాఖ్య ప్రారంభమైంది. ఆ సమాఖ్య తొలి కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గాలిబ్ సాహెబ్ 1931 వరకు ఆ పదవిలో కొనసాగారు. జాతీయోద్యమం విస్తృతమవ్వాలంటే విద్యార్థి సమాఖ్య పటిష్ఠం కావాలని అభిప్రాయపడ్డారు. దాన్ని ఆచరణలో పెట్టటానికి అహర్నిశలూ కృషి సల్పారు. 1932 నుంచి 40 వరకూ విద్యార్థి ఉద్యమంలో ఆయన ప్రధాన భూమిక పోషించారు. జాతీయ ఉద్యమకారులపై బ్రిటిష్ అధికారులు, పోలీసులు జులుం ప్రదర్శించే రోజులవి. ఉద్యమకారులు కలిసి మాట్లాడుకున్న సహించలేని మనస్తత్వం వారిది. అలాంటి దశలో ఉద్యమకారులకు అనువైన ప్రదేశం ఏర్పాటుచేసిన వ్యక్తి గాలిబ్ సాహెబ్. గుంటూరులోని బ్రాడీపేటలో సాలిబ్ సాహెబ్ తన సోదరుని పేరుతో ఒక లాండ్రీ ఏర్పాటు చేశారు. బయటకు అది లాండ్రీగా కనిపించేది. లోపల ఉద్యమ కార్యక్రమాలకు రూపకల్పన ఉండేది. ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించేవారు ఆ లాండ్రీ లోపలి భాగంలో కూర్చుని చర్చలు కొనసాగించేవారు. గాలిబ్ సాహెబ్ ఈ రహస్య స్థావరం గురించి ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, ఆ విషయం పోలీసులకు తెలియటం, లాండ్రీపై దాడి చేయటం, సామాను జప్తు చేయటం జరిగిపోయాయి. మహాత్మాగాంధీ పిలుపు మేరకు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని గాలిబ్ సాహెబ్ అరెస్టయ్యారు. ఒరిస్సా రాష్ట్రంలో కోరాపుట్ జైలులో ఏడాది శిక్ష అనుభవించారు. రాజమండ్రి జైలులో ఆరునెలల శిక్ష అనుభవించారు. 1940లో వ్యక్తి సత్యాగ్రహంలో కూడా ఆయన పాల్గొన్నారు. ఈ సారి రాయ వెల్లూరు జైలులో ఏడాది పాటు జైలు శిక్ష అనుభవించారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, అరెస్టయి ఆరునెలల జైలుశిక్ష అనుభవించారు. 1947లో వచ్చింది. మళ్ళీ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించటం ప్రారంభించారు. ఊహ తెలిసినప్పటి నుంచి కాంగ్రెసు పార్టీ ఊపిరిగా మెలగిన గాలిబ్ సాహెబ్ సేవలను పార్టీ మర్చిపోలేదు. పార్టీకి అందించిన సేవలకు ప్రతిఫలంగా 1950లో ప్రొవిజనల్ పార్లమెంటు సభ్యులుగా నియమితులై 1952 వరకూ కొనసాగారు. ఆ పదవిలో కొనసాగుతున్న కాలంలోనే పార్లమెంటుకు మొట్ట మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గుంటూరు పార్లమెంటు స్థానం నుంచి గాలిబ్ సాహెబు పోటీ చేయమని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. అభిమానుల్లో ఎక్కువ భాగం 'ఈ పోటీ వద్దు' అని నచ్చ జెప్పే ప్రయత్నం చేశారు. వారి మాట గాలిబ్ సాహెబ్ వినిపించుకోలేదు. పార్టీ ఆదేశం శిరోధార్యంగా భావించి పోటీ చేయటానికి సిద్ధపడ్డారు. పార్లమెంటు సభ్యునిగా సన్నిహితులు పోటీ చేయవద్దని చెప్పటానికి బలమైన కారణం వుంది. ఆ ఎన్నికల్లో కె.ఆర్.పి. అభ్యర్థిగా యన్.జి. రంగా పోటీ చేస్తున్నారనే ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. అప్పటికే రంగా రైతు బాంధవుడిగా గుర్తింపబడ్డారు. చాలామందితో సన్నిహిత సంబంధాలున్నాయి. అలాంటి ప్రముఖునిపై పోటీ చేయటం వల్ల ఫలితం ఓటమి మాత్రమేనన్నది సన్నిహితుల నమ్మకం. చివరకు గాలిబ్ సాహెబ్ ఓటమిపాలు కాక తప్పలేదు. అదీ మూడవ స్థానంకే పరిమితమయ్యారు. పార్టీని అంటిపెట్టుకొని ఉంటున్న గాలిబ్ సాహెబు ఏదో ఒక పదవి ఇవ్వాలన్నది పార్టీ అధిష్ఠానం అభిప్రాయం. ప్రత్యక్ష పోటీల్లో నిలబెడితే, గెలిచేంత ఆర్థిక స్తోమత ఆయనకు లేదన్నది జగద్విదితం. నామినేట్ పోస్టు ఏదైనా యిచ్చి, వారి సేవలకు గుర్తింపు తేవాలన్నది పార్టీ అధిష్టానం ఆలోచన. 1954 నాటికి అది కార్యరూపం దాల్చింది.1954లో గాలిబ్ సాహెబ్ను రాజ్యసభ సభ్యునిగా నియమించింది. కాంగ్రెసు అధిష్ఠానం. ఆ పదవిలో పూర్తికాలం కొనసాగే అవకాశం లేకుండా పోయింది. 1955లో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన బెజవాడ గోపాలరెడ్డి 1956లో దిగిపోవలసి వచ్చింది. పార్టీకి నమ్మకంగా వుండే గోపాలరెడ్డికి ఏదో ఒక పదవి కట్టబెట్టాలని ఆలోచన చేసింది. అధిష్ఠానం, గాలిబ్ సాహెబ్ చేత రాజ్యసభ సభ్యత్వం నుంచి రాజీనామా చేయించి, 1956లో ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది. అప్పటి వరకూ ముఖ్యమంత్రిగా కొనసాగిన బెజవాడ గోపాలరెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా నియమితులయ్యే అవకాశాలు లేవు. ఆ రాజ్యసభ గోపాలరెడ్డికి కట్టబెట్టింది. 1958లో గాలిబ్సాహెబ్ విధాన పరిషత్ సభ్యునిగా నియమితులై 1969 వరకూ కొనసాగారు.1970 ఆగస్టు 21న మరణించారు.

- దాసరి ఆళ్వారస్వామి

# జ్ఞాన మార్గంలో నడిపించే వారే గురువు



**గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుదేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవేన్నమః!**

భగవద్గీతలో కృష్ణుడు, అర్జునునకు గురువు యొక్క ప్రాధాన్యత తెలియజేస్తాడు. మనలోని అజ్ఞాతంగా ఉన్న అజ్ఞానాన్ని పారద్రోలి జ్ఞాన మార్గంలో నడిపించే వారినే గురువుగా చెప్పబడతారు. వశిష్ఠ వంశమునకు చెందిన పరాశరుని కుమారుడు, శుకమహర్షి యొక్క తండ్రి అయిన కృష్ణ ద్వైపాయనుడే అనంతరం వ్యాసునిగా చెప్పబడువాని యొక్క జన్మదినమే, ఆషాఢపౌర్ణమి రోజు హిందూ సంప్రదాయంలో గురు పౌర్ణమి, గురువులను విశేషంగా సేవించుకునే రోజు. వ్యాసుని గురువు వాసుదేవుని నుండి దీక్ష తీసుకున్నాడని పురాణాల ద్వారా తెలుస్తోంది.

**వ్యాసం వసిష్టనప్తారం శక్తేః పౌత్రమ కల్మషం !**
**పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిం. !!**

వ్యాసుడు సనక, సనందనుల వద్ద శాస్త్రాధ్యయనం చేసాడు. సప్తచిరంజీవులలో ఒకడు కనుక నేడు మన కలియుగంలో మనకి జ్ఞాన మార్గం చూపిస్తున్న గురువు, వేదాలను విభజంచిన కారణంగా అతను వేదవ్యాసుడుగా పిలువబడుతున్నాడు. గురువు పాత్ర సమాజపోకడపై అధికంగా ప్రభావితం కాబడుతుంది. సంప్రదాయ గౌరవం, దైవభక్తి, పాండిత్యం, న్యాయ బుద్ధి, ధర్మనిరతి, జ్ఞానవృద్ధి కలిగి ముందు తరాలను ధర్మమార్గంలో నడిపించగల మార్గదర్శి ' గురువు' అని అంటారు. అజ్ఞానంలో సంచరించు వారిని చైతన్య పరచి, వివేకజ్ఞానం కలిగించి, సక్రమశైలి జీవన శైలిని అలవరచు వారే గురువు. గురువును భగవంతునికి భక్తునికి మధ్య సంధానకర్తగా హిందూమతంలో విశేషంగా భావిస్తారు. అది శతశాతం వాస్తవ సత్యం. మానవునకు ఆధ్యాత్మిక వారసత్వాన్ని శుక మహర్షి ద్వారా అందించాడు.

'న గురోరధికం తత్వంన
గురోరధికం తపః
తత్వజ్ఞానత్పరం నాస్తి తస్మై
శ్రీ గురవేనమః'

గురువును మించిన తత్వం, తపస్సు జ్ఞానం వేరొకటి లేవు. ఆది గురువు శంకరుడు, గురుదేవులు దత్తాత్రేయులు, దక్షిణామూర్తి, జగద్గురువు శంకరాచార్యులవారు, చంద్రశేఖరేంద్ర స్వామివారు, మొదలగువారు ఈ గురుతత్వజ్ఞులు, భగవత్ స్వరూపులు. బ్రహ్మ విష్ణు మహేశ్వరుల ఏకరూపం దత్తాత్రేయుడు అని అతనే గురువుగా చెప్పుకుంటున్నాము. పరమ శక్తివంతమైన గురువు మాట నిరంతరం లోకోద్ధరణ కొరకే. గురువు సహజ స్థితి మౌనం. తనలో తాను రమిస్తూ మౌనంగా ఉంటారు. అందుకే భగవాన్ రమణమహర్షికి మౌనయోగి అని పేరు.వ్యాసుని గురువుగా భావించి, వ్యాసుని స్ఫూర్తిగా తీసుకున్న, మనకి బాగా తెలిసిన వారిని గమనిస్తే కంచికామకోటి పీఠాధిపత్యం వహించిన మహాపురుషుడు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు మహాజ్ఞాని. గొప్ప సద్గురువు. కానీ సన్యాసాశ్రమ నియమాలు నిష్టగా పాటించేవారు. ఆశ్రమ ధర్మాలను అనుసరించేవారు. అవి పాటించకపోయినా ఆయన స్థాయి ఏమీ తగ్గిపోదు. మనందరికీ సందేశం ఏమిటంటే, నేను సన్యాసాశ్రమంలో ఉండి ఆశ్రమ నియమాలు ఇలా పాటిస్తున్నా ను. నువ్వు బ్రహ్మచారివైతే బ్రహ్మచర్య నియమాలను ఇలా పాటించవచ్చు. గృహస్థువైతే గృహస్తాశ్రమ ధర్మాలను ఇలా పాటించు, వానప్రస్థువైతే వాన ప్రస్థ ధర్మాన్ని, ఇలా పాటించు అని పెరియవా ముఖతః చెప్పకుండా ప్రవర్తన ద్వారా చెప్పారు. ధర్మంవర్ణం, ఆశ్రమం అనే వాటిమీద ఆధారపడుతుంది. ఆ ఆశ్రమం పై ఎలా ఆధారపడాలో వేదం ఎలా చెప్పిందో అలా పాటిస్తూ ఎక్కడ ఒక నియమాన్ని కూడా తప్పకుండా ఆచరించిన గురుస్వరూపాలకు పేరు చివర బిరుదు నామం చేరుస్తారు. అదే ' ఆచార్య 'అదేవిధంగా చంద్రశేఖరేంద్ర సరస్వతి, పరమాచార్య, ద్రోణాచార్య, భీష్మాచార్య, వంటి వారంతా గురు స్వరూపాలే.బ్రహ్మమును అనుభవించిన వారే. వారే పరబ్రహ్మ స్వరూపులే.పరబ్రహ్మం కంటికి కనబడదు. మనసుతో అనుభవించాల్సినది. అదే పరబ్రహ్మ స్వరూపం మన కంటిముందు కదిలితే అదే గురువు అనే పవిత్ర స్వరూపం. అటువంటి స్థాయిలో మనం ఎలా ఉండాలో, ఎలా జీవించాలో, ఏ విషయాన్ని ఎలా ఆచరించాలో అనుగ్రహభాషణం చేసే గురువులను ఆచార్యులుగా పేర్కొనవచ్చు. తత్వతః ఈ ఒక్క భేదం మినహాగురువుకి, ఆచార్యుడికి భేదం లేదు. ఇరువురూ జ్ఞానాగ్నిహోత్రులే. మానసులో గురువును సేవిస్తూ సర్వ విద్యలూ స్వయంగా నేర్చుకున్న ఏకలవ్య, చరిత్రలో శిష్యపరంపరకి ఉత్తమ ఉదాహరణ. భౌతికంగా, మౌఖిక బోధన చేయకపోయిన, పవిత్రమైన గురుభక్తితో గురువును తలుచుకుంటూ లక్ష్యాన్ని సాధించాడు. ఆ ' గురువు' అనే పదం అంత బలమైన పదవి. నేడు ఆశ్రమ వాసం చేస్తూ కొంతమంది అసాంఘిక కార్యకలాపాల నిర్వహణలో సమాజానికి భారంగా చలామణీ అవుతూ గురువులమని చెప్పుకునే వారూ ఉన్నారు. వేదాలను పఠించినవారూ, జ్ఞాన రంగంలో నిష్ణాతులు, అసూయలేకుండా యోగం తెలిసిన వారూ, ఎటువంటి స్వార్థ ప్రయోజనాల తాపత్రయం లేకుండా ఆధ్యాత్మిక అన్వేషకులు, ఉత్తమ సామాజిక స్పృహకలిగిన గురుకుల వాసులకు గురుపూర్ణిమ సందర్భంగా నమస్సుమాంజలులు. ఇండాలజిష్ట్ జార్జ్ ఫ్యూయర్ స్టెయిన్ అభిప్రాయం ప్రకారం, హిందూమతంలోని కొన్ని సంప్రదాయాలలో, స్వీయ- జ్ఞాన స్థితికి చేరుకున్న వ్యక్తి తనకు తానే గురువు అవుతాడు. తంత్రంలో గురువును "అస్తిత్వ సముద్రం దాటించే నావ గా వర్ణిస్తుందని ఫ్యూయర్ స్టెయిన్ పేర్కొన్నాడు. నిజమైన గురువు, విద్యార్థి యొక్క ఆధ్యాత్మిక అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తాడు.సలహాలు, సూచనలు చేస్తాడు. యోగా- బీజం, అంతులేని తర్కం, వ్యాకరణం గందరగోళానికి దారి తీస్తుంది. సంతృప్తిని ఇవ్వదా. అయితే, వివిధ హిందూ గ్రంథాలు సరైన గురువును కనుగొనడంలో, తగని వారిని నివారించడంలో వివేకం, శ్రద్ధ కలిగి ఉండాలని హెచ్చరిస్తాయి. కనుకనే శాశ్వత గురు స్థానం మన భారతీయ సంప్రదాయంలో వారి జన్మ దినం గురుపూర్ణిమ వ్యాసగురువులకి భక్తిపూర్వక నమస్సులర్పిస్తుంది.

-దేవులపల్లి పద్మజ





# గంజాయి అరికట్టేందుకు తగు చర్యలు తీసుకుంటాం

## 3వ డివిజన్లో రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** గంజాయికి కేరాఫ్ అడ్రస్ గా మన రాష్ట్రాన్ని గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం మార్చిందని, జగన్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని, కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణలు గంజాయి సరఫరా నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారని త్వరలోనే గంజాయి అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని శనివారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 3వ డివిజన్ విజయలక్ష్మి కాలనీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి రహదారులు, డ్రైనేజీను స్వయంగా పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి విజయనగర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ఈ కాలనీలో రహదారుల సమస్యతో పాటుగా తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందనే సమస్యను స్థానికులు తెలియజేశారన్నారు. దానితో పాటుగా నిత్యం అధిక సంఖ్యలో యువకులు గుంపులుగా చేరి గంజాయి సేవిస్తూ మహిళలను వేధించడంతో పాటుగా వివాదాలు సృష్టిస్తున్నారని స్థానికులు తమకు వివరించారన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హాయంలో గంజాయి సరఫరా అనేది విచ్చలవిడిగా జరిగిందన్నారు. జగన్ పాలనలో పాఠశాల స్థాయిలో విద్యార్థి జేబులో కూడా గంజాయి ప్యాకెట్లు వచ్చాయన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన నారా చంద్రబాబు నాయుడు గంజాయి అనే మాట రాష్ట్రంలో వినబడకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారన్నారు. నారా చంద్రబాబు నాయుడు పాలనలో శాంతి భద్రతల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదని చెప్పారు. గంజాయి సేవించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ శాఖకు తెలియజేస్తానని చెప్పారు. అదేవిధంగా ఇక్కడ ఉన్న బడ్డీకొట్టు యజమానికి కూడా యువకులను కూర్చోకుండా చూడాల్సిందిగా చెప్పామన్నారు. డివిజన్లోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హామీ ఇచ్చారు. గంజాయి సరఫరాను అడ్డుకట్టే వేసేందుకు స్థానికంగా ఉంటున్న యువత కూడా దృష్టి పెట్టాలన్నారు.

మూడో డివిజన్లోని ప్రతి సమస్యను పరిష్కారం అయ్యేలా చూస్తానని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడా మాజీ ఛైర్మన్ తూమాటి ప్రేమనాథ్, కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, యలమంచిలి రాజేంద్రప్రసాద్, జయశంకర్, తుపంటి శ్రీనివాస్, కొర్రపాటి సురేంద్ర, చలసాని రమణ, కోడూరు ఆంజనేయ వాసు తదితరులు ఉన్నారు.

# ఏపిఎస్ఈబీ సర్వీస్ రెగ్యులేషన్ చేయండి

*గద్దె రామమోహన్ కు వినతి పత్రం అందజేసిన జె.ఎల్.ఎం గ్రేడ్-2 ఉద్యోగులు*



**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** అశోక్ నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్యాలయంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ ఉద్యోగులు మరియు సిఐటియు అనుబంధ సంస్థ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనిన్ జిల్లా రీజియన్ కమిటీ నాయకులు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను శనివారం కలిశారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఎనర్జీ అసిస్టెంట్ (జేఎల్ఎం గ్రేడ్-2) అందరికి ఏపీఎస్ఈబీ సర్వీస్ రెగ్యులేషన్ వర్తింప చేసి అసిస్టెంట్ లైన్మెన్ ప్రమోషన్స్ కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాల్సిందగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ను యూనియన్ నాయకులు కోరుతూ వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు తెలియజేసిన అంశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళతానని వారికి హామీ ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూరితంగా ఉండే ప్రభుత్వమని అందువల్ల ఉద్యోగుల న్యాయమైన సమస్యలన్నింటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తానని గద్దె రామమోహన్ అన్నారు. గద్దె రామమోహన్‌ను కలిసిన వారిలో ఎన్.సిహెచ్ శ్రీనివాస్, లకనం రాజు, కె.రామకృష్ణ, వి.బాలకోటేశ్వరరావు, జి.శ్రీనివాస్, రాఘవ, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# సమస్యను పరిష్కరించిన పోతన స్వామి

*మురుగు కాలువను ప్రోక్లైన్‌తో తవ్వించి సమస్యను పరిష్కరించిన గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పోతన స్వామి*



**గూడూరు 20 జూలై (ఆంధ్రపత్రిక) ;** పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశా ల మేరకు గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గూడూరు ఇందిరమ్మ కాలనీలో రోడ్లన్నీ జలమ యమయ్యాయి, కావున గూడూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షు లు పోతన స్వామి, పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు , పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి మురుగు డ్రైన్ ను పొక్లైన్ తో తవ్వించి సమస్యను పరిష్కరించడం జరిగింది , విష జ్వరాలు వ్యాపిస్తున్నందున ప్రజలందరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు పోతన స్వామి ప్రజలను కోరారు , ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతన రామోజీ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ ఏ బేగ్, వార్డు సభ్యులు లింగం విజయ్ కుమార్, డొక్కు నాగరాజు, లుక్కా మహేష్, పోతన వెంకటేశ్వరమ్మ, రోషన్, కుమారస్వామి, వీఆర్వో కరీముల్లా రావి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా మండలాభివృద్ధికి కృషి

*ఎ.కొండూరు*
*ఎస్టి మండలం దత్తత*
*సమస్యలు నా దృష్టికి తీసుకురండి*
*సత్వర పరిష్కారానికి కృషి చేస్తా*
*ఎమ్మెల్యే కొలికిపూడి*
*శ్రీనివాసరావు వెల్లడి*



**ఎ.కొండూరు, జూలై 20 (ఆంధ్రపత్రిక) ;** మండలాభివృద్ధి విషయంలో రాజకీయాలకు చోటు లేదని,పార్టీలకతీతంగాఅందరం కలిసికట్టుగామండలాభివృద్ధే ధ్యేయంగా పనిచేద్దామని తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఎ.కొండూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో ఎంపీపీ కాలసాని నాగలక్ష్మి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో తిరువూరు నియోజకవర్గం పూర్తిగా వెనకబడి ఉందని, నియోజకవర్గంలో గిరిజనులు అధికంగా ఉన్న ఎ.కొండూరు మండలం అన్ని రంగాలలో పూర్తిగా వెనకబడి ఉందన్నారు. మండలంలో ప్రధాన సమస్య అయిన కృష్ణా జలాల సమస్యను సంవత్సరం లోపు పూర్తి చేసి ప్రతి ఒక్క గ్రామానికి తాగునీటి నిమిత్తం పైప్లైన్ ద్వారా తాగునీటిని అందించటమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామపంచాయతీల అభివృద్ధిని గత ప్రభుత్వం విస్మరించిందని, గ్రామాల అభివృద్ధికి సర్పంచ్ లకు రావలసిన నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించి సర్పంచులకు రిక్త హస్తాలు మిగిల్చిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం గ్రామపంచాయతీలకు వనరులు నిధుల ప్రక్రియను మొదలుపెట్టిందని, త్వరలోనే గ్రామపంచాయతీలకు రావలసిన నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు అయ్యేలా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ద్వారా నిధుల మంజూరుకు కృషి చేస్తానన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామాల్లో ఉన్న ప్రాథమిక అవసరాలను గుర్తించి నివేదిక తయారు చేసి తనకు అందజేయాలన్నారు. రాజ్యాంగం ప్రకారం గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు, రావడంలేదని అందువల్ల సర్పంచులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ గ్రామాల అభివృద్ధి చేయలేకపోతున్నారన్నారు. అందుకు కారణం గత వైసిపి ప్రభుత్వ తప్పిదమే ఇందుకు కారణమన్నారు. కొన్ని గ్రామాలలో కరెంట్ బిల్లులు కూడా కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, కనీసం పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను కూడా మెరుగుపరచలేకపోతున్నారన్నారు. తిరువూరు నియోజకవర్గం విద్యా వ్యవసాయ రంగాలలో వెనుకబడి ఉందని, చింతలపూడి ఎత్తిపోతల పథకాన్నిపూర్తి చేయటం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీరందించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామన్నారు. విద్యారంగానికి కూడా ప్రోత్సాహకం అందించి, నిరక్షరాస్యతను నిర్మూలిస్తామన్నారు. అలానే వైద్యాధికారులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన గ్రామాల్లో వైద్య శిబిరాలు చేసి వైద్య సేవలు అందించాలనిసూచించారు. ఎ.కొండూరు మండలంలో49 కోట్లతో కృష్ణా జలాల సరఫరాకు పైపులైన్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆ పనులను వేగవంతం చేయాలని అధికారులను సూచించారు. అన్ని రంగాలలో వెనుకబడి ఉన్న ఎ.కొండూరు మండలాన్ని తాను దత్తత తీసుకున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. దీంతో ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కంభంపాడు ఎంపీటీసీ కోట పుల్లారావు ఎమ్మెల్యే కొలికపూడికి పూలబొకే అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూక్యా గనియా, వైస్ ఎంపీపీలు గుంటక శివారెడ్డి, సిద్ధం పద్మ, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, ఎంపీడీవో శ్రీకృష్ణ పరమాత్మ, వైద్యాధికారిణి దివ్య, మండల వ్యవసాయా ధికారి షేక్ టిప్పు సుల్తాన్, ఎంఈఓ 2 కేశవరావు, విద్యుత్ శాఖ ఏఈ నాగరాజు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీలు వివిధ శాఖలకు చెందిన అధికారులు, అనధి ధికారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో బంటుమిల్లి తాసిల్దార్ కార్యాలయం

## ఎప్పుడైనా కుప్పకూలే ప్రమాదం ఉందన్న ప్రభుత్వ ఇంజనీర్లు

*చొరవ తీసుకొని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ మరమ్మతులు చేయించాలని విజ్ఞప్తి...*



**బంటుమిల్లి 20 జూలై (ఆంధ్రపత్రిక) :** ప్రమాదంలో బంటుమిల్లి మండల తాసిల్దార్ కార్యాలయం. భయం గుప్పె ట్లో విధులు నిర్వహిస్తున్న ఎమ్మార్వో కార్యాలయం సిబ్బంది గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షంతో శిథిలావస్థలో ఉన్న కార్యాలయ భవనం స్లాబ్ పెచ్చులు ఊడి పడటంతో భయ బ్రాంతులకు గురవుతున్న కార్యాలయ సిబ్బంది. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చొరవతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి అద్దె భవనానికి మార్చకపోతే ఏ సందర్భంలోనైనా తాసిల్దార్ కార్యాలయ భవనం కుప్పకూలే ప్రమాదం ఉందటున్న ప్రభుత్వ ఇంజనీర్లు.

# నిందితులను కఠినంగా శిక్షించవలసిందే...



**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** రాజకీయ హత్యలను ప్రతి ఒక్కరూ ఖండించవలసిందే.... నిందితులను కఠినంగా శిక్షించవలసిందే... కానీ రాజకీయంతో సంబంధంలేని హత్యలను రాజకీయం చేయడం మాజీ సీఎం వైఎస్ జగన్ గారికే దక్కింది. పల్నాడు జిల్లా వినుకొండలో రషీద్ హత్యకు గతంలో ఉన్న వైరమే కారణమని స్పష్టమవుతోంది. దీనిపై పోలీస్ యంత్రాంగం స్పందించింది. చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించింది. అయితే మాజీ సీఎం మాత్రం బాధితుడి కుటుంబ సభ్యుల పరామర్శను కూడా రాజకీయం చేసేశారు. వారికి ఏం సాయం చేశారో తెలియదు కానీ మీడియా ముందు 45 రోజుల కొత్త సర్కారుపై దుమ్మెత్తి పోశారు. ఏకంగా ఢిల్లీలోనే ధర్నాకు దిగుతానన్నారు. రాష్ట్రపతి పాలన విధించాలన్నారు. తాను ముఖ్యమంత్రిగా ఉండగా... ఏనాడైనా రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఇతర విభజన సమస్యలపై వైఎస్ జగన్ ఢిల్లీలో ధర్నా చేశారా? ముప్పైకి పైగా ఎంపీలున్న పెద్ద మనిషి గత ఐదేళ్లలో స్వప్రయోజనాల కోసం బీజేపీకి, మోదీకి ఊడిగం చేశారు. ఎన్నో ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు పార్లమెంటులో మద్దతు పలికారు. రాష్ట్రంలో ఈయన ఘనమైన పాలనకు ప్రజలు కర్రు కాల్చి వాతపెట్టారు. ఇప్పుడు రాజ్యసభలో బీజేపీకి మెజారిటీ లేనందున తన పార్టీకున్న తొమ్మిది మంది సభ్యులను ఎర వేసేందుకు. బీజేపీ పెద్దల దృష్టిని ఆకర్షించేందుకు ఏపీలో ఏదో జరిగిపోతోందన్న పేరుతో ఢిల్లీలో ధర్నా అంటున్నారు తప్ప వేరొకటి కాదు. అదీ కాకుండా గత ఐదేళ్ల పాలనలో జరిగిన అవినీతి, దోపిడీ, భూకబ్జాలు ఒక్కొటొక్కటిగా బయటకొస్తున్నాయి. అంతే కాదు కొంతమంది వైసీపీ పెద్దల రాసలీలలు టీవీ సీరియళ్లను తలపిస్తున్నాయి. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మరలించడం కోసం వైఎస్ జగన్ ఢిల్లీ పల్లవి అందుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు లేనప్పుడు రాష్ట్రాన్ని నాశనం చేయాలన్న జగన్ కుయుక్తులను ప్రజలు గమనిస్తున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన 45 రోజులకన్నా ముందు ఐదేళ్లలో లెక్కలేనన్ని హత్యలు, దాడులు, అరాచకాలు, అత్యాచారాలు, విధ్వంసాలు జరిగాయి. నాడు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వైఎస్ జగన్ ఏనాడు బాధితులను పరామర్శించలేదు. ఇప్పుడు కూడా అసలు విషయాన్ని వదిలేసి మీడియా ఎదుట రాజకీయ ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉంది. ప్రతిపక్ష హోదా లేకపోయినా తమ పార్టీకి 40శాతం ఓట్లు వచ్చాయని జబ్బలు చరుచుకునే వైఎస్ జగన్... ఇకనైనా రాజకీయ పరిణతితో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

ఇంజనీరింగ్ తొలిదశ ప్రవేశాలకు

# 22 చివరి తేది

*రిపోర్టింగ్ పూర్తి చేయకుంటే సీటు రద్దు*
*సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య*

**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఏపీ ఈఏపిసెట్ 2024 మొదటి దశ అడ్మిషన్లకు సంబంధించి సీట్లు పొందిన విద్యార్థులు తప్పనిసరిగా సోమవారం లోపు రిపోర్టింగ్ పూర్తి చేయాలని సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ బి నవ్య తెలిపారు. సీట్ల కేటాయింపు 17వ తేదీన జరిగిందని, సీటు దక్కించుకున్న అభ్యర్థులు పోర్టల్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్, కాలేజీలో ఫిజికల్ రిపోర్టింగ్ తో పాటు అన్ని కార్యక్రమాలను 22వ తేదీ లోపు పూర్తి చేసుకోవాలన్నారు. నిర్దేశించిన తేదీని ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులు రిపోర్ట్ చేయక పోతే కేటాయించిన సీటు 23వ తేది నాటికి ఖాళీగా పరిగణించబడుతుందని డాక్టర్ నవ్య హెచ్చరించారు. మరోవైపు 23 నుండి ప్రారంభమయ్యే 2వ దశ అడ్మిషన్ కౌన్సెలింగ్ కు అందుబాటులో ఉన్న సీటుగా చేర్చబడుతుందన్నారు. అన్ని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు అభ్యర్థి కళాశాలలో నివేదించిన వెంటనే పోర్టల్‌లో చేరే వివరాలను అప్ డేట్ చేయాలని స్పష్టం చేసారు. కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా 23 నాటికి పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# 21న బెంగుళూరులో అమరావతి విజయోత్సవ సభ

*కర్ణాటక తెలుగు ప్రజా సమితి అధ్యక్షులు రామస్వామి వెల్లడి*

**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఈనెల 21వ తేదీ ఆదివారంనాడు కర్ణాటక తెలుగు కళా సమితి ఆధ్వర్యంలో అమరావతి విజయం, నిజం గెలిచింది పేరిట విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షులు దొందు రామస్వామి తెలిపారు. శనివారం అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య తో కలిసి ఆయన విజయోత్సవ సభకు పలువురు ఏపీ మంత్రులను ఆహ్వానించారు. ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, బిసి వెల్ఫేర్ మంత్రి సబితా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి లను ఏపీ సచివాలయంలో స్వయంగా కలిసి ఆహ్వానించారు. బెంగుళూరు అమరావతి విజయోత్సవ సభలో అమరావతి మరియు దళిత ఉద్యమ నాయకులు బాలకోటయ్య ను అభినవ జాషువా అవార్డు తో సత్కరిస్తున్నట్లు చెప్పారు. సమితి ప్రధాన కార్యదర్శి బాబు రాజేంద్ర ప్రసాద్, నారాయణ తదితరులు ఉన్నారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

## ప్రభుత్వ వైద్యశాలల్లో ప్రజలకు మెరుగైన

# వైద్య సేవలు అందించాలి



**బాపట్ల జులై 20 ఆంధ్రపత్రిక :** బాపట్లలోని ప్రాంతీయ వైద్యశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో రోగుల పేర్ల నమోదు, ఓపి, ఇంజక్షన్ వేసే గది, హెచ్ఐవి కౌన్సిల్ గదులు, ఎక్స్ రే, స్కానింగ్ గదులు, చిన్నపిల్లల వార్డు, కాన్పులు, ప్రసూతి విభాగాలను పరిశీలించారు. బ్లడ్ స్టోరేజ్ యూనిట్, పురుషుల వార్డు, స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్, ల్యాబ్, ఐ సి యు, ఔషధాల నిల్వ కేంద్రం, అత్యవసర విభాగాలను పరిశీలించారు. ఆయా వార్డులలో వైద్యం పొందుతున్న రోగులతో ఆయన స్వయంగా మాట్లాడారు. వైద్యం సక్రమంగా జరుగుతుందా.. డాక్టర్లు బాగా చూస్తున్నారా. సకాలంలో వైద్య సేవలు అందుతు న్నాయా లేదా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారా.. అంటూ రోగులతో మాట్లాడుతూనే ఆరా తీశారు. ఆస్పత్రిలో బెడ్ల సామర్థ్యం, ప్రతిరోజు సగటున నమోదయ్యే ఓపీలు, వైద్యం కొరకు ఆసుపత్రిలో చేరుతున్న వారి సంఖ్య, అత్యవసర విభాగంలో సేవలు, ఆపరేషన్ లు జరుగుతున్న తీరు, ఔషధాల నిల్వలకు సంబంధించిన వివరాల ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోగుల వెంట వచ్చిన వారి బంధువులు వేచి ఉండడానికి ఎలాంటి సౌకర్యం లేదని కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతోను మాట్లాడారు. వర్షాల సీజన్ లో అంటు వ్యాధులు ప్రభలకుండా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి అన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడానికే ప్రభుత్వ వైద్యశాలలు నడుస్తున్నా యన్నారు. జిల్లా కేంద్రమైన బాపట్లలోని ప్రాంతీయ వైద్యశాలలో 400కు పైగా ఓపీలు నమోదవుతున్నాయని చెప్పారు. ఏడు విభాగాలలో ఓపీలు నడుస్తుండగా, అత్యవసర సేవలు, ఆపరేషన్ల కొరకు సగటున ప్రతిరోజు నాలుగు నుంచి ఐదు వరకు బ్లడ్ ప్యాకెట్లు వినియోగిస్తున్నామన్నారు. ప్రస్తుతం బ్లడ్ స్టోరేజ్ విభాగంలో 49 బ్లడ్ ప్యాకెట్లు ఉన్నాయని, వాటి సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతిరోజు సగటున 80 మందికి ఎక్స్ రే లు తీస్తున్నామని చెప్పారు. ఈ విభాగంలో కొంత సిబ్బంది కొరత ఉందన్నారు. రోగుల వెంట వచ్చిన వారు వేచి ఉండడానికి అవసరమైన షెడ్ ఏర్పాటు చేస్తామన్నారు. నిధులను సమీకరించి తక్షణమే చర్యలు తీసుకుంటామని లేదా దాతల సహాయంతో సత్వరమే ఏర్పాట్లు చేస్తామన్నారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన వారంతా ఆరోగ్య వంతులై తిరిగి వెళ్లడమే లక్ష్యంగా డాక్టర్లు పనిచే యాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన వైద్యం సకాలంలో అందించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలపై నిరంతరం వైద్యాధి కారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రక్తం నిల్వలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20 పడకల స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ జిల్లాలో సమర్థంగా నడుస్తుందన్నారు. అప్పుడే పుట్టిన శిశువులు అనారోగ్యానికి గురైతే ప్రత్యేక యూనిట్ లో వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం రోజుల వ్యవధిలో జన్మించిన ఏడుగురు శిశువులు ఇక్కడ వైద్యం పొందుతున్నట్లు వివరించారు. ఐ సి యు విభాగం బాగా నడుస్తుందన్నారు. ప్రాంతీయ వైద్యశాలలో మంచి వైద్య సేవలు అందుతున్నాయన్నారు. రోగులతో మాట్లాడినప్పుడు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని, వైద్యుల సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన విషయాలను తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, ఏపీవీపీ కోఆర్డినేటర్ డాక్టర్ శేషు కుమార్, అక్కడకు చేరుకున్నారు. ఆయన వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ, తదితరులు ఉన్నారు.

## కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని

# పరిశీలించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల జులై 20 ఆంధ్రపత్రిక :** రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జూలై 20న శనివారం ఎస్పీ స్వయంగా కృష్ణానది పరివాహక ప్రాంతాన్ని పరిశీలించి, లోతట్టు ప్రదేశాల పరిస్థితులను గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెనుమూడి వంతెన వద్ద కృష్ణానది నది ప్రవాహాన్ని పరిశీలించారు. అనంతరం రేపల్లె డిఎస్పి కార్యాలయాన్ని సందర్శించి నది పరివాహక ప్రాంతాలలో తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి సమీక్షించి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడుతున్నాయన్నారు. అల్పపీడన ద్రోణి ప్రభావం మరో రెండు రోజులు ఉండే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతాలలో, లంక గ్రామాల్లో పరిస్థితుల గురించి పోలీస్ అధికారులతో చర్చించి, తీసుకోవలసిన ముందస్తు చర్యల గురించి, వరద ముంపు సంభవిస్తే ఎటువంటి చర్యలు తీసుకోవాలో తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వం సూచించిన పునరావాసలలోకి వెళ్లాలని, బ్రిడ్జిలు, కల్వర్టుల పై వరద నీరు ప్రవహిస్తుంటే వాటిని దాటి వెళ్లే ప్రయత్నం చేయవద్దన్నారు. ప్రత్యామ్నాయ మార్గాన్ని చూసుకోవాలని, ప్రజలు ప్రమాదాలకు గురికాకూడదనే ఉద్దేశంతో పోలీసులు సూచించే సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రజలు పోలీసుల తక్షణ సహాయం కొరకు డయల్ 100/112కి, లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట రేపల్లె డిఎస్పి టీ.మురళీకృష్ణ, రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్.కె నజీర్ బేగ్ , ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది ఉన్నారు.

## అధిక వర్షాలకు వెద వరి రైతులు

# తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**బాపట్ల జులై 20 ఆంధ్ర పత్రిక :** గత కొన్ని రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల వలన వెద వరి సాగు వేసిన రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం బాపట్ల కో ఆర్డినేటర్ డాక్టర్ బాల మురళీ నాయక్ అన్నారు.మరో రెండు,మూడు రోజులు వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయన్నారు.దీని కోసం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. వెద వరి విత్తుకొని మొలక రాని పొలాల్లో నిల్వ ఉన్న నీటిని బయటకు పంపించినట్లైతే మొలక రావటానికి అవకాశముంది అన్నారు.విత్తనం పది నుంచి 30 రోజులైన పొలాల్లో నిల్వ నీటిని తీసివేయాలన్నారు.వర్షాలు తగ్గిన తర్వాత ఎకరానికి ఒక బస్తా డీ. ఏ.పీ.,25 కిలోల యూరియా,20 కిలోల మురేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు.వర్షాలు తగ్గిన తర్వాత వెద వరి విత్తనం 15 నుంచి 20 రోజులైన పొలాల్లో 100 మిల్లి లీటర్ బిస్పెయిరిబాక్ సోడియం పది శాతం ఎస్ ఎల్ లేదా ట్రయాఫామోస్ ప్లస్ ఐదాక్సి సల్ఫురాన్ 30 శాతం మందును 90 గ్రాములు ఎకరాకు 200 లీటర్ల నీటిని కలిపి కలుపు నివారణకు పిచికారి చేసుకోవాలి అన్నారు. వర్షాలు తగ్గిన తరువాత వెదవరి విత్తన 25 రోజులు నుంచి 30 రోజుల మధ్యలో 8 గ్రాములు మెట్ సల్ఫ్యూరాన్ మిథైల్ ప్లస్ క్లోరి మురున్ మందులు ఎనిమిది గ్రాములు ఎకరాకి 200 లీటర్లు కలిపి పిచికారి చేసుకోవాలని అన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలి

**చీరాల జులై 20 ఆంధ్రపత్రిక :** జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలనీ ఉమ్మడి ప్రకాశం జిల్లా జన సేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరాం పిలుపు నిచ్చారు. ఈనెల 18 నుంచి 28 వ వరకు జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ప్రతి జన సైనికుడు భాగస్వాములు అవ్వాలన్నారు.



ప్రతి కార్యకర్త భద్రత జనసేన పార్టీ బాధ్యత మన భద్రత కోసం జనసేన పార్టీ అధ్యక్షు లు భీమా సౌకర్యం ఏర్పాటు చేసి నట్లు ప్రకటించారు. క్రియాశీల కార్యకర్త ప్రమాదం వల్ల మరణిస్తే బీమా ఐదు లక్షలు, ప్రమాదం వల్ల గాయపడితే 50,000 బీమా సౌకర్యం ఏర్పాటు చేశారు.

# బాలుడి వైద్య ఖర్చులకు చేయూత



**బాపట్ల, జులై 20 ఆంధ్రపత్రిక :** పసి బాలుడి ఒంటిపై సాంబార్ పడి తీవ్ర గాయాలు పాలైన బాలుడికి ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించామని ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల పట్టణం చీల్ రోడ్డు ప్రాంతానికి చెందిన 8 సంవత్సరాల హుస్సేన్ భాష ఒళ్ళు కాలి ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాలుడికి రూ 5000 ఆర్థిక సహాయాన్ని శనివారం అందించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ స్థానిక చీలు రోడ్డు ప్రాంతానికి చెందిన బీబీ అనే వృద్ధురాలు అదే ప్రాంతంలో అద్దె నివాసంలో ఉంటూ ఓ హోటల్లో పనిచేస్తున్నారని చెప్పారు. ఆమె మనవడు హుస్సేన్ భాష నాయనమ్మ బీబీ కోసం వెళ్లి ప్లాస్టిక్ కవర్ పై కాలు వేయగా జారి సాంబార్ బకెట్ పైన పడడంతో వేడి వేడిగా ఉన్న సాంబారు ఒంటిపై పడి తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ద్వారా సహాయం చేయాలని కోరిన మేరకు ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో బాలుడికి వైద్య ఖర్చుల నిమిత్తం కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశామని బాలుడికి మరికొంత మంది సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు యాసం రాజా రమేష్, విన్నకోట శ్రీనివాసరావు, ఓటికుండల లక్ష్మణరావు,చామర్తి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## పశువుల్లో ముద్ద చర్మ వ్యాధి నిరోధక

# టీకాల కార్యక్రమం



**బాపట్ల, జులై 20 ఆంధ్రపత్రిక :** పసువుల్లో సంక్రమిస్తున్న ముద్ద చర్మ వ్యాధి, లంపి స్కిన్ టీకాల కార్యక్ర మం జరిగింది.స్తానిక మహర్షి గోశాలలో శనివారం ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక అధికారి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పశు వైద్యశాలలో ,రైతు సేవా కేంద్రాల్లో టీకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ వ్యాధి వస్తే రైతులు ఆర్థికంగా నష్టపోతారు అన్నారు.కావున తెల్ల పశువులు ఉన్న రైతులు ముందస్తు చర్యగా టీకాలు వేయిం చాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ టీ. శంకరరావు, వెదుళ్లపల్లి పశు విద్యాధికారి గోపి కృష్ణ,సిబ్బంది పాల్గొన్నారు.

## కాపు కార్పొరేషన్

# నిధులు విడుదలకు సహకరించండి

**మంత్రి రామానాయుడుని కోరిన తెలగ అభ్యుదయ సంఘం నాయకులు**



**గుంటూరు, జులై 20(ఆంధ్రపత్రిక):** కాపుల అభ్యున్నతి కోసం చంద్రన్న విదేశీ విద్య విద్యోన్నతి పథకం, 250 పై చిలుకు కాపు భవనాల నిర్మాణం, ఇతర పథకాల కోసం కాపు కార్పొరేషన్‌కు నిధులు త్వరితగతిన విడుదల అయ్యేలా సహకరించాలని నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి తెలగ అభ్యుదయ సంఘం నాయకులు శనివారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం కాపు, తెలగ, ఉపకులాల అభ్యున్నతికి మంచి పథకాలను ప్రవేశపెట్టి ఎంతో సహకరిస్తుందని. రాష్ట్ర వ్యాప్తంగా కాపు భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రన్న స్వయం ఉపాధి, గ్రూప్ ఎమ్ ఎస్ ఎమ్ ఈ, చందన్న విదేశీ విద్యాదీవెన, చంద్రన్న విద్యోన్నతి, నైపుణ్యాభివృద్ధి, స్టూడెంట్ స్కాలర్ షిప్ ప్రోగ్రామ్ పథకాలు, కాపు భావనాలు తదితర కాపు అభివృద్ధి కార్యక్రమాల వలన ఎంతోమంది కాపు, ఉపకులాల వారు బాగా అభివృద్ధి చెందారని, అలాంటి తోడ్పాటును మళ్ళీ అందచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలగ అభ్యుదయ సంఘం సెక్రటరీ బాలిశెట్టి విజయ్ కుమార్, మానుకొండ మోహన్, కాసా కిషోర్, తుమ్మల నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో

# పాఠశాలకు వంట సామాగ్రి బహుకరణ



**అద్దంకి, జూలై 20 (ఆంధ్రపత్రిక):** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో పి.రామచంద్రమూర్తి సౌజన్యంతో పేద విద్యార్థులు అభ్యసిస్తున్న కట్టకింద పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ స్టవ్ మరియు వంట సామాగ్రిని అందజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రోటరీ క్లబ్ అధ్యక్షులు చప్పిడివీరయ్య మాట్లాడుతూ పిల్లలు చిన్నతనం నుంచి మంచి అలవాట్లు నేర్చుకొని క్రమశిక్షణతో చదివి వృద్ధిలోకి రావాలని పేర్కొన్నారు. పేద విద్యార్థులు అభ్యసిస్తున్న విద్యాలయాలకు సహాయం చేయట మంటే పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తికి ఎంతో ఇష్టమని అందుకు ఆయన అభినందనీయుడని రోటరీ అధ్యక్షుడు వీరయ్య పేర్కొన్నారుకార్యక్రమం అనంతరం శ్రీరామ చంద్రమూర్తినీ రోటరీ వారు సన్మానించారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు సుబ్బారావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పాస్ట్ ప్రెసిడెంట్ చిన్ని మురళీకృష్ణ, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మొహమ్మద్ రఫీ సందిరెడ్డి శ్రీనివాసరావు,డాక్టర్ దేవపాలన, పువ్వాడ రామకోటేశ్వరావు, తాళ్లూరి బాబురావు పాఠశాల ఉపాధ్యాయిని సందిరెడ్డి శ్యామల ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# లెప్రసీ కాలనీ వృద్ధులకు దుప్పట్ల పంపిణీ



**వేటపాలెం, జూలై 20 (ఆంధ్రపత్రిక):** మండల పరిధిలోని రామన్నపేట పంచాయితీ లెప్రసీ కాలనీలో నివసిస్తున్న వారికి శనివారం మధ్యాహ్న భోజనము ఏర్పాటు చేసి దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని బండ్ల బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత పందిళ్ళపల్లి కి చెందిన నరాల శెట్టి సత్యానారాయణ, సత్యవతి వారి కుమార్తె లీలా ప్రసన్న తరుపున వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో లెప్రసీ కాలనీలోని సుమారు 60 మందికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. తదుపరి 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నరాల శెట్టి సత్యవతి, యారాసు అరుణ్ బాబు,కర్ణ కుమార్ స్వామి, జోషి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఏపీ న్యూరోకాన్- 2024

# 31వ వార్షిక సదస్సు






**గుంటూరు, జులై 20 (ఆంధ్రపత్రిక):** ఏపీ న్యూరో కాన్ 2024 గుంటూరులో 31వ వార్షిక సదస్సును శ్రీ కన్వెన్షన్ నందు ప్రారంభించారు. ఈ సదస్సులో దేశంలోని ప్రఖ్యాత న్యూరాలజిస్టులు న్యూరోసర్జన్లు వచ్చి వారి వారి రంగాలలో అభిప్రాయాలను తెలిపారు. దీనిలో భాగంగా డాక్టరు వై.వి. విష్ణు ఎయిమ్స్ న్యూఢిల్లీ నుండి వచ్చి Inflammatory Myopathies అనే కండరాల సమస్య మీద కొత్తగా వచ్చిన ట్రీట్మెంట్ గురించి తెలియచేసారు. అలానే ప్రముఖ న్యూరాలజిస్ట డాక్టర్ లక్ష్మి నరసింహన్ ఎస్.ఆర్.ఎం.సి చెన్నై నుండివచ్చి అల్జైమర్స డిమెన్షియ వంటి వ్యాధులకు Monoclonal antibodies అనే కొత్త రకం వైద్యవిధానం తెలియచేసారు. ఏ.యం.సి విశాఖపట్నం నుండి డాక్టర్ ఏస్.గోపి బ్రైన్ కి సంబంధించిన కొత్తరకం వైరల్ ఇన్ఫెక్షన్ లు కరోననే కాకుండా నీఫా వంటి వైరల్ ఇన్ఫెక్షన్ గురించి వాటి నివారణ గురించి తెలియచేసారు. డాక్టర్ లోకేశ్ లింగప్ప రైయిన్ బో హాస్పిటల్ హైదరాబాద్ నుండి వచ్చి Autism Spectrum disorders అనే చిన్న పిల్లలలో చూసే జబ్బుల గురించి మాట్లాడుతూ ఇచ్చిన ముక్యమైన సలహా ఏంటంటే నానమ్మ తాతయ్య లవద్ద పెరిగే పిల్లలకు మరియు ఇతర కేటగిరిల వద్ద పెరిగే పిల్లలకి భాషా ఉచ్చరణ దోషాలు ఉంటాయని చెప్పారు. అలాగే టివి లు మొబైల్ ఫోన్ లు ఎక్కువగా చూడటం వలన కూడా రుగ్మతలు సంభవిస్తాయని అన్నారు. పూణే నుంచి డాక్టర్ ఎస్పీ గ్రోతి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స మెషీన్ లెర్నింగ్ ద్వారా పక్షవాతం లాంటి ఇతర నరాల జబ్బుల గురించి మెరుగైన వైద్యం అందగలిగేలాగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్స ఎలా ఉపయోగపడతాయో వివరించారు. మరోవైపు సమాంతరంగా పెర్ఫార్మెన్స్ వర్క్ షాప్ న్యూరాలజీ దేశంలోని ప్రముఖ న్యోరోసర్జన్ పాల్గొన్నారు.

## సమాచారం పొందడం

# ప్రతి పౌరుని హక్కు




**బాపట్ల, జులై 20 ఆంధ్రపత్రిక :** సమాచారం పొందడం ప్రతి పౌరుడి హక్కు అని బాపట్ల మండల వ్యవసాయ శాఖ అధికారి అర్ చంద్ర శేఖర్ అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం నందు సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం బాపట్ల మండల వ్యవసాయ అధికారి అధ్యక్షతన జరిగింది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వం చేయవలసిన పనులు ప్రజలు పొందవలసిన సేవలు గురించి సమగ్ర సమాచారం తెలుసుకునే వీలుందని తెలియజేశారు. ఎం ఈ ఓ నిరంజన్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణ ప్రభుత్వాలను వాటి సాధనాలను ప్రజలకు జవాబుదారీగా ఉంచడం విజ్ఞానవంతమైన పౌర సమాజం తదితర అంశాలు, ప్రజలు ఈ చట్టం ద్వారా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ సేవలు గురించి ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో ప్రజలకు కావలసిన సమాచారం సమాచార హక్కు చట్టం ద్వారా అందించే అవకాశం ఉందన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగకుండా సమాచార హక్కు చట్టం ద్వారా వారికి కావలసిన సమాచారాన్ని ఆయా శాఖల ద్వారా పొందే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక బాపట్ల జిల్లా అధ్యక్షులు ఆట్ల బాలాజీ రెడ్డి మాట్లాడుతూ చట్టంలో ఉన్న సెక్షన్లు, క్లాజులు గురించి పౌరుల సమాచార హక్కు ప్రభుత్వ అధికార వర్గం బాధ్యతలు రికార్డులు నిర్వహించడం జరుగుతుంది. సమాచారాన్ని సానుకూలంగా వెల్లడి చేయడం సమాచారాన్ని విస్తృతంగా వ్యాపింప చేయటం ప్రభుత్వ సమాచారం అధికారి బాధ్యతలు అన్నారు. అభ్యర్థనలు పరీక్షించడం సమాచారాన్ని వెల్లడి చేయటం, మినహాయింపులు కేంద్ర రాష్ట్ర సమాచారం కమిషన్ అధికారులు విధులు గురించి , అప్పీలు గురించి సంబంధిత విషయాలను వివరించారు. 2005 సమాచార చట్టం ప్రాముఖ్యత ఉద్దేశం గురించి తెలిపారు. అలానే వినియోగదారుల కర దీపికను పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లకు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు హరిబాబు ఆయా శాఖల అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, గ్రామ ప్రజలు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి చేయడమే లక్ష్యం

## పెమ్మసాని చంద్రశేఖర్

**గుంటూరు,జూలై 20(ఆంధ్రపత్రిక):** 'ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రిలో ఫిర్యాదుల బాక్స్ లు ఉండాలి. బాక్సుల ఓపెన్ కంట్రోల్ యాక్సెస్ కలెక్టర్ చేతిలో ఉండాలి. అవినీతి సమస్యలు ఏ ఇతర సమస్యలు ఉన్న పరిష్కరించే విధంగా చర్యలు ఉండాలి అని గ్రామీణాభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆర్ అండ్ బి, రైల్వే, జి జి హెచ్ అధికారులతో పెమ్మసాని సమీక్ష సమావేశాన్ని స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించారు. గుంటూరులో చాలా ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఆర్ఓబి, ఆర్ యు బి, ప్రతిపాదనలతో పాటు, పలు రైల్వే గేట్ల సమస్యలపై పెమ్మసాని సమీక్షించారు. కార్యక్రమంలో భాగంగా ఇతర విభాగాల అంశాలపై చర్చిస్తూ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో సగంలో ఆగిన భవన నిర్మాణం ఖర్చుల లెక్కలపైన అసహనం వ్యక్తం చేశారు. భవన నిర్మాణానికి ఎంపీ నిధులతో పాటు సేవా ట్రస్ట్ అందించిన యావత్ నిధులలో ఖర్చుల లెక్కలు చూపాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. అలాగే ఆసుపత్రిలో వైద్యులు ఏ ఏ సమయాల్లో విధులకు హాజరవుతున్నారని అంశంపై పారదర్శకతతో వ్యవహరించాలని వివరించారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో వాలంటీర్‌గా పనిచే స్తామని ముందు కొచ్చే వైద్యుల సేవలను కూడా ఉపయోగించు కోవాలని ఈ సందర్భంగా సూచించారు.



అలాగే ఆర్ యు బి ఆర్ ఓ బి ప్రతిపా దనల లో భాగంగా ఇంకా ముందుకు సాగని మూడు అంశాలపై త్వరిత గతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు వివరించారు. నగరంలో ఇబ్బందికరంగా ఉన్న పలు ప్రధాన రహదారుల పున: నిర్మాణాలకు, ప్యాచ్ వర్క్‌లకు సంబంధించిన అంశాల పై ఆర్ అండ్ బి అధికారులతోనూ పెమ్మసాని సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్ అహ్మద్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, కలెక్టర్ నాగలక్ష్మితో పాటు సంబంధిత అధికారులు కూడా పాల్గొన్నారు.

# ఆధర్శ గురువు ఎక్కిరాల కృష్ణమాచార్యులు



**గుంటూరు, జూలై 20 (ఆంధ్రపత్రిక):** వరల్డ్ టీచర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కులపతి ఎక్కిరాల కృష్ణమాచార్యులు నేటి తరానికి ఆదర్శ గురువని సుప్రసిద్ధ ప్రవచన కర్త మల్లాది కైలాసనాథ్ అన్నారు. శనివారం స్థానిక మార్కెట్ కూడలి లోని హిందూ కళాశాలలో ఎక్కిరాల కృష్ణమూర్తి జీవితం విశేషాలు అనే అంశంపై గురపూర్ణిమ నేపధ్యంలో కళాశాల ప్రిన్సిపల్ పీఎం ప్రసాద్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మల్లాది కైలాసనాద్ మాట్లాడుతూ ఎక్కిరాల కృష్ణమాచార్యులు హిందూ కళాశాలలో చదివి, అక్కడే తెలుగు అధ్యాపకుడిగా పనిచేసారని, ఆధ్యాత్మిక రంగాన ఎంతో ఎత్తుకెదిగారన్నారు. ప్రవచనం, రచన, జ్యోతిషం, సామాజిక సేవ తదితర రంగాలలో ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి పొందారన్నారు. కేవలం మన రాష్ట్రంలోనే కాక విదేశాలలో కూడా శిష్య పరంపర ఆయనకుందని వివరించారు. మాజీమంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఎక్కిరాల వారితో తమకున్న అనుబంధాన్ని ఆయన జివిత విశేషాలలను వివరించారు. కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ మూర్తి, పూర్వకార్యదర్శి ఎంవీఆర్కే ముత్యాలు, వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, విద్యావిషయకు సమన్వయ కర్త డాక్టర్ కె. కాళిదాసు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ యల్లాప్రగడ మల్లికార్జున రావు, అధ్యాపకురాలు ఆలూరి నటరాజ కుమారి తదితరులు ప్రసంగించారు. సభానంతరం ముఖ్యఅతిథి మల్లాది కైలాసనాథ్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించండి

## -కమిషనర్ అదితి సింగ్



**తిరుమల,జూలై 20 ఆంధ్రపత్రిక :** నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం తెల్లవారు జాము నుండి నగరంలో పారిశుధ్య పనులను, పార్కుల నిర్వహణను హెల్త్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. కార్పొరేటర్ ఆరణి సంధ్య ప్రజా ఫిర్యాదుల వేదికలో ఇచ్చిన వినతుల మేరకు ఎమ్మార్ పల్లి కూడలి, వైకుంఠపురం ఆర్చి, పార్కు, ఎమ్మార్ పల్లి పోలీసు స్టేషన్, న్యాయవాదుల కాలని, ఈ ఎస్ ఐ హాస్పిటల్, తదితర ప్రాంతాల్లోని డ్రెయినేజీ కాలువలు, త్రాగునీరు సరఫరాను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్ద సంఖ్యలో ప్రజలు వినతులు ఇస్తున్నారని, వాటిని అన్నింటినీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించామని అన్నారు. అలాగే మెజర్ గా ఉన్న సమస్యలను తానే స్వయంగా పరిశీలించి పరిష్కరిస్తున్నామని అన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విష జ్వరాలు ప్రబలకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా డయేరియా ప్రబలకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నామని అన్నారు. త్రాగునీటి సాంద్రత పరీక్షలు, అంగన్వాడీ కేంద్రాల్లో వడ్డించే ఆహారంలో పరీక్షలు ప్రతిరోజూ నిర్వహిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా నగరంలో అన్ని డ్రెయినేజీ కాలువల్లో చెత్త తొలగింపు కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ప్రజలు కూడా రోడ్లపైనే, కాలువల్లో చెత్త వేయకుండా మీ ఇంటి వద్దకు వస్తున్న తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు. వైకుంఠపురం పార్కుల్లో గ్రీనరీ పెంచాలని, ఆట వస్తువుల మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించామని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డి.ఈ. మహేష్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, డి.సి.పి. శ్రీనివాసులు, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతీ, తదితరులు ఉన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మహాపూర్ణాహుతితో

# ముగిసిన పవిత్రోత్సవాలు



**తిరుమల, జూలై 20 ఆంధ్రపత్రిక :** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగిన పవిత్రోత్సవాలు శనివారం మహాపూర్ణాహుతితో వైభవంగా ముగిశాయి. ఇందులో భాగంగా ఉదయం యాగశాలపూజ, హెూమం, మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, మూలవర్లకు కలశాభిషేకం, పట్టుపవిత్ర సమర్పణ చేపట్టారు. సాయంత్రం పంచమూర్తులైన శ్రీసోమస్కందమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ విఘ్నేశ్వరస్వామి, వల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి, శ్రీ చండికేశ్వరస్వామివారి వీధి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు పవిత్రమాల, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఏఈఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణ వర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# ఆంధ్ర పత్రిక కథనానికి స్పందన

## -ఆరు ఇసుక ట్రాక్టర్లు సీజ్



**హిందూపురం, జూలై 20 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వాలు మారినా, పాలసీలు మారినా ఆగని ఇసుక అక్రమ రవాణా శీర్షిక ఆంధ్ర పత్రికలో వెలువడిన కథనానికి సెబ్ సిఐ రాజశేఖర్ గౌడ్ అక్రమంగా తోలుతున్న ఆరు ఇసుక ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకొని సీజ్ చేయడం జరిగింది.ఒక్కొక్క ట్రాక్టర్ కు రూ.10వేల జరిమానా విధించినట్లు అయన తెలిపారు. అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుకను కానీ మట్టిని కానీ తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరిచారు. ప్రభుత్వ పనులకైన తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. అదేవిదంగా పిడి యాక్టు పెడుతామని, అక్రమ మద్యం నిర్మూలనకు కూడా కృషి చేస్తున్నామని ఎక్కడైనా కానీ అక్రమ మద్యం విక్రయాలు చేపడుతుంటే సమాచారం అందించాలని వారి పేర్లను సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులు అరెస్ట్



**గూడూరు,జూలై 20 ఆంధ్రపత్రిక:** అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసిన సంఘటన గూడూరు జాతీయ రహదారి పోటు పాలెంజంక్షన్ వద్ద చోటు చేసుకుంది. శనివారం గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్‌ల్లో గూడూరు డి. ఎస్పీ సూర్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళ నాడు రాష్టానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఒడిస్సా రాష్ట్రంలో గంజాయిని కొనుగోలు చేశారు అన్నారు. వీరు ఒడిస్సా నుండి గూడూరుకి రైలులొ వచ్చి గూడూరు రైల్వే స్టేషన్‌లొ దిగారు అన్నారు. అక్కడి నుండి చెన్నైకి వెళ్ళుటకుఆటో లొ గూడూరు జాతీయ రహదారి కూడలికి చేరుకున్నారు అన్నారు. వాహనాల సాధారణ తనిఖీల్లో భాగంగా వారిని గూడూరు రూరల్ పోలీసులు పట్టుకున్నారు అన్నారు. వారి వద్ద 22 కేజీల గంజాయి, 3 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసు కున్నాం అన్నారు. గంజాయి విలువ 2 లక్షల 50వేల రూపాయలు ఉంటుంది అన్నారు. ఎవరైనా క్రమంగా గంజాయి విక్రయించిన, తరలించిన వారిపై చట్ట పరమైన చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్. ఐ మనోజ్ కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తోటమ్మ తల్లి హుండీ ఆదాయం 94 వేలు



**పొన్నూరు, జూలై 20 ఆంధ్రపత్రిక :** పొన్నూరు పట్టణంలో కొలువై ఉన్న శ్రీ తోటమ్మ తల్లి అమ్మవారి దేవస్థానం హుండీ ఆదాయం రూ 94,451 వచ్చిందని ఆలయ మేనేజర్ ఆర్ నాగమల్లేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గత మూడు నెలల 27 రోజుల కాలములో భక్తులు అమ్మవారి హుండీలో కానుకలుగా వేసిన మొత్తాన్ని శనివారం స్థానిక ఆలయంలో లెక్కింపు చేశామని చెప్పారు. బాపట్ల దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వి. శ్యామల పర్యవేక్షణలో పుర ప్రముఖులు, భక్తులు, అర్చక స్వాములు, సిబ్బంది లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై దృష్టి సారించండి



**గూడూరు,జూలై 20 ఆంధ్రపత్రిక:** గూడూరు పట్టణ లోని అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీల్ కుమార్ పురపాలక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన గూడూరు మున్సిపాలిటీ అధోగతి పాలైందన్నారు. పట్టణం లోని ప్రతి వార్డులో నెలకొన్న సమస్యల పై అధికారులు దృష్టి సారించి, పరిష్కారించాల న్నారు. గూడూరు అభివృద్ధికి అధికారులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,నాయకులు నిమ్మకాయల నరసింహులు, తాతపూడి ఇశ్రాయేల్ కుమార్,దువ్వూరు రవీంద్ర రెడ్డి, వాటంబేడు శివకుమార్,గురవయ్య, పరమేశ్వర గౌడ్, మహిళలు మట్టం శ్రావణి,బారతమ్మ, శ్రీదేవి, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాబా ఆలయ సత్రం

# నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, జూలై 20 (ఆంధ్ర పత్రిక) :** పట్టణంలోని డీబి కాలనీలోని సాయి బాబా దేవాలయం నందు నూతనంగా నిర్మిస్తున్న దేవాలయ సత్రం నిర్మాణం కోసం రాష్ట్ర మాజీ ఆగ్రోస్ చైర్మన్, వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు నవీన్ నిశ్చల్ రూ. లక్ష రూపాయల విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులను అందజేశారు. నవీన్ నిశ్చల్ మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న సత్రం కోసం విరాళం అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో సత్రం అభివృద్ధి కోసం ఇంకా తన వంతు సాయం చేస్తానని అయన అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నవీన్ నిశ్చల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# 22న జిల్లా స్థాయి చదరంగం పోటీలు

**బాపట్ల, జులై 20 ఆంధ్రపత్రిక :** 7,11 వయస్సు లోపు చిన్నారుల చదరంగం పోటీలు ఈ నెల 22 నుంచి స్థానిక లిటిల్ ఏంజిల్స్ ప్లే స్కూల్లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలు సాయంత్రం 5 గంటల నుంచి 8 గంటల వరకు జరుగుతాయని చెప్పారు.ఈ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానల్లో నిలిచిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు వెళతారని అన్నారు. 7 సంవత్సరాలు లోపు గెలుపొందిన బాలబాలికలు రాష్ట్రస్థాయిలో ఆగస్టు 3, 4 తేదీలలో విజయనగరం నందు,11 సంవత్సరంలో లోపు బాల బాలికలు రాష్ట్రస్థాయిలో జూలై 27,28 తేదీలలో భీమవరం లో జరిగే పోటీల్లో పాల్గొంటారని వివరించారు.పోటీల్లో పాల్గొనే చిన్నారులు జనన ధ్రువ పత్రములు, చదరంగం కిట్టు తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. ఎంట్రీ ఫీజు రూ.200 గా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి నరేష్,94 93501506 నెంబరుకు గూగుల్ పే/ ఫోన్ పే ద్వారా ఎంట్రీ ఫీజు చెల్లించాలని సూచించారు. ఇతర వివరములకు సూరా విజయబాబు నెంబరుకు 9393656432) సంప్రదించాలని కోరారు.

# నీటి సమస్యపై స్పందించని సర్పంచ్..



**రేణిగుంట, జూలై 20 (ఆంధ్రపత్రిక):** గత కొన్ని నెలలుగా త్రాగునీరుతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందు లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక సమస్యల పై పట్టించుకునే బాధ్యత పంచాయితీకి అంటూ సర్పంచిని ప్రశ్నించగా ఆయన హేళనగా మాట్లాడడం ఎంతో బాధాకరమని టిడిపి యువ నాయకుడు పేరూరు నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణం నీటి సమస్యతో స్థానిక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్న విషయము అందరికీ తెలిసిందే, అయితేప్రజల సమస్యలను పరిష్కరించడంలో మన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి అన్ని విధాల ఆదుకొని వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి కష్టం రానికుండా చూస్తున్నారనీ నీటి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రేణిగుంట పట్టణ సర్పంచ్ నగేషం కూడా బాధ్యతగల సర్పంచ్‌గా ప్రజల సమస్యలను తెలుసుకొని న్యాయం చేయాల్సింది పోయి వారిపైనే అసహ్య పదజాలాన్ని వాడటం ఎంత వరకు న్యాయమని రేణిగుంట పట్టణ 12వ తెలుగుదేశం యువ నాయకుడు పేరూరు నరసింహారెడ్డి ధ్వజమెత్తారు. నీటి సమస్యకై స్థానిక సర్పంచును వెళ్లి అడగగా ఆయన ఈ జన్మలో నీ వార్డుకు నీరు రాదు. నీకు దిక్కునచోట చెప్పుకో అని మాట్లాడడం సర్పంచ్‌కు తగదని వాపోయారు. ఈయన ద్వారని ఇలాగే ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వీలైతే ఉన్నతాధికారులను కలసి చర్యలు తీసుకునే విధంగా 12వ వార్డు ప్రజలు ముందుకెళ్తామని తెలిపారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చెస్ పోటీలు




**గుంటూరు, జూలై 20(ఆంధ్రపత్రిక):** అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా గుంటూరులో ఉన్న మహిళా జూనియర్ కాలేజ్ లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించి మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విద్యార్థినులకు నగదు బహుమతి మరియు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా మురళీకృష్ణ పాల్గొన్నారు. మానవతా ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాస రావు, సెక్రెటరీ సతీష్ బాబు ట్రెజరర్ టీవీ సాయిరాం మరియు మానవత సభ్యులు పాల్గొన్నారు. గవర్నమెం ట్ వోకేషనల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ సుధాకర్ మరియు మహిత్ జాలికల జూనియర్ కాలేజీ విభాగ అధికారిని ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మురళీకృష్ణ చెస్ ఆట ప్రాముఖ్యత గురించి చెస్ ఆట ద్వారా మేధస్సు, జ్ఞాపకశక్తి ఎలా పెరుగుతుంది అనే పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్న. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయాలను అందులో భాగంగా విద్యార్థులకు ప్రతిభను పెంపొందించుతూ నైతిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకునే విధంగా సూచనలు తెలియజేశారు.

## పరమ పూజ్యులు శ్రీ.రామ్మూర్తి స్వామి వారి

# వైకుంఠ సమారాధన కార్యక్రమ ఆహ్వానం



**కర్నూలు, జూలై 20(ఆంధ్రపత్రిక):** ఆదోని మండల పరిధిలోని పెద్దతుంబలం గ్రామం నివాసస్థులు రామ్మూర్తి ఆచార్ జోషి ఆషాడ శుద్ధ తృతీయ రోజున వెంకటేశ్వరుని పాదపద్మము చేరినారు.అన్న విషయం అందరికి తెలిసిన విషయమే వీరు ఎస్.ఎం.కే.వి.ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయుడిగా హెడ్మాస్టర్ గా విధులు నిర్వహించి ఎందరో విద్యార్థినీ విద్యార్థులకు విద్యను బోధించి ఉన్నత స్థాయిలను పొందుటకు విశేష కృషి చేసి మూడు సంవత్సరాల కిందట పదవీ విరమణ పొందారు.ప్రముఖ జ్యోతిష్యులుగా ప్రజలకు విశేష జ్ఞానాన్ని ధర్మసందేహాలను దేవాలయ వ్యవస్థను హిందూ సనాతన ధర్మం సాంప్రదాయాల పట్ల జ్ఞానం బోధన చేసేవారు.ఆయుర్వేద శాస్త్రం నందు నిపుణులైన రక్త పోటు చక్కెర వ్యాధి మూత్రపిండ వ్యాధి సంతానలేమి ఇలాంటి పలు ఆరోగ్య సమస్యలపైన ప్రజలకు ఉచితంగా ఆయుర్వేదం ఔషధాన్ని ఇచ్చేవారు.వీరు 2021.సంవత్సరము నందు కేచరి యోగ లక్ష్మి నరసింహా స్వామి ట్రస్ట్ అనే ట్రస్ట్ ను ప్రారంభించారు.మరి కరోనా సమయంలో కరోనా వ్యాధి నిర్మూలనకు విశేష అవగాహన కల్పిస్తూ కోసిగి మండల కేంద్రమైన కోసిగిలోని కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కల్పించి వందల మంది మహిళల అభివృద్ధికి విశేషంగా పాటుపడ్డారు. ఇలాంటి వ్యక్తి జూలై మాసానా నందు శ్రీ. వెంకటేశ్వరుని యొక్క పాదాల చెంతకు చేరారు. రేపటి రోజున వీరి యొక్క వైకుంఠ సమారాధన కార్యక్రమాన్ని పెద్ద తుంబలం గ్రామం నందు వారి స్వగృహంలో నిర్వహించడం జరుగుతుంది.కావున స్వామి వారి భక్త బృందం శిష్య బృందం అందరూ కుడా రామ్మూర్తి స్వామి వారి వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కుటుంబ సభ్యులు అయినా మేము మీకు తెలియజేస్తున్నాము.

## నజీర్ నవాజ్‌లపై

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు, జూలై 20(ఆంధ్రపత్రిక):** కోసిగి మండల పరిధిలోని సాతనూరు గ్రామంలో నమాజ్ చేస్తున్న నజీర్ నవాజ్ లపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ తాలూకా కార్యదర్శి ఎం.రాజు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.సాతనూరు గ్రామంలో ముస్లింలకు చెందిన ఇనామీ భూమిని వక్స్ బోర్డ్ స్వాధీనం చేసుకుంది.అయితే గత నెల రోజుల కిందట ఆ భూమిని వక్స్ బోర్డ్ వాళ్లు వేలం పాట వేశారు.అయితే ఆ వేలం పాటలో నజీర్ నవాజ్ లు సొంతం చేసుకోవడంతో కొంతమంది గిట్టని వారు వారి పై దాడులు చేయడం సరికాదని వారన్నారు.పవిత్రమైన నమాజ్ చేస్తున్న వారిపై పథకం ప్రకారం కర్రలతో దాడి చేసి గొడ్డలి తీసుకొచ్చి చంపుతామని బెదిరించడం సరైన పద్ధతి కాదని వారన్నారు.దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని వారిని అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# నేడే కొండలమ్మ అమ్మవారికి శాకాంబరి అలంకారం





**వేమవరం (గుడ్లవల్లేరు మండలం) జూలై 20 (ఆంధ్రపత్రిక) :** గుడ్లవల్లేరు మండలం వేమవరం గ్రామంలో కొలువైయున్న శ్రీ కొండాలమ్మ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా ఆదివారం నాడు అమ్మవారిని శాకాంబరీ దేవిగా ముస్తాబు చేస్తున్నారు. వివిధ రకాల కాయగూరలతో అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అలంకారం నిర్వహిస్తామని ఆలయ ఈవో కానూరి సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. శనివారం నుండి వివిధ రకాల కాయగూరలను, అమ్మవారి అలంకరణకు గాను దేవస్థాన అధికారులు సిద్ధం చేశారు. దేవాలయాన్ని రకరకాల పూలతో అందంగా ముస్తాబు చేయడం జరుగుతోంది.ఆదివారం అమ్మవారికి విశిష్టమైన రోజు కావడంవల్ల భక్తులు విశేష సంఖ్యలో హాజరవుతారని దానికి తగ్గట్లుగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈవో తెలియజేశారు.

## మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ.బాలశౌరిల సహకారంతో పశువుల ఆసుపత్రికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

**టిడిపి జిల్లా ప్రచార కార్యదర్శి, నగర కార్పొరేషన్ 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్**





**మచిలీపట్నం జూలై 20 (ఆంధ్రపత్రిక) ;** ఎంతోమంది పశువుల ఆసుపత్రికి మూగజీవుల వైద్యం నిమిత్తం వస్తున్నారని, ఇటీవల కురుస్తున్న వర్షాలకు బురదగా ఉండి రోడ్డు సరిగా లేనందున పశువుల ఆసుపత్రికి వచ్చేవారు పలు రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని ఫణి కుమార్ దృష్టికి, పశువుల ఆసుపత్రి డాక్టర్లు తీసుకురాగా, మంత్రి కొల్లు రవీంద్ర సూచనల మేరకు నగర కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు పశువుల ఆసుపత్రిని సందర్శించి ప్రజలు ఇబ్బంది పడకుండా పశువుల ఆసుపత్రికి వెళ్లేందుకు రోడ్డు మార్గాన్ని తక్షణమే సరి చేయాలని సూచించారు.అలాగే పశువుల ఆసుపత్రి డాక్టర్లను కమిషనర్ బాపిరాజు వీధి కుక్కలకు వ్యాక్సిన్లు ఏ విధంగా వేస్తున్నారో అని తెలుసుకున్నారు. ప్రతి వీధి కుక్కకు వ్యాక్సినేషన్ తప్పక వేయించాలన్నారు. పిచ్చి కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యల గురించి పశువుల ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నగరంలో ఎవరు కుక్క కాటుకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫణి కుమార్ మాట్లాడుతూ పశువుల ఆసుపత్రిలో పలు రకాల ఇబ్బందులు ఉన్నాయని సదరు విషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర , ఎంపీ వల్లభనేని బాలసౌరి ల దృష్టికి తీసుకువెళ్లి పశువుల ఆసుపత్రి లో మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. అన్ని రకాల వీధి కుక్కలకు తప్పక వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టి విజయవంతం చేస్తామన్నారు. కొల్లు రవీంద్ర ఆదేశాల మేరకు డాక్టర్ శ్రీనివాసరావు, డాక్టర్ జె.వి రమణయ్యలు పశువుల ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రిలో ఉన్న ఇబ్బందులు తెలుసుకున్నారు.

## మంత్రి కొల్లు రవీంద్రను కలిసిన కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్



**మచిలీపట్నం జూలై 20 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్ర గనులు, భూగర్భ - ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఆర్.గంగాధర రావు మర్యాద పూర్వకంగా కలిశారు.

## నూజివీడు నగరవాసులకు శుద్ధ జలాలు

**రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి చొరవతో త్రాగునీటిని సమస్య పరిష్కారం**





**నూజివీడు, జూలై 20 (ఆంధ్రపత్రిక) ;** నూజివీడు పట్టణ వాసులకు శుభ్రపరచిన సురక్షితమైన కృష్ణా నది త్రాగునీరును శుక్రవారం నుంచి అందిస్తున్నట్లు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి వర్యులు కొలుసు పార్ధసారథి తెలిపారు. గత 3 సంవత్సరాల నుండి కృష్ణానది త్రాగునీటి స్టోరేజ్ ట్యాంక్ శుద్ధి యంత్రాలను శుభ్రం చేయకుండా గత పాలకులు అలా గాలికి వదిలేసి అశుభ్రమైన నీటిని నగర ప్రజలకు అందిస్తున్నారని తద్వారా ప్రజలకు మురిగి నీరు కలుషితమైన నీరు త్రాగడంతో జ్వరాలు, దగ్గు, పలు రకాల జబ్బుల బారిన పడి ఎంతో ఇబ్బంది పడుతున్నామని ఈ మురికి నీటిని త్రాగ లేకపోతున్నామని మంత్రివర్యుల దృష్టికి తీసుకెళ్లిన ప్రజలు సమస్యను విన్న మంత్రివర్యులు తక్షణమే మున్సిపల్ అధికారులను పిలిపించి తక్షణ చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. శుద్ధి చేసిన తరువాతే త్రాగునీటిని ప్రజలకు వదలాలని మున్సిపల్ కమీషనర్ ని హెచ్చరించారు మంత్రివర్యులు హెచ్చరించిన 24 గంటల్లో శుభ్రం చేసిన స్వచ్ఛమైన నీరు అందడంతో నగర ప్రజలు తమ హర్షాన్ని, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇక నుండి మాకు ఎటువంటి రోగాలు రాకుండా ఆరోగ్యకరమైన జీవనం కొనసాగిస్తూ సంతోషంగా జీవితాన్ని గడిపే విధంగా నగర ప్రజలు అడిగిన వెంటనే పరిశుభ్రమైన మంచి నీరుని అందించిన మంత్రివర్యులకు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## కృష్ణ యూనివర్సిటీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్‌గా ఆర్.శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ



**మచిలీపట్నం, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** కృష్ణ యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ గా శనివారం డాక్టర్ ఆర్ శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఆయన స్వస్థలం ఒంగోలు దగ్గర చేగురుపాడు అనే కుగ్రామం. ఆయన చదువు కూడా ఆ ఊరిలోనే అభ్యసించారని ఇంటర్మీడియట్ చీరాల లోను, ఇంజనీరింగ్ ఎస్ వి యూనివర్సిటీలోను, ఎంటెక్, ఇంజనీరింగ్ సైన్స్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులోను, జేఎన్టీయూ హైదరాబాదులో పీహెచ్డీ పూర్తి చేశారు. గతంలో ఆయన కాకినాడ జేఎన్టీయూ లో 26 సంవత్సరాలుగా ప్రొఫెసర్ గా పని చేశారు. వివిధ విభాగాలలో డైరెక్టర్ ఆఫ్ అకాడమిక్ ప్లానింగ్, ఎలక్ట్రికల్ ప్రొఫెసర్ గా పనిచేశారు.ఆయన జేఎన్టీయూ నేషనల్ అవార్డు, స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు పొందారు. క్లాసులు క్రమం తప్పకుండా ప్రతిరోజు జరగాలని పిల్లలకి నాణ్య మైన విద్య అందించాలని అదే మొదటి ప్రాధాన్యత అని అన్నారు. యూనివర్సిటీలో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు పర్యవేక్షిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.

## విజయసాయి రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై జర్నలిస్టుల నిరసన

**సంఘీభావం తెలిపిన రాజకీయ పార్టీలు..**




**నూజివీడు, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** మీడియా యాజమాన్యాలపై, జర్నలిస్టులపై రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నూజివీడు పట్టణంలోని చిన్నగాంధీ బొమ్మ సెంటర్లో నూజివీడు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.. ఈ నిరసన కార్యక్రమానికి టిడిపి, జనసేన, కాంగ్రెస్, బిజెపి నాయకులు తమ సంఘీభావాన్ని తెలిపారు.. మీడియా యాజమాన్యాలపై, జర్నలిస్టులపై ముఖ్యంగా మహా న్యూస్ చైర్మన్ మారెళ్ళ వంశీకృష్ణ విజయసాయి రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను టిడిపి సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు, నూతక్కి వేణు, జనసేన నాయకులు తోట వెంకట్రావు, బొబ్బిలి శ్రీకాంత్, సూరిశెట్టి శివ, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గొల్లా పవన్ తదితరులు ఖండించారు.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టులపై ముఖ్యంగా మహా న్యూస్ చైర్మన్ వంశీకృష్ణ పై విజయసాయిరెడ్డి చేసిన అసభ్య పదజాలం మంచి పద్ధతి కాదని తక్షణం విజయసాయిరెడ్డి మహా న్యూస్ చైర్మన్ వంశీకృష్ణకు, టీవీ5 ,ఏబీఎన్ చానల్ల యాజమాన్యాలకు జర్నలిస్టులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అలాగే విజయసాయిరెడ్డి రాజ్యసభ సభ్యత్వాన్ని కూడా రద్దు చేయాలని తాను తప్పు చేయకపోతే ఆధారాలు చూపించి తన నిజాయితీని చూపించుకోవాలి తప్ప మీడియా ఛానల్స్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని ప్రజా ప్రతినిధులు అన్నారు.

## స్మార్ట్ విజన్‌లో అధునాతనమైన లేజర్ మిషన్



**పటమట, జూలై 20 (ఆంధ్రపత్రిక) ;** నేత్ర సంరక్షణా రంగంలో అగ్రగామిగా నిలచిన స్మార్ట్ విజన్ ఓ సరికొత్త లేజర్ మిషన్ని ఆంధ్రప్రదేశ్ లోనే తొలిసారిగా విజయవాడలో ప్రవేశపెట్టినది. ఈ సందర్భంగా సూర్యారావు పేటలోని, కోవెలమూడివారి వీధిలో ఉన్న స్మార్ట్ విజన్ ఐ లేజర్ సెంటర్ నందు శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డాక్టర్ ఎం.స్వాతిమణి మాట్లాడుతూ ఈ నూతన "స్మైల్ ప్రో" మిషన్‌న్ను భారతదేశంలో 5వ మిషన్‌గా విజయవాడ స్మార్ట్ విజన్ లో ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. కేవలం 8 సెకన్లలోనే కంటి చికిత్సలను "స్మైల్ ప్రో" అనే నూతన లేజర్ మిషన్‌తో చేయవచ్చునని తెలిపారు. ముఖ్యంగా యువతకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని 18-40 సం%ళి%ల వయస్సుల వారికి, కళ్ళజోడు లేకుండా చిన్న అక్షరాలను సైతం చదవగలగడంతో పాటు, దూరాన ఉన్న వస్తువులను ఎటువంటి ఇబ్బంది లేకుండా ఈ లేజర్ చికిత్స చేయించుకున్న వారు చూడగలుగుతారన్నారు. ఐటి, స్పోర్ట్స్ రంగాలలో ఉన్న వారికి ఈ లేజర్ చిక్సిత ఎంతగానో ఉపయోగమని, మైనస్ పవర్ సరిచేయడానికి, ఖచ్చిమైన ఫలితాలకు ఈ "స్మైల్ ప్రో" మిషన్ ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు.

## నేటి ప్రజాదర్బార్ వాయిదా



**మచిలీపట్నం, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో వర్షాలు కురుస్తున్న దృష్ట్యా రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నేడు ఆదివారం నిర్వహించే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. తదుపరి నిర్వహించు తేదీ తరువాత తెలియజేయడం జరుగుతుందని మంత్రి కార్యాలయం వారు ఒక ప్రకటనలో తెలియజేశారు

## వాహన్ పోర్టల్ అమలు తీరుపై లారీ ఓనర్స్ ఆవేదన




**విజయవాడ, జులై 20 (ఆంధ్రపత్రిక) :** రవాణాశాఖ ఆన్ లైన్ సేవలను ఇప్పటివరకు రాష్ట్రప్రభుత్వ పోర్టల్ ఈ-ప్రగతితో పాటు కేంద్రప్రభుత్వ వెబ్ సైటు వాహన్ ద్వారా అందిస్తూ వచ్చిన అధికారులు ఇకపై ఈ-ప్రగతి స్థానంలో వాహన్ పోర్టల్‌ను విస్తరించేందుకు ఎన్టీఆర్ జిల్లాలో చేపట్టిన డేటా బదలాయింపు ప్రక్రియ వల్ల వాహన యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుమోతు రాజా అన్నారు. శనివారం ఉదయం విజయవాడలోని ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో జరిగిన మీడియా సమావేశంలో రాజా మాట్లాడుతూ పలు సేవల వివరాలు వాహన్ పోర్టల్ లో కనిపించడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు మాట్లాడుతూ 2016లో ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖలో ఆన్‌లైన్ సేవలు ప్రారంభమయ్యాయని, కేంద్రప్రభుత్వం ఎన్.ఐ.సీ.(నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) ద్వారా రూపొందించిన వాహన్ పోర్టల్ లో ఏపీ రవాణాశాఖ 2021లో చేరిందని, వాహన్ వెబ్‌సైట్ నెమ్మదిగా ఉండటం, ఈ-ప్రగతిలో ఉండే అనేక మాడ్యూల్స్ అందులో లేకపోవడంతో వాహనాల డేటా ట్రాన్స్ ఫర్ ప్రక్రియ జాప్యమవుతోందన్నారు. గత పదిహేను రోజులుగా ఎన్టీఆర్ జిల్లాలోని లారీలకు సంబంధించిన ట్రాన్స్‌ఫర్, రెన్యువల్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఎన్‌వోసీల జారీ, త్రైమాసిక పన్నులు, ఈ-చలాన్ల చెల్లింపు, ఈ-పర్మిట్ల జారీ తదితర సేవలు నిలిచిపోయి వాహనదారులు ఆందోళన చెందుతున్నారన్నారు.ప్రధాన కార్యదర్శి అల్లాడ వీరవెంకట సత్యనారాయణ మాట్లాడుతూ జులై 8 నుండి ప్రయోగాత్మకంగా వాహనాల డేటాను ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖ వెబ్ సైట్ 'ఈ-ప్రగతి' నుంచి వాహన్ పోర్టల్ (ఎన్.ఐ.సీ. సర్వర్) లోకి బదిలీ చేయడానికి ఎన్టీఆర్ జిల్లాను కాకుండా తక్కువ వాహనాలు ఉండే జిల్లాను ఎంపిక చేసి ఉండాల్సిందన్నారు.

## పేద, మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు



**సత్తెనపల్లి, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** అభివృద్ధి ప్రదాత,గౌరవనీయులు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ తన తండ్రి కన్నా రంగయ్య గారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ పాఠశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనాలు ది.21.07.2024 దేవాదాయ శాఖ మంత్రి ఆనం నారాయణ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వడం హర్షదాయకమనీ సత్తెనపల్లి ప్రముఖ హైకోర్టు న్యాయవాది, పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల ఆదినారాయణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## నైతిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి




**గుంటూరు, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** అంతర్జాతీయ చెస్ దినోత్సవం సందర్భంగా గుంటూరులో ఉన్న బాలికల జూనియర్ కాలేజ్‌లో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గుంటూరు వారి ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించి 'మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విద్యార్థినులకు బహుమతి మరియు ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది. నగదు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా మురళీకృష్ణ పాల్గొన్నారు. మానవతా ప్రెసిడెంట్ కొమ్మాలపాటి శ్రీనివాసరావు, సెక్రెటరీ సతీష్‌బాబు ట్రెజరర్ టీవీ సాయిరాం మరియు మానవత సభ్యులు పాల్గొన్నారు. గవర్నమెంట్ వోకేషనల్ కాలేజ్ మాజీ ప్రిన్సిపాల్ సుధాకర్ మరియు గ్రహిత బాలికల జూనియర్ కాలేజీ విభాగ అధికారిని ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం గురించి తెలియజేశారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన మురళీకృష్ణ చెస్ ఆట ప్రాముఖ్యత గురించి చెస్ ఆట ద్వారా మేధస్సు, జ్ఞాపకశక్తి ఎలా పెరుగుతుంది అనే పలు అంశాలను విద్యార్థులకు వివరించారు. కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయాలను అందులో భాగంగా విద్యార్థులకు ప్రతిభను పెంపొందించుతూ నైతిక విలువలను, వ్యక్తిత్వ వికాసాన్ని పెంచుకునే విధంగా వక్కులు తెలియజేశారు.

## రౌడీలను ఉక్కుపాదంతో అనగతొక్కాలి



**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చిన మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె. నాగుల్ మీరా మరియు ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికారప్రతినిది కోగంటి రామారావు. విజయవాడ నగరంలో గంజాయిని అరికట్టాలని, రౌడీలను ఉక్కుపాదంతో అనగతొక్కలని ప్రశాంత వాతావరణం వుండే విధంగా చూడాలని కోరారు. మీకు మా తరుపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.

## ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు విపరీతంగా పెరుగుతున్న ఆదరణ

**విజయవాడ, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఫోల్డబుల్స్ విపరీతంగా పెరుగుతున్న మార్కెట్లలో భారతీయ మార్కెట్ ఒకటని, ఈ వృద్ధిలో అత్యంత కీలకంగా గెలాక్సీ ఫోల్డబుల్స్ ఉన్నాయని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ మొబైల్ ఎక్స్‌పీరియన్స్ బిజినెస్ ప్రెసిడెంట్ మరియు హెడ్ టి ఎం రోహ్ అన్నారు. ఈ ఏడాది మార్కెట్ డిమాండ్ పెరుగుతుందని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా ఫోల్డబుల్స్ కోసం మెరుగైన రీతిలో గెలాక్సీ ఏఐను అందించటంతో భారతీయ కస్టమర్లు కొత్త గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6, కొత్త గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6ని స్వీకరించడంపై తమకు అధిక అంచనాలు ఉన్నాయని తెలిపారు. శాంసంగ్ ఇటీవల విడుదల చేసిన గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, జెడ్ ఫ్లిప్ 6 ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, మునుపటి తరం ఫోల్డబుల్ ఫోన్లతో పోలిస్తే కేవలం 24 గంటల్లో 40 శాతం అధిక ప్రీ ఆర్డర్లను నమోదు చేశాయి.

# వినుకొండ హత్యపై జగన్ రాజకీయం

**గతంలో జరిగిన హత్యలపై ఎందుకు స్పందించలేదు**

**మండిపడ్డ పలువురు మంత్రులు**

**గుంటూరు, జూలై 20 (ఆంధ్రపత్రిక):**వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్రంలో తిరిగే హక్కు లేదని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విమర్శించారు. వినుకొండలో ఇద్దరు వ్యక్తులు మధ్య సంఘటనను రాజకీయంగా వాడుతున్నారని ఆరోపించారు. గుంటూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మాచర్ల నియోజకవర్గంలో చంద్రయ్య హత్య జరిగినపుడు ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. జగన్ ఢిల్లీలో కాదు గల్లీలో చేసిన అవినీతి బాగోతం అందరికీ తెలుసునని ఆక్షేపించారు. జగన్ హత్య రాజకీయాలను ప్రోత్సహించారని ఆరోపణలు చేశారు. ఏపీని జగన్ ఆధోగతిపాలు చేశారని విమర్శించారు. ఈ రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా జగన్ జిమిక్కులు చేస్తున్నారని పెమ్మసాని చంద్రశేఖర్ ఎద్దేవా చేశారు. ఏపీ అసెంబ్లీ సమావేశాలకు మాజీ సీఎం జగన్ రాకుండా ఎగ్గొట్టేందుకు వినుకొండ ఘటనను అసరాగా చేసుకుని శవ రాజకీయాలు చేస్తున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తే ఏం వస్తుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జరిగిన ఘటనపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని చెప్పారు. వ్యక్తిగత తగాదాలతో జరిగిన హత్యకు రాజకీయ రంగుపులిమే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ మైండ్ ఉండి మాట్లాడుతున్నాడో.. మైండ్ లేకుండా మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని విమర్శించారు. జగన్ ఓ గజినీలా మారిపోయారని మంత్రి కొల్లు రవీంద్ర ఆక్షేపించారు. ఢిల్లీకి మాజీ సీఎం జగన్ ఏ మొఖం పెట్టుకుని వెళ్తున్నారని మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు జగన్ సవ్యంగా ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పారు. గుంటూరు జిల్లాలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడి యా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జగన్ తప్పుడు మాటలు.. పిచ్చి కూతలకు ఎవ్వరూ భయపడరని అన్నారు. రౌడీయిజాన్ని అణిచివేసే పార్టీ టీడీపీనేనని స్పష్టం చేశారు. జగన్ పాలనలో హత్యలు.. ఆత్మహత్యలు జరిగాయని విమర్శించారు. జగన్ హయాంలో టీడీపీ కార్యకర్త చంద్రయ్యను దారుణంగా హత్య చేసిన విషయం మరిచిపోయారా? అని మంత్రి అనగాని ప్రశ్నించారు.

# సెర్చ్ ఆపరేషన్లు చేపడుతున్న భద్రతా దళాలు

(మొదటిపేజీ తరువాయి)

ఆపరేషన్లను చేపడుతున్నాయి. జమ్మూలో శిక్షణ పొందిన పాకిస్తానీ ఉగ్రవాదుల చొరబాటు దృష్ట్యా భారత సైన్యం ఆ ప్రాంతంలో భారీగా మోహరించి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తోంది. ఉగ్రవాదులను వేటాడేందుకు దాదాపు 500 మంది పారా స్పెషల్ ఫోర్సెస్ కమాండోలను ఆ ప్రాంతంలో మోహరించినట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు కూడా తమ చర్యలను వేగవంతం చేశాయి. ఉగ్రవాదులకు మద్దతిచ్చే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లుగా అధికారులు పేర్కొన్నారు. పాకిస్థాన్ దురాక్రమణను ఎదుర్కోవడానికి ఇప్పటికే 4000 మంది భద్రతా దళాలను మోహరించామని అధికారులు వెల్లడించారు. జమ్మూలో ఇటీవల జరిగిన దాడుల్లో ఉగ్రవాదులు పన్నిన గెరిల్లా యుద్ధ వ్యూహాలు, వారి వద్ద ఉన్న అత్యాధునిక ఆయుధాలను బట్టి వారు సాధారణ ఉగ్రవాదులు కాదని తెలుస్తోందని అధికారులు పేర్కొన్నారు. వారిలో కచ్చితంగా కొందరు మాజీ పాక్ ఆర్మీ సైనికుల హస్తం ఉండొచ్చని ఇంటలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. మాజీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ ఎస్పీ వైద్ మాట్లాడుతూ.. "జమ్మూలో ప్రస్తుత పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ సమయంలో తక్షణం చర్యలు అవసరం. కొంతమంది పాకిస్థాన్ ఆర్మీ మాజీ సైనికులు స్థానిక ఉగ్రవాద గ్రూపులకు మార్గనిర్దేశం చేస్తున్నారని సమాచారం" అని పేర్కొన్నారు.

# ఎందుకింత అహంకారం?

**రాంచీ,జూలై 20**: కాంగ్రెస్ అగ్రనాయకుడు, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వైఖరిపై కేంద్ర మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ఓడినప్పటికీ ఆయన మాత్రం పార్లమెంట్లో అహంకారం ప్రదర్శించారని ఆరోపించారు. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో జరిగిన పార్టీ మీటింగ్‌లో పాల్గొన్న అమిత్ షా.. రాహుల్‌పై విరుచుకుపడ్డారు. "ఎన్నికల్లో గెలిచిన తర్వాత కొందరు నాయకులకు అహంకారం పెరుగుతుందని ఇప్పటివరకు విన్నాను. ఝార్ఖండ్‌లోనూ అలాంటి వారే అధికారంలో ఉన్నారు. కానీ, అధికారంలో లేకపోయినప్పటికీ అహంకారం కలిగిన వ్యక్తిని మొదటిసారి చూస్తున్నా. పార్లమెంట్‌లో ఎన్నోసార్లు రాహుల్ గాంధీ అహంకారం ప్రదర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిన విషయమే. కానీ, కొందరు ఓటమిని ఒప్పుకోలేకపోతున్నారు" రాహుల్‌ను ఉద్దేశిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. "లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి పూర్తి మెజారిటీ దక్కింది. ఇది ఇండియా కూటమికి దక్కిన స్థానాల కంటే ఎక్కువ. అలాంటప్పుడు వారికి ఎందుకింత అహంకారం? వరుసగా ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. కానీ, ఈ వాస్తవాన్ని అంగీకరించలేకపోతున్నారు" అని షా దయ్యబట్టారు. జైలు నుంచి వచ్చిన అనంతరం మళ్లీ సీఎం పీఠమెక్కిన హేమంత్ సోరెన్పై అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు.

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు

**బంగ్లాదేశ్,జూలై 20:** బంగ్లాదేశ్ అల్లర్లు, కర్ఫ్యూతో అట్టుడికిపోతోంది. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ఎత్తేయాలంటూ అక్కడి విద్యార్థి సంఘాలు చేస్తున్న ఆందోళనలు హింసకు దారి తీశాయి. దీంతో అక్కడ భారతీయ విద్యార్థులు సరిహద్దులు దాటి స్వదేశానికి వచ్చేస్తున్నారు. అక్కడి పరిస్థితులపై వారు భయందోళనలు వ్యక్తం చేశారు. సరిహద్దులు దాటి వస్తున్న వారిలో భారతీయులతో పాటు నేపాల్, భూటాన్‌వారు కూడా ఉన్నారు. 1971లో బంగ్లాదేశ్ విముక్త పోరాట యోధుల వారసులకు ప్రధాని షేక్ హసీనా 30శాతం రిజర్వేషన్లు ప్రకటించడాన్ని అక్కడి విద్యార్థి సంఘాలు నిరసిస్తున్నాయి. మెరిట్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. హింసాత్మక ఘటనల్లో ఇప్పటి వరకూ వంద మందికిపైగా మృతి చెందినట్లు తెలుస్తోంది. బంగ్లా ప్రభుత్వం పెద్ద ఎత్తున సైన్యాన్ని రంగంలోకి దింపింది. మరోవైపు ఢాకాలో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం హింసకు పాల్పడటాన్ని నిరసిస్తూ ఢిల్లీలో వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రదర్శన చేపట్టాయి. బంగ్లా విద్యార్థి సంఘాలను తమ సంఘీభావాన్ని ప్రకటించాయి. వారి పోరాటం స్ఫూర్తిదాయకం అంటూ నినాదాలు చేస్తూ విప్లవ గీతాలు ఆలపించారు.

# నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు.

# యూపీఎస్సీ చైర్మన్ రాజీనామా

**న్యూఢిల్లీ, జూలై 20:**యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మనోజ్ సోనీ తన పదవికి రాజీనామా చేసినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. గతేడాది ఏప్రిల్ నెలలోనే బాధ్యతలు చేపట్టిన ఆయన.. ఇంకా ఐదేళ్ల పదవీకాలం ఉండగానే అనూహ్యంగా రాజీనామా చేయడం గమనార్హం. ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ వివాదం వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ వివాదంతో మనోజ్ సోనీ రాజీనామాకు ఎటువంటి సంబంధం లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాదాపు పదిహేను రోజుల క్రితమే ఆయన తన రాజీనామాను రాష్ట్రపతికి సమర్పించినట్లు పేర్కొన్నాయి. అయితే, దీన్ని ఇంకా ఆమోదించలేదని సదరు వర్గాలు తెలిపాయి. 2017లో యూపీఎస్సీ కమిషన్ సభ్యుడిగా చేరి గతేడాది మే నెలలో చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. 2029 మే 15 వరకు ఆయన పదవీకాలం ఉంది. అయితే, చైర్మన్ పదవి చేపట్టడానికి ఆయన ముందునుంచి సుముఖంగా లేరని సమాచారం. తనను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని గతంలోనే ఓసారి అభ్యర్థించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇకపై, ఆధ్యాత్మిక మార్గంలో ప్రయాణించాలని సోనీ కోరుకుంటున్నట్లు తెలిపాయి. యూపీఎస్సీ చైర్మన్ పదవికి ముందు ఆయన గుజరాత్లోని డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో వరుసగా రెండుసార్లు వీసీగా సేవలందించారు. అఖిలభారత సర్వీసులైన ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్, తదితర ఉద్యోగులను ఎంపిక చేసేందుకు యూపీఎస్సీ ఏటా సివిల్స్ సర్వీసెస్ పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ పరీక్షతోనే ఐఏఎస్‌కు ఎంపికైన ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేడ్కర్ ఇటీవల అధికార దుర్వినియోగం, అవకతవకలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టిన యూపీఎస్సీ ఆమెకు శుక్రవారం షోకాజ్ నోటీసు జారీ చేసింది.

# ఏపీని వదలని వర్షాలు

(మొదటిపేజీ తరువాయి)

నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరింది. జలాశయం రెండు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడారు. అధికారులంతా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మత్స్యకారులెవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. సహాయ చర్యలకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని వినియోగించుకోవాలని సూచించారు. ఉమ్మడి విజయనగరం జిల్లాల్లో ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. భారీ వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలోని విద్యా సంస్థలన్నింటికీ సెలవు ప్రకటించారు. అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం రామరాజుపాలెం వద్ద వంతెనపై వరద ప్రవహిస్తోంది. దీంతో కేడీపేట-చింతపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రాజవొమ్మంగి మండలం ఎర్రంపాడు వద్ద వరద ఉధృతి పెరిగింది. మరోవైపు వట్టిగెడ్డ జలాశయం పొర్లుకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. చింతూరు-కుయుగురు మధ్య వంతెనపై నుంచి వాగు ప్రవహిస్తుండటంతో.. ఏపీ, ఒడిశా మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా వరద పోటెత్తింది. బ్యారేజ్ నుంచి కాల్వల ద్వారా 3 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. వర్షాల కారణంగా కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పులిచింతల ప్రాజెక్టుకు క్రమంగా వరద పెరుగు తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం వంద అడుగులకు చేరుకుంది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరి పంట నీటిలోనే నానుతోంది. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో 12 వేల హెక్టార్లకుపైగా వరి నాట్లు నీటమునిగాయి. రాజమహేంద్రవరం వద్ద గోదావరిలో వరద ప్రవాహం నిలకడగా ఉంది. ధవళేశ్వరం కాటన్ ఆనకట్ట వద్ద 7.8 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది. తూర్పు, మధ్య, పశ్చిమ డెల్టా కాల్వలకు 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సముద్రంలోకి 3 లక్షల 9 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లాలోని గండి పోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అమ్మవారి ఆలయం గోపురం వరకు వరద నీరు చేరింది. అమ్మవారి ఆలయం వద్ద ఇళ్లు పూర్తిగా నీట మునిగాయి. వరద పెరుగుతున్న నేపథ్యంలో అమ్మవారి దర్శనాలు పూర్తిగా నిలిపివేశారు. ఆ ఆలయం నుంచి పాపికొండల విహారయాత్ర నిలిచిపోయింది.

**భద్రాచలం వద్ద క్రమంగా పెరుగుతున్న గోదావరి:**

భారీ వర్షాలకు గోదావరిలో వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతున్నది. భద్రాచలం వద్ద గోదావరి వరద ముంచెత్తుతున్నది. శనివారం మధ్యాహ్నం 4 గంటల వరకు 35 అడుగులకు నీటమట్టం చేరింది. నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశం ఉందని సీడబ్ల్యూసీ అధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం వర్షాలు కొనసాగుతున్నందున ఇంకా గోదావరిలో వరద ఉధృతి పెరిగే అవకాశం ఉందని అధికారులు 44 అడుగులకు చేరితే మొదటి ప్రమాద హెచ్చరింకు జారీ చేసే అవకాశం ఉండనున్నది. గోదావరిలో 48 అడుగులకు చేరితే రెండో ప్రమాద హెచ్చరిక, 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద జారీ చేస్తారు. వరదల నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు అధికారులను అప్రమత్తం చేశారు. మరో వైపు భద్రాచలంలోని తాలిపేరు జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. దాంతో అధికారులు ప్రాజెక్టు 26 గేట్లు ఎత్తివేశారు. వచ్చిన వరదను దిగువకు వదులుతున్నారు.

# ఏపీలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):**, ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్‌గా సీహెచ్ శ్రీదత్‌ను నియమించింది. ఆయనకు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు కూడా అప్పగించింది. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, కమిషనర్ ఎం.వి.శేషగిరి, హ్యాండ్లూమ్స్, టెక్స్‌టైల్స్ శాఖ కమిషనర్‌గా రేఖారాణి, ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా చేవూరి హరికిరణ్ నియమితులయ్యారు. అలాగే కేరళ కేడర్ యువ ఐఏఎస్ కృష్ణతేజ మైలవరపును పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చింది.

## బదిలీల వివరాలు:

సీహెచ్ శ్రీదత్: మైనార్టీ సంక్షేమశాఖ కమిషనర్ (మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అదనపు బాధ్యతలు. ఎం.వి.శేషగిరి: స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ, కమిషనర్ రేఖారాణి: హ్యాండ్లూమ్స్, టెక్స్టైల్స్ శాఖ కమిషనర్. మల్లికార్జున బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ (బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు). చేవూరి హరికిరణ్ : ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ ప్రసన్న వెంకటేశ్: సాంఘిక, సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీకేష్ బాలాజీరావు: భూ సర్వే, సెటిల్మెంట్లు డైరెక్టర్ ్న గిరీశ్ షా: పౌరసరఫరాల కార్పొరేషన్ ఎండీ నారపురెడ్డి మౌర్య: తిరుపతి మున్సిపల్ కమిషనర్ ్న దినేష్ కుమార్: గుంటూరు మున్సిపల్ కమిషనర్ ఎం.వేణుగోపాల్రెడ్డి: మహిళ, శిశుసంక్షేమశాఖ డైరెక్టర్ ్న నిషాంత్ కుమార్: ఎక్సైజ్ శాఖ ప్రొహిబిషన్ డైరెక్టర్. సూరజ్ ధనుంజయ్: పల్నాడు జేసీ. జి.సి.కిషోర్ కుమార్: క్లీన్ కృష్ణా, గోదావరి కెనాల్ మిషన్ ఎండీ. రామసుందర్రెడ్డి: ఆర్అండ్ఆర్ కమిషనర్. కీర్తి చేకూరి: ట్రాన్స్ కో జాయింట్ ఎండీ. విజయ సునీత: వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్: విశాఖ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర: విజయవాడ మున్సిపల్ కమిషనర్ ్న కేతన్ గార్గ్: రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ ్న అమిలినేని భార్గవతేజ: గుంటూరు జిల్లా జేసీ. హిమాన్షు కోహ్లి: తూర్పుగోదావరి జేసీ ్న నిశాంతి : కోనసీమ జిల్లా జేసీ. గోవిందరావు : కాకినాడ జిల్లా జేసీ. ఎన్. తేజ్ భరత్ : కడప మున్సిపల్ కమిషనర్ లక్ష్మీ షా: ఏపీ ఎంఎస్ఐడీసీ ఎండీ (ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవోగా అదనపు బాధ్యతలు) మంజీర్ జిలానీ: ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీ (శాప్ ఎండీగా అదనపు బాధ్యతలు). కృతికా శుక్లా: ఇంటర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ్న రవి సుభాష్: ఎస్పీపీడీసీఎల్ సీఎండీ వీరపాండ్యన్: సెర్ప్ సీఈవో ఆదర్శ్ రాజేంద్రన్: అన్నమయ్య జిల్లా జేసీ. ఎం.హరినారాయణ: మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ ్న ఫర్మాన్ అహ్మద్ ఖాన్: శ్రీకాకుళం జేసీ. అదితి సింగ్: కడప జేసీ. పి. ధాత్రిరెడ్డి: ఏలూరు జేసీ. అభిషేక్ గౌడ: అల్లూరి జిల్లా జేసీ. ఎం. కృష్ణతేజ: పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ డైరెక్టర్. సూర్యసాయి ప్రవీణ్ చంద్, నవీన్: సీఆర్డీఏ అదనపు కమిషనర్లు. నూరుల్ కమల్: ఆర్థికశాఖ డిప్యూటీ సెక్రటరీ. నిధి మీనా: ఎన్టీఆర్ జిల్లా జేసీ. సి. విష్ణు చరణ్: నంద్యాల జిల్లా జేసీ. శుభం భన్సల్: తిరుపతి జిల్లా జేసీ.

# 25న తెలంగాణ కేబినేట్ భేటీ బడ్జెట్‌కు ఆమోదముద్ర

హైదరాబాద్, జూలై 20 (ఆంధ్రపత్రిక):ఈ నెల 25న తెలంగాణ కేబినెట్ భేటీ జరుగనుంది. అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఉదయం 9 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో కేబినెట్ బ్జడెట్‌కు ఆమోదం తెలపనుంది. మరోవైపు.. ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బ్జడెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ తెలిపారు. రాష్ట్ర వార్షిక బ్జడెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండు మరియు రూపొందించి బ్జడెట్‌ను సిద్ధంగా ఉంచాలని, తద్వారా సభ్యులు దానిని పరిశీలించడానికి.. చర్చకు సంబంధించిన విషయాలను లేవనెత్తడానికి తగిన సమయం ఉంటుందని ఆయన అధికారులను కోరారు.

# ఎంపీలకు దిశానిర్దేశం

(మొదటిపేజీ తరువాయి)

సంబం ధించిన పెండింగ్ అంశాల పరిష్కారంపై చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను మళ్లీ గాడిన పెట్టేందుకు చేపట్టాల్సిన చర్యలు, విభజన హామీల్లో భాగంగా రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ సంస్థలకు అవసరమైన పూర్తి సదుపాయాలు కల్పించడం తదితర అంశాలపై చంద్రబాబు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు.

# ఉక్రెయిన్, రష్యా యుద్ధం ఆపేస్తా

(మొదటిపేజీ తరువాయి)

భరోసా ఇచ్చారు. తమ మధ్య మంచి సంభాషణ జరిగిందని వెల్లడించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. "జెలెన్స్కీ, నేను ఫోన్లో మాట్లాడుకున్నాం. రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సు విజయవంతమైనందుకు ఆయన నాకు అభినందనలు తెలిపారు. అలాగే నాపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు" అని తెలిపారు. నవంబర్‌లో జరిగే ఎన్నికల్లో గెలిస్తే జనవరిలో అధికారం చేపట్టకముందే ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగిస్తానని ట్రంప్ వెల్లడించారు. 2022లో తాను అధికారంలో ఉండి ఉంటే, అసలు ఈ యుద్ధం జరిగేది కాదన్నారు. చర్చల ద్వారా యుద్ధాలను ముగించి, శాంతిని తీసుకువస్తానని తెలిపారు. జెలెన్స్కీ కూడా ఈ ఫోన్కాల్ గురించి పోస్టు పెట్టారు. రష్యా ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు అమెరికా అందిస్తోన్న సహకారంపై కృతజ్ఞతతో ఉంటామన్నారు. అయితే తమ నగరాలపై రష్యా దాడులు కొనసాగుతున్నాయని చెప్పారు. శాంతి చర్చలకు తాము సుముఖంగా ఉన్నామని తెలిపారు.

# భారీ వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

**లోతట్టు ప్రాంతాల ప్రజల రోణకు చర్యలు**

**ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**



**అమరావతి, జూలై 20 (ఆంధ్రపత్రిక):**ఏపీలో ఎడతెరపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మరోవైపై రాష్ట్రంలో భారీగా వర్షాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా ఎంత విపత్తు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎక్కడా ప్రాణ నష్టం గానీ, ఆస్తి నష్టం గాని జరగకూడదన్నారు. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలోనే మకాం వేసి ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని ఆదేశించారు. బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు, గ్యాస్ తదితర సామాగ్రి సిబ్బందితో రెవెన్యూ అధికారులు సిద్ధం చేసుకోవాలన్నారు. తీర ప్రాంతాలలో, లోతట్టు ప్రాంతాలలో తుఫాన్ రక్షిత భవనాలను సిద్ధం చేసుకుని అవసరమైన బోట్లను సిద్ధం చేస్తున్నామన్నారు. పాము కాటు,విష జ్వరాలు, డయారియా వంటి వాటితో పాటు అన్ని రకాల మందులతో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.పడవలు, వలలు ఇతర పనిముట్లు భద్రపరుచుకోవడంతో పాటు మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా మత్స్యశాఖ అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో నెలలు నిండిన గర్భిణీ స్త్రీలను, దీర్ఘవ్యాధిగ్రస్తులను గుర్తించి దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రికి చేర్పించేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఏటి గట్ల పటిష్టతకు ఇసుక బస్తాలు, సర్వే బాదులు సామాగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్,జూలై 20(ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్‌రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. అలాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

# చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలి

**అమరావతి,జూలై 20 (ఆంధ్రపత్రిక):**గుంటూరు జిల్లా రాజధాని ప్రాంతంలోని ఉద్దండరాయునిపాలెంలో బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ నిర్మించిన భవనానికి అనుమతులు లేవని సీఆర్డీఏ, పంచాయతీ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఏడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని, లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ప్రాంతం సీఆర్డీఏ పరిధిలో ఉన్నందున సీఆర్డీఏతో పాటు ఉద్దండరాయునిపాలెం పంచాయతీ అధికారులు సంయుక్తంగా నోటీసు ఇచ్చారు. ఈ నోటీసులపై మాజీ ఎంపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. శనివారం విచారణ జరిగింది. సురేష్ భవనం అంశంలో చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. అనుమతులు లేకుండా నిర్మాణం చేపట్టరాదని పిటిషనర్కు ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా పడింది.

# రాష్ట్రంలో క్షీణించిన శాంతి భద్రతలు

(మొదటిపేజీ తరువాయి)

ఘటనలపై పార్లమెంటులో గళమెత్తాలని పార్టీ ఎంపీలకు సూచించారు. రాష్ట్రపతి పాలనకు డిమండ్ చేయాలని ఎంపీలకు జగన్ సూచించారు. చంద్రబాబుకు గట్టిగా హెచ్చరికల పంపాలని తెలిపారు. పోరాటం చేయకపోతే దారుణాలకు అడ్డుకట్ట పడదన్నారు. జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో నిరసన తెలుపుతామన్నారు. బుధవారం నాడు ఢిల్లీలో నిరసన తెలుపుతామన్నారు. ఇప్పటికే రాష్ట్రపతి, ప్రధాని, కేంద్ర హోంమంత్రుల అపాయింట్‌మెంట్లను కోరానని... అధికారంలో ఉన్న పార్టీ, అధికారంలో లేని పార్టీమీద దాడులు చేయడం అనేది ధర్మమా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రభుత్వం తీవ్ర వైఫల్యం చెందిందని.. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై దారుణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. వినుకొండలో జరిగిన హత్యా ఘటన పరాకాష్ట. వీడియో దృశ్యాలు చూస్తే.. ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఎలా జరుగుతున్నాయి. ప్రజలందరూ చూస్తుండగా, నడిరోడ్డుమీద కత్తితో జరిగిన దాడి అత్యంత అమానుషం. అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులకు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపడానికి చేసిన ప్రయత్నం ఇది. రషీద్ వైన్‌షాపులో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. జరిగిన ఘటనను వక్రీకరించడానికి ఎల్లోమీడియా సహాయంతో ప్రభుత్వం నానా ప్రయత్నాలు చేస్తోంది. ఏదో బైక్ కాల్చిన ఘటనకు, జరిగిన దారుణహత్యకు ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కాలిన బైక్.. వైఎస్సార్‌సీపీ వాళ్లది, దీనికి సంబంధించిన కేసు కూడా నమోదయ్యింది. దాన్ని ట్విస్ట్ చేసి నానా తప్పుడు రాతలు రాస్తున్నారు.' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల మీద దారుణంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 36 మంది రాజకీయ హత్యలకు గురయ్యారన్నారు. వేయికిపైగా దౌర్జన్యాలు, దాడులు జరిగాయన్నారు. తన సొంత పార్లమెంటు నియోజకవర్గంలో, తన తండ్రి ఎమ్మెల్యేగా ఉన్న నియోజకవర్గంలో ఎంపీ మిథున్‌రెడ్డిపై దాడులు చేశారన్నారు. టీడీపీ మనుషులను అక్కడ కావాలని ఉంచేలా పోలీసులతో ప్లాన్‌చేసి దాడులు చేశారని అన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప, న్యాయవాది అయిన రెడ్డప్ప ఇంటికి వెళ్తే దాడులు చేశారన్నారు. తప్పులు వారు చేసి తిరిగి వైసీపీ వాళ్లమీద కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక ప్రజాస్వామ్యానికి విలువ ఏముంటుందన్నారు. ఢిల్లీలో ధర్నా, నిరసన కార్యక్రమానికి సంబంధించి ఒక్కో ఎంపీకి, ఒక్కో బాధ్యత అప్పగించాలని జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. గత ఎన్నికల్లో మనం 86శాతం సీట్లను గెలిచామన్నారు. వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు... ఓటు వేయని వారికి కూడా ఇంటింటికీ వెళ్లి పథకాలు ఇచ్చామన్నారు. ప్రజలిచ్చిన వాగ్దానాల అమలు కాకపోవడంపై ఎవ్వరూ ప్రశ్నించకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఎక్కడ కార్యకర్తలకు నష్టం జరిగినా వెంటనే స్పందించడం, వారిని కాపాడుకోవడం బాధ్యత అని చెప్పుకొచ్చారు. కార్యకర్తలందరి తరపున గట్టిగా నిలబడాలన్నారు. రాష్ట్రంలో వైయస్సార్‌సీపీకి లక్షల మంది కార్యకర్తలు ఉన్నారని... వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. 'మన పోరాటం ద్వారా గట్టి ఒత్తిడి తీసుకురావాలి' అని ఎంపీలకు జగన్ మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# దీక్ష-కడపలో నూతన నైపుణ్య శిక్షణ బ్యాచ్ ను ప్రారంభించిన దాల్మియా భారత్ ఫౌండేషన్





**అమరావతి, 20 జులై (ఆంధ్రపత్రిక) :** స్థానిక తాడేపల్లి ప్రముఖ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ (డిబిఎల్)కి చెందిన కార్పొరేట్ బ్రాంచి ఆఫీస్ నుండి విడుదల చేసిన ఒక ప్రగటన లో స్థానిక యువతకు సాధికారత కల్పించే దిశగా కీలకమైన ముందడుగు వేస్తూ , భారతదేశంలోని ప్రముఖ సిమెంట్ కంపెనీ దాల్మియా భారత్ లిమిటెడ్ (డిబిఎల్)కి చెందిన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) విభాగం, దాల్మియా భారత్ ఫౌండేషన్ (డిబిఎఫ్) తమ నూతన నైపుణ్య శిక్షణ బ్యాచ్ని కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం)లో దీక్ష - కడప సెంటర్, జమ్మల మడుగు డివిజన్ వద్ద ప్రారంభించింది. ఈ రీజియన్ నుండి కరూర్ వైశ్యా బ్యాంక్ స్పాన్సర్ చేసిన 25 మంది నూతన ట్రైనీలు ప్రారంభ బ్యాచ్‌లో చేరారు. కోర్సు పూర్తయిన తర్వాత, ట్రైనీలకు ప్లేస్‌మెంట్‌లు అందించబడతాయి. సాంకేతికత మరియు సేవలలో ప్రముఖ ప్రపంచ సరఫరాదారు బాష్ సహకారంతో బ్రిడ్జ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 30 మంది ట్రైనీల కోసం ఈ కేంద్రం ఒక వేడుకను కూడా నిర్వహించింది. ఈ కోర్సు ట్రైనీలకు అవసరమైన నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని అందిస్తుంది, వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తుంది. ప్రాథమిక విద్య మరియు నిర్దిష్ట వృత్తి శిక్షణ మధ్య అంతరాన్ని తగ్గిస్తుంది. శిక్షణ ముగించుకున్న ట్రైనీలకు కోర్సు కంప్లీషన్ సర్టిఫికేట్‌లు మరియు ప్లేస్‌మెంట్‌లను విజయ వంతంగా పొందిన వారికి ఆఫర్ లేఖలను అందించారు. “భారతదేశానికి స్థిరంగా, సుసం పన్నమైన భవిష్యత్తును రూపొందించటానికి నైపుణ్యాభి వృద్ధిలో పెట్టుబడి పెట్టడం చాలా కీలకం” అని డీసీబీఎల్ కడప యూనిట్ హెడ్ శ్రీ ముఖేష్ కుమార్ సిన్హా అన్నారు. “నేటి శక్తివంతమైన జాబ్ మార్కెట్‌లో అభివృద్ధి చెందడానికి అవసరమైన సమగ్ర విద్య మరియు వృత్తి శిక్షణ ద్వారా యువతకు సాధికారత అందించటమే మా లక్ష్యం” అని అన్నారు. ప్రారంభోత్సవ వేడుకకు కడప జిల్లా కెవిబి ప్రొద్దుటూరు శాఖ యొక్క శాఖాధిపతి శ్రీ హెచ్. సునీల్ కుమార్‌బీ ప్రభుత్వ పాలిటెక్నిక్ జమ్ములమడుగు, ప్రిన్సిపాల్ శ్రీ కె. సురేంద్రనాథ్ రెడ్డిబీ బాష్ లిమిటెడ్ వద్ద ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీ కలీమ్, డీసీబీఎల్ కడప యూనిట్ హెడ్ శ్రీ ముఖేష్ కుమార్ సిన్హా మరియు డీసీబీఎల్ కడప ప్లాంట్ హెచ్ ఆర్ హెడ్ ఉమేష్ కోల్హట్కర్ తో సహా గౌరవనీయులైన ప్రముఖులు పాల్గొన్నారు. జూన్ 2023లో స్థాపించబడిన దీక్ష-కడప యువతకు నైపుణ్య శిక్షణ మరియు ఉపాధిని మూడు ముఖ్యమైన విభాగాలలో అందిస్తుంది: IT ఎనేబుల్డ్ సర్వీసెస్‌లో కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (CRM), హెల్త్ కేర్‌లో జనరల్ డ్యూటీ అసిస్టెంట్ (GDA), మరియు కన్స్ట్రక్షన్‌లో అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్ (AE). ఈ కేంద్రం ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (APSSDC) సహకారంతో పనిచేస్తుంది.

కరూర్ వైశ్యా బ్యాంక్ (KVB) ప్రతి ట్రేడ్‌లో ఒక బ్యాచ్‌ను స్పాన్సర్ చేస్తుంది, ఒక్కో బ్యాచ్‌కు 25 మంది ట్రైనీలు వుంటారు.దీక్ష (దాల్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్ హార్నెసింగ్) భారతదేశం అంతటా 20 కేంద్రాలను నిర్వహిస్తోంది మరియు ఇప్పటి వరకు 16000 మంది యువతకు శిక్షణ ఇచ్చింది.

# 'విరాజ్ రాయల్ పోల్కీ జ్యువెలరీ షోను ఆవిష్కరించిన మలబార్ గోల్డ్



**విజయవాడ, జూలై 20, (ఆంధ్రపత్రిక):** ప్రముఖ బంగారు మరియు వజ్రాభరణాల రిటైలర్ మలబార్ గోల్డ్ డైమండ్స్, తమ విజయవాడ షోరూములో 2024 జూలై 20 నుండి జూలై 28 వరకు 'విరాజ్ రాయల్ పోల్కీ జువెలరీ షోను డాక్టర్ శ్వేత,మధు,బి.సంధ్య ,మలబార్ వినియోగదారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా మలబార్ షోరూంను సందర్శించి నగలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఆనంతరం మలబార్ షోరూం మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఖాసిం మాట్లాడుతూ మనాణ్యమైన నగలు ఇక్కడ లభిస్తున్నట్లు తెలిపారు.సున్నితమైన పోల్కీతో పొదిగిన వజ్రాభరణాల సేకరణలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంటాయన్నారు.రాయల్ డిజైన్లతో కూడిన ఈ అసాధారణ ప్రదర్శనలో స్టోన్ విలువలో 25% వరకు రాయితీ లభిస్తుందని తెలిపారు.ఆభరణాల ప్రేమికులను అనుభవజ్ఞులను ఒకే రీతిగా ఆకర్షించడానికి 'విరాజ్ రాయల్ పోల్కీ జ్యువెలరీ షో సిద్ధంగా ఉందన్నారు, రాజసం ఉట్టిపడే సున్నితమైన ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఈ షో ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. వినియోగదారుల యొక్క విభిన్న ప్రాధాన్యతలను, వివిధ సందర్భాలను దృష్టిలో ఉంచుకోవడమే కాకుండా అందరి బడ్జెట్లకు అనుగుణంగా, అద్భుతంగా రూపొందించిన రీగల్ డిజైన్లు ఈ షోలో ప్రదర్శిస్తారని తెలిపారు. అలనాటి మహారాణిలు ధరించిన మరియు కాలాలకు అతీతంగా నిలిచిపోయే ఆభరణాల నుండి ప్రేరణ పొంది, శతాబ్దాల నాటి సంప్రదాయాలను సమకాలీన ఆభరణాల డిజైన్లతో సమ్మిళితం చేసి తీర్చిదిద్దిన కళాకృతులు అందరి మనసులు దోచుకుంటాయన్నారు.ఐ.జి ఐ ధృవీకరిం చిన ఈ పోల్కీ ఆభరణాలు, 11 మలబార్ వాగ్దానాల హామీతో లభిస్తున్నాయి. ఈ హామీలో భాగంగా రాళ్ల బరువు, నికర బరువు ఆభరణాల రాళ్ళ విలువను సూచించే పారదర్శక ధరల పట్టిక, ఆభరణా లకు జీవితకాల నిర్వహణ, పాత నగలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారంపై 100 శాతం విలువ, హెచ్యూఐడి ధృవీకరణతో బంగారం, గ్లోబల్ స్టాండర్డ్స్ నాణ్యత తనిఖీని నిర్ధారించే 28-పాయింట్ల చెక్, ఐ.జి.ఐ మరియు జి.ఐ.ఎ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంట్, ఆభరణాలకు ఉచిత బీమా అందిస్తుని తెలిపారు.

# ఐక్య పోరాటాలతోనే రైతుల సమస్యలకు పరిష్కారం

## ఎన్టీఆర్ జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి డివి కృష్ణ



**ఎ.కొండూరు జూలై 20 (ఆంధ్రపత్రిక) :** రైతులు ఐక్యంగా పోరాడుతూనే తమ సమస్యలు పరిష్కారం చేసుకోగలుగుతారని రైతులకు అండగా సిపిఎం పార్టీ వెన్నంటి ఉంటుందని సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి కృష్ణ అన్నారు. శనివారం ఎ.కొండూరులోని సుందరయ్య భవన్ లోమండల రైతు సంఘం కార్యదర్శి ఆళ్ళ అమ్మిరెడ్డి అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతుల,కౌలు రైతుల సమస్యలపై సిపిఎం పార్టీ అనేక రకాల పోరాటాలు నిర్వహించిందన్నారు. ఎ.కొండూరు మండలానికిచెందిన కొండూరు,పాత కొండూరు, కొండూరు తండా గ్రామాలకు చెందిన రైతులు2021 సంవత్సరంలో వారు పండించిన ధాన్యాన్ని ఎ.కొండూరు మార్కెట్ యార్డ్ ద్వారా అమ్మకం జరిగిందని, ఆ ధాన్యానికి సంబంధించి13 మంది రైతులకు,రావలసిన10 లక్షల 87 వేల రూపాయలు పెండింగ్ లో పడి సంవత్సరాలు గడుస్తున్నా రైతులకు సొమ్ములు రాకపోవడంతో సిపిఎం పార్టీ, రైతు సంఘం, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో రైతులు పలుమార్లు ధర్నాలు, పోరాటాలు నిర్వహించారని ఆయన అన్నారు. సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా రైతులకు రావలసిన ధాన్యం డబ్బులు మొత్తం 10 లక్షల 87 వేల రూపాయలు రైతుల ఖాతాల్లో సంబంధిత అధికారులు జమ చేశారన్నారు.అలానే గతంలో ఎ.కొండూరు మండలంలో నకిలీ మిర్చి విత్తనాల వల్ల మిర్చి సాగు చేసి నష్టపో యిన రైతుల తరపున సిపిఎం పార్టీ పోరాడి వారికి నష్టపరిహారం ఇప్పించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేగాక సిపిఎం పార్టీ గంపలగూడెం మండలం పెనుగొలను గ్రామంలో కల్తీ మిర్చి నారు వల్ల లక్షలాది రూపా యలు నష్టపోయిన రైతాంగానికి 18 నెలలు ఆందోళనలు, పోరా టాలు నిర్వహించి రైతులకు నష్టపరిహారం ఇప్పించటం జరిగింద న్నారు. మూడు సంవత్సరాల క్రితం నల్ల తామరపురుగు,నల్లి వల్ల మిర్చి రైతులు కోలుకో లేని విధంగా నష్టపోయారని, వారి తరపు న కూడా సిపిఎం పార్టీ అలుపెరగని పోరాటాలు చేసి రైతులకు నష్ట పరిహారం ప్రభుత్వం చే అందించటం జరిగిందన్నారు. ఎ.కొండూరు మండలంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ప్రజలను కాపాడటానికి సిపిఎం పార్టీ పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించి వారికి ప్రభుత్వం నుండి పెన్షన్ మంజూరు అయ్యేలా చేసిందని, అలానే ఎ.కొండూరు మండలం లోని కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలకు తాగునీటి నిమిత్తం కృష్ణా జలాలు సరఫరా అవుతున్నాయి అంటే సిపిఎం పార్టీ నిర్వహించిన ఉద్యమాల ఫలితాలే అన్నారు. అలానే తిరువూరు, ఎ.కొండూరు ప్రభుత్వాసుపత్రులలో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటుకు సిపిఎం పార్టీ రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. జిల్లాలో రైతుల, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో సిపిఎం పార్టీ ముందుండి నడిపిస్తుందని ఆయన చెప్పారు. సిపిఎం పార్టీ, రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాటాలు నిర్వహించి ధాన్యం సొమ్ములు సాధించుకున్న రైతులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, నాయకులు పానెం ఆనందరావు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రామకృష్ణారెడ్డి, రైతు సంఘం నాయకులు రావుల రామకృష్ణ, రైతులుపి.బద్దు, భరోతు కేవళ, వెంపాటి శ్రీను, వెంకటేశ్వరరావు, ఎస్. కొండలరావు పాల్గొన్నారు.

# కొండ రాళ్ళు విరిగిపడి ఇళ్ళు ధ్వంసం



**విజయవాడ పశ్చిమ, జూలై 20, (ఆంధ్రపత్రిక):** స్థానిక 45 డివిజన్ సొరంగం కొండ ప్రాంతంలో కొండ రాయి విరిగిపడి ఇళ్ళు ధ్వంసం అయ్యాయి. శనివారం ఈ విషయం తెలిసిన వెంటనే 45వ డివిజన్ నాయకులు మైలవరపు కృష్ణ అక్కడికి వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వర్షాలకు కొండ రాళ్లు జారకుండా తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. కొండ రాళ్లు జారిపడి ఇల్లు ధ్వంసమైన గురజాపు సూరమ్మ, గురజాపు లక్ష్మణరావు, గురజాపు లక్ష్మీ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణతోపాటు ఉండబట్ల వెంకటరావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మామిడి దినోత్సవం సదస్సు

**నూజివీడు ,జూలై 20, (ఆంధ్రపత్రిక):** ప్రపంచ మామిడి దినోత్సవం. ఈ సందర్భంగా అమర్ భవన్ సోమవారం సాయంత్రం 3 గం నుండి మామిడి పరిశోధనా స్థానం, నూజివీడులో జరుపుటకు నిర్ణయించ బడింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు సంఘాల నాయకులు పాల్గొంటారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు తెలుసుకునుటకు గౌరవ ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి గారు కూడా ఈ సమావేశంలో పాల్గొనటానికి అంగీకరించి ఉన్నారు. కావున రైతు సోదరులు, వ్యాపారులు, ఎగుమతి దారులు, వినియోగదారులు పాల్గొని మామిడి సాగులో, మార్కెటింగ్లో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తులో తగిన కార్యక్రమం తీసుకొనుటకు సహకరించవలసినదిగా కోరుతున్నాము.

# మెరుగైన మంచినీటి సౌకర్యం, పారిశుధ్యమునకు కృషి చేస్తా



**ఆగిరిపల్లి, జూలై 20 ( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండల పరిధిలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య అధికారిగా రెంటాల పవన్ కుమార్ నూతనంగా నిమతలయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ ఆగిరిపల్లి మండలానికి మంచి నీటి సరఫరా, పారిశుధ్య (ఆర్ డబ్ల్యు ఎస్ అండ్ ఎస్) అధికారిగా (ఏ డబ్ల్యు ఈ) నియమితులైనానని, , మండలంలో మెరుగైన మంచినీటి సరఫరా, పారిశుధ్యమునకు కృషి చేస్తానని, జల జీవన్ మిషన్ ఫండ్స్ తో మండలంలో కొన్ని వాటర్ ట్యాంకులు నిర్మాణ దశలో ఉన్నాయని, మరికొన్ని ప్రారంభ దశలో ఉన్నాయని ఇవన్నీ త్వరగా నిర్మించి వాటర్ పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికి మంచి నీటి సరఫరా ఏర్పాటు చేయటకు ఉన్నతాధికారుల సలహాలతో కృషి చేస్తానని, మండలంలోని గ్రామాలలో ఉన్న సమస్యలను ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకొని వెళ్లి ఫండ్స్ సాంక్షన్ అయ్యేలా చూసి మండలాభివృద్ధికి కృషి చేస్తానని, మండల వ్యాప్తంగా ఏ గ్రామం వరకైనా మంచినీటి సరఫరా, పారిశుధ్యం పై ఏమైనా ఇబ్బంది వస్తే మా దృష్టికి తీసుకువస్తే తప్పక పరిష్కరిస్తానని తెలిపారు.

# నీట మునిగిన వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**ఆగిరిపల్లి, జూలై 20 ( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం లో అల్ప పీడన ప్రభావంతో గత నాలుగు రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా సగ్గూరు, కృష్ణవరం తదితర గ్రామాలలో పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు ఇచ్చారు.

# తిరువూరు పట్టణ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పని చేద్దాం

## తిరువూరు నగర పంచాయతీ సమావేశంలో మాట్లాడుతున్న కొలికపూడి శ్రీనివాసరావు



**తిరువూరు జూలై 20( ఆంధ్రపత్రిక):** ఛైర్పర్సన్ గత్తం కస్తూరి భాయి అధ్యక్షతన శనివారం జరిగిన నగర పంచాయతీ సమావేశం.ఎక్స్ ఆఫీషియో సభ్యునిగా సమావేశం లో ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూతిరువూరు పట్టణ అభివృద్ధి మనందరి ధ్యేయం కావాలి.ఇక్కడ రాజకీయాలు వద్దు.అభివృద్ధి ఎజండాగాపార్టీలకు అతీతంగా సమిష్టిగా పనిచేద్దాం అన్నారు.ప్రణాళిక బద్ధంగా పనిచేసి ప్రజల మన్ననలు పొందటం ప్రజా ప్రతినిధులుగా మనందరి భాద్యత.తిరువూరు పట్టణంలో సమస్యలు స్వయంగా తెలుసుకునేందుకు ఎన్నికలు ముందు సైకిల్ పై తిరిగా. ఎన్నికలు అయ్యాక ఫలితాలు రాకముం ఓదు తిరిగా ఎమ్మెల్యే అయ్యాక ఇప్పుడు తిరుగుతున్నా సమస్యలపై స్పందిస్తూ సాధ్యం అయిన మేర పరిష్కరిస్తున్నాను. పార్టీ ఏదైనా వాస్తవాలు మాట్లాడు కోవాలి తప్పించి జండాలు పేరుతో విమర్శలు చేసుకోవటం కాకుండా అభివృద్ధి ఎజండాగా ముందుకు సాగుదాం అన్నారు.డ్రైనేజి, రహదారులు, విద్యుత్, మంచి నీరు, పారిశుధ్యం, బోర్ మరమ్మతులు, రహదారి ఆక్రమణలు, పబ్లిక్ టాయ్ లెట్స్ ట్రాఫిక్ తదితర సమస్యలు సభ్యులు తన ద్రుష్టికి తీసుకు వచ్చారు.రోడ్డు గుంతలు ముందే గమనించి కనీసం ప్యాచ్ వర్క్ చేయకుంటే వర్షం వస్తే ఆ గుంతల్లో మురుగు నీరు నిల్వ ఉంటుంది తద్వారా దోమలు వ్యాప్తి చెందుతాయి వాటి వల్ల వ్యాధులు ప్రభలి జనం రోగాల బారిన పడతారు.దీంతో సమస్య తీవ్రత పెరిగి ప్రజా ప్రతినిధులు, అధికారులను జనం చేత చివాట్లు తినే పరిస్థితి వస్తుంది. కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో తిరువూరు పట్టణ, నియోజకవర్గంను అభివృద్ధి పరిచే కార్యాచరణ ప్రణాళిక లో భాగం గా మున్సిపాలిటీ లోని 20 మంది కౌన్సిలర్లు, సర్పంచ్ లు, ఎంపిటిసి, జెడ్పిటిసిలు అందరం కలిం రెండు బస్సుల్లో మన ఊరు తిరువూరు పేరుతో ముఖ్య మంత్రి చంద్రబాబు, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి నారాయణ,వివిధ శాఖల మంత్రి వర్యులనుకలిసి నిధులు మంజూరుకు కృషి చేద్దాం.తిరువూరు పట్టణం లో మూడున్నర ఏళ్లుగా పరిష్కారం కాని అనేక సమస్యలను అధికార వైసిపి, ప్రతి పక్ష టిడిపి సభ్యులు తన దృష్టికి తీసుకు రావటం మంచి శుభపరిణామం అన్నారు.మధిర రోడ్డులో డ్రైనేజిసౌకర్యం లేక 4వ. వార్డు. ల ప్రజానీకం వర్షం వస్తే ఇళ్ల ల్లోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడేవారు.ఆ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించటం జరిగిందన్నారు.భవిష్యత్ లో మధిర రోడ్డు ప్రధాన రోడ్డు గా అవతరించ నుంది.ఎటు వైపు ఊరు పెరుగుతుందో అటు వైపు మౌలిక సదుపాయాల కల్పన జరగాలి. తద్వారా ఆ ఏరియా అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంటుంది. ఆ విధంగా భవిష్యత్ లో మధిర రోడ్డుకు మహర్దశ రానుంది అని పేర్కొన్నారు.ఆగష్టు 15నుండి మన వార్డు - మన భాద్యత కార్యక్రమం నిర్వహిద్దమన్నారు.వార్డులోని ప్రతి సమస్యను పరిశీలించి తన దృష్టికి తీసుకురమ్మన్నారు. ప్రతి సమస్యను తనతో పాటు, అధికారుల ద్రుష్టికి తీసుకు వచ్చే ఏర్పాటు సత్వరం చేయాలన్నారు.ఈ సమావేశం లో మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ లు వెలుగోటి విజయలక్ష్మి, గుమ్మ వెంకటేశ్వరి, కౌన్సిలర్లు,మున్సిపల్ కమిషనర్ లోవరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# టిడిపి అధ్యక్షులు పల్లాను కలిసిన బేగ్



**విజయవాడ పశ్చిమ, జూలై 20, (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో గాజువాక ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసి తాజా రాజకీయ పరిణామాల పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ చర్చించారు. పల్లా శ్రీనివాసరావు ను శాలువాతో సత్కరించారు. రాష్ట్ర ప్రజలలో ఎన్డీఏ ప్రభుత్వం పట్ల చక్కటి ఆదరాభిమానాలు కనబడుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

# నేలకొరిగిన వృక్షం



**ఆగిరిపల్లి, జూలై 20 ( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలంలో తుఫాను ప్రభావంతో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల భూమి నాని గత రాత్రి గాలి వాన ప్రభా వంతో ఈ రోజు ఉదయం విజయవాడ టు నూజివీడు మేన్ రహదారి నెక్కలం గొల్లగూడెం కుశలవ కంపెనీ దగ్గర్లో 30 సంవత్సరాల పైబడిన చెట్లు నేల మీద పడదంతో ట్రాఫిక్కుకు అంతరా యం కలిగింది. తక్షణం కంపెనీ సిబ్బంది మరియు నెక్కలం గొల్లగూడెం సబ్ స్టేషన్ సిబ్బంది సహకారంతోఆ రోడ్డుకు అడ్డంగా పడిన వాటిని గంట వ్యవధిలో తొలగించి ట్రాఫిక్ ని క్లియర్ చేయడం జరిగింది.

# డాక్టర్ కొల్లూరి చిన్నాకు మరో అరుదైన గౌరవం..

## ఏపీజే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవారత్న అవార్డుకు ఎంపిక



**పెడన,జూలై 20( ఆంధ్రపత్రిక):** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రము ఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవ స్థాపకులు, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి సత్య నారాయణ (చిన్నా) కు మరొక అరుదైన గౌరవం లభిం చింది.భారత దేశ మాజీ రాష్ట్రపతి ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవ రత్న అవార్డుకు ఎంపిక. డా. కొల్లూరి చిన్నా నాలుగు దశా బ్దాలుగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజల కు అందించిన నిస్వార్థ సేవ లను గుర్తించిన విశాఖపట్నం కి చెందిన ప్రతిభ క్రీడ అండ్ సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ అవార్డ్స్ సెలెక్ట్ కమిటీ వారు ఈ అవార్డుకు ఎంపీ చేశారు. ఆగస్టు 11న విశాఖ జిల్లా పౌర గ్రంథాలయంలో 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహి స్తున్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమ ంలో డా. కొల్లూరి చిన్నా ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవ రత్న అవార్డ్డను అందుకోనున్నారు.

ఈ సందర్భంగా కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన మండల ఆర్యవైశ్య సంఘం, పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్య వైశ్య యువజన సంఘం, వాసవి క్లబ్, వాసవి సేవాదళ్, పట్టణ శ్రీ వాసవి మహిళా మండలి ప్రతిని ధులు, పుర ప్రము ఖులు ఏ పీ జే అబ్దుల్ కలాం ప్రతిభ జాతీయ సేవ రత్న అవార్డు గ్రహీత డా. కొల్లూరి చిన్నాను ప్రత్యేకంగా అభినందించారు.

# ఎడతెరిపి లేని వర్షానికి మట్టి గోడ కూలి మహిళ దుర్మరణం



**బంటుమిల్లి,జూలై 20, (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం, మల్లంపూడి గ్రామానికి చెందిన కర్రీ దానమ్మ, వయస్సు 69 సం. లు అను ఆమెకు ఎనిమిది మంది సంతానం కాగా అందరికీ వివాహములు అయ్యి ఎవరికి వారు జీవిస్తున్నట్లు. కర్రీ దానమ్మ ఒక్కరే తన ఇంటిలో నివాసం ఉంటున్నారు. ది. 19.07.2024 వ తేదీన రాత్రి తన ఇంటిలో నిద్రపోవుచుండగా ఇటీవల కురిసిన వర్షాలకు రాత్రి సమయం లో మట్టిగోడ కూలి కర్రీ దానమ్మ పై పడుటవలన ఆమె చనిపోయినట్లు. ఆమె కుమారుడు కర్రీ వేంకటేశ్వర రావు ఇచ్చిన ఫిర్యాదు పై బంటుమిల్లి ఎస్ఐ జి . వాసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# రైతులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్...



**కృత్తివెన్ను ,జూలై 20 ( ఆంధ్రపత్రిక):** పెడన నియోజకవర్గం కృతివెన్ను మండలం కృత్తివెన్ను గ్రామం కోమాళ్ళపూడి శ్రీ కృష్ణా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంగం లిమిటెడ్ నందు సెంట్రల్ గవర్నమెంట్ నిధుల నుండి స్వల్పకాలిక రుణాలు రైత్తులకు గానూ, 3% రిబెటు -ఇంట్రెస్ట్ వచ్చినందున్న వచ్చిన మొత్తాని చెక్కుల రూపంలో రైతులకు పంపిణి కార్యక్రమంలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గున్నారు.

# నాయకుడిగా కాదు నన్ను...
# సేవకుడిగా చూడండి

**సమన్వయంతో పని చేద్దాం అభివృద్ధి సాధిద్దాం**
**మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల**
**సమావేశానికి ప్రత్యేక అధికారి సాయిబాబు హాజరు**









**కోరుకొండ, జూలై 20 (ఆంధ్రప్రత్రిక) :** తనను నాయకుడిగా కాకుండా సేవకుడిగా చూడాలని, నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి జరిగేలా చేద్దామని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం ఎంపీపీ వుల్లి సూర్యకుమారి బుజ్జిబాబు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశానికి రాజానగరం నియోజకవర్గ ప్రత్యేక అధికారి, రూడా కార్యదర్శి సాయిబాబు హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ, ప్రత్యేక అధికారి సాయిబాబు వివిధ శాఖల అధికారులతో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రగతిపై సమీక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టాలన్న ఆలోచన తనకు లేదని, మనుషులను మార్చి కాకుండా, వారి మనసులు మార్చి అభివృద్ధి కార్యక్రమాలు చేయించుకుంటానని అధికార యంత్రాంగాన్ని ఉద్దేశించి అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఇక నుండి సాగునీటి కాలువలు పూడికలు తొలగించి రైతాంగానికి మేలు జరిగే విధంగా పనులు చేపట్టాలని సూచించారు.

చెరువులు పూడికలు తీయడం ద్వారా తవ్విన మట్టి చెరువులోకే వెళుతుందన్నారు. సాగునీటి కాలువలు పూడికలు తీయకపోవడం వల్ల 32 కోట్ల రూపాయలతో ఆ పనులు చేయడానికి ప్రతిపాదన చేయాల్సి వచ్చిందన్నారు. అదే విధంగా రైతుల పొలాలకు దారులు ఏర్పాటు చేయాలని సూచించారు. 12 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనితీరు పట్ల ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామ సచివాలయాల్లో కొంతమంది సిబ్బంది వాట్సాప్, ఫేస్బుక్ లు చూసుకుంటూ కాలం గడుపుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. డ్వాక్రా సంఘాల నిర్వహణలో అవినీతి అక్రమాలు జరగకుండా చూడాలని సూచించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి సాయిబాబు వివిధ శాఖల అధికారులను రివ్యూ చేస్తూ, సచివాలయ ఉద్యోగులు మూమెంట్ రిజిస్టర్ కచ్చితంగా పాటిం చాలని, విధులకు గైర్హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు అందుకు సంబంధించి మోనటరింగ్ చేసుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలకు రుణాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం ఎక్కువగా బిజినెస్ ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. బ్యాంకుకు డ్వాక్రా సంఘాల రుణాల రికవరీలో సిబ్బంది చేతివాటం లేకుండా చూడాలని సూచించారు. గ్రామాలలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల పట్ల ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలన్నారు. వలసల నివారణకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని తెలియజేశారు. ఎక్కువ పనులు జరిగితే మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని, తద్వారా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఎమ్మెల్యే బలరామకృష్ణ ప్రత్యేక అధికారి సాయిబాబు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో వ్యవసాయ, రెవిన్యూ, గృహ నిర్మాణం, ఎస్ ఈ బి, ఐసిడిఎస్, హార్టికల్చర్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్య, పశుసంవర్ధక తదితర శాఖల అధికారులతో సమగ్రంగా సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు నక్క రాంబాబు, కర్రి లక్ష్మీ సరోజా వీరగణేష్, జాజుల రాము, మద్దాల పెద్ద అమ్మాజీ రమణ, ఎంపీటీసీలు పీతా శ్రీనుబాబు, రొంగల లక్ష్మమ్మ, తదితరులు, పలు ప్రజా సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు. జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, ఎంపీడీవో హేమ సుందర్ రావ్, తాసిల్దార్ రాజ్యలక్ష్మి, వ్యవసాయ శాఖ ఏ డి ఏ బి కే మల్లికార్జునరావు, వైస్ ఎంపీపీ బొరుసు నాగమణి బద్రి, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే బత్తులకు మండల పరిషత్ ఘనస్వాగతం :** మండల పరిషత్ సమావేశానికి ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత తొలి సారిగా వచ్చిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకు మండల ప్రజా పరిషత్ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే, ఎంపీపీ చేతుల మీదుగా మొక్కలు నాటారు.

# వైద్యాధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**కొయ్యలగూడెం, జూలై20(ఆంధ్రప్రత్రిక):**కొయ్యలగూడెం పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ఈ సందర్భ ంగా బీపీ చెక్అప్ చేసుకున్న ఆయన పిహెచ్సి వైద్యాధికారుల నిర్లక్ష్య వైఖరి ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు ఆగ్రహానికి కారణమయ్యింది. శని వారం సాయంత్రం పీహెచ్సీని ఆకస్మిక తనిఖీ చేసిన నేపథ్యంలో స్వయ ంగా ఎమ్మెల్యే రోగ నిర్ధారణకు సంబంధించిన పరికరాలను పరీక్షిం చడం జరిగింది.ఇదే సమయంలో ఎమ్మెల్యేకి బీపీ చెక్అప్ చేయడానికి అందుకు సంబంధించిన మిషన్ వైద్యాధికారులు ఆన్ చేయగా అది పని చేయకపోవడం ఎమ్మెల్యే అసంతృప్తికి కారణం అయ్యింది. దానిని పని చేయించడానికి వైద్యాధికారులు అవస్థలు పడినప్పటికీ ఎంతసేపటికి ఉపయోగం లోకి రాకపోవడంతో ఇటువంటి పరికరాలతో రోగులకు ఏమి సేవలందిస్తారంటూ ఎమ్మెల్యే సంబంధి, త అధికారులను నిలదీశారు నాలుగు రోజుల్లో మళ్ళీ విజిట్ చేస్తాను అని ఆ సమయానికి అన్ని పరికరాలు పనిచేసే రీతిలో అందుబాటులో ఉండాలని వైద్యాధికారులను హెచ్చరించారు.

# అధిక వర్షాలకు కూలిన వర్జీనియా బేరన్



**కొయ్యలగూడెం, జూలై 20(ఆంధ్రప్రత్రిక):** కొయ్యలగూడెం మండలం వేదాంతపురం గ్రామంలో కూలిపోయిన వర్జినియ పొగాకు బేరన్ తూఫాన్ప్ర భావంతో ఏర్పడిన అధిక వర్షాలకు వేదాంతపురం గ్రామంలోని ఓ రైతుకు చెందిన వర్జినియా పొగాకు బేరన్ నేల కూలింది.రైతు దండాబత్తుల సత్యనారాయణకు చెందిన బేరన్ కూలిపోవడంతో అతనికి ఆర్థిక నష్టం సంభవించింది. బేరన్ క్యురింగ్ పూర్తి చేసుకోవడంతో ఆ సమయంలో ఎవరూ లేకపోవడం జరిగిందని రైతు తెలిపాడు.అయితే కూలిన సమయంలో వ్యవసాయ సామాగ్రి, రేషన్ క్యూరింగ్ సామాగ్రి అందులోనే ఉన్నాయని వాటికి నష్టం కలిగిందని రైతు వాపోయాడు.బోర్డు అధికారులు తనకు న్యాయం చేయాలని రైతు వేడుకుంటున్నాడు.

# క్వారీల మధ్య పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ



**రౌతులపూడి,జూలై 20(ఆంధ్రప్రత్రిక):**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం ములగపూడి గ్రామం పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ. ములగపూడి గ్రామం సర్వే నెంబరు (1/ పి )వద్ద మైనింగ్ శ్రీను కన్స్ట్రక్షన్ వారు (ఆర్. సర్వేనెంబర్. 1/ పి )వద్ద నున్న 5.87 హెక్టార్లు ప్రతిపాదిత మెటల్ మైనింగ్ లీజు ప్రజా సేకరణ కొరకు డిప్యూటీ కలెక్టర్ సమక్షంలో రసాభాసగా కొనసాగింది. ఈ ప్రాజెక్టు విలువ 85 లక్షలు కాగా ఉత్పత్తి సామర్థ్యం రోడ్డు మెటల్ ప్రతిపాదిత వ్యాపారం విలువ 3, 00,000%ఎ% రూపాయలుగా దీనిపై ప్రజా సేకరణ జరగవలసి ఉంది.అయితే ప్రజా సేకరణ గ్రామంలో కాకుండా మెటల్ సేకరణ చుట్టూ కొండల ప్రాంతాల మధ్య నిర్వహించడం పై స్థానికులు మండిపడ్డారు.అంతేకాకుండా సభకు గ్రామ ప్రజలు కాకుండా అక్కడ ఉన్నటువంటి లేబర్ తో ప్రజా సేకరణ తొలిత ప్రయత్నం చేశారు. అంతే కాకుండా మీడియాకు ఎటువంటి సమాచారం లేకుండా సభను ఏర్పాటు చేశారు. అయితే కనీసం ఈ సమాచారం స్థానిక తాసిల్దార్ గాని ఎటువంటి సమాచారం అందలేదని మేము కాకినాడ కలెక్టర్ ఆఫీస్ లో మీటింగ్ ఉంది వెళ్తున్నాను అన్నారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతున్నట్లు కనీసం మండల అభివృద్ధి అధికారికి గాని కనీసం గ్రామ సర్పంచుకు గాని ఎంపీటీసీలకు గాని గ్రామ ప్రజలకు గాని వీఆర్వో గాని ఎవరికి ఎటువంటి సమాచారం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు బహుజన కూటమి న్యాయవాది పిల్లి బలరాం మాట్లాడుతూ ఈ ప్రజా సేకరణ కార్యక్రమము ఇటు ప్రజలకు కానీ పరిసర రైతంగానికి కానీ మంచి జరిగేటట్టు లేదని ఇటీవల కొన్ని మైనింగ్లు పెద్ద పెద్ద కంపెనీలకు ఇవ్వడంతో వారు ఇప్పటి వరకే ములగపూడి పంచాయతీకి అలాగే గ్రామానికి ఎటువంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయలేదని అంతేకాకుండా ప్రజలతో మమేకం కాకుండా వారి ఇష్టాను రాజ్యంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారని ప్రజలకు ఎటువంటి మౌలిక సదుపాయాలు లేని కంపెనీలకు లీజులు అంట గట్టడం ఎంతవరకు సమంజసం అని అన్నారు . అదేవిధంగా అధికారులు తక్షణమే తగు చర్యలు తీసుకోకపోతే బోనులో నిలబెట్టకు తప్పదు అని న్యాయవాది అన్నారు.అంతేకాకుండా ఈ యొక్క ప్రజా అభిప్రాయ సేకరణ గ్రామంలో నిర్వహించకుండా కొండల మధ్యలో నిర్వహించడం ఏమిటని వాపోయారు. అంతేకాకుండా ఈ సర్వే నెంబర్ పై ఇంతకు ముందు వేరే ఆయన లీజు తీసుకుని కోర్టులో కేసు నడుస్తుండగా ప్రత్యేకమైన జీవో తీసుకొచ్చి ఈ యొక్క లీజును జిగి రెడ్డి శ్రీను కుమారుడు మణికంఠకు ఈ లీజును ఎలాగా ఇస్తున్నారని అని ప్రశ్నించారు .అధికారులు గాని గ్రామస్తులు గాని లేకుండా ఈ సభను ఎలా నిర్వహిస్తారని కొద్దిమంది గ్రామస్తులు ఆందోళనకు దిగారు .దీనితో అధికారులు కొంతమంది వాంగ్మూలం తీసుకొని సభను ఎప్పుడు ఏర్పాటు చేయాలో నిర్ణయిస్తావని తెలియజేశారు.

# విశేషంగా తరలివస్తున్న అశేష జనవాహిని
# భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశాం

**ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి**





**విశాఖపట్నం, జూలై 20 (ఆంధ్రప్రత్రిక):** ఆషాడ పౌర్ణమి ముందు రోజు నిర్వహించే సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం గిరి ప్రదక్షిణకు అశేష జనవాహిని విచ్చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.శ్రీనివాసమూర్తి తెలిపారు. శనివారం ఉదయం 05.00గం.ల నుంచే విశేషంగా భక్తులు హాజరై, గిరి ప్రదక్షిణలో పాల్గొంటున్నట్లు చెప్పారు. 32 కి.మీ మేర గిరి ప్రదక్షిణ ఉంటుందని, ఈ మార్గంలో అన్ని రకాల స్టాళ్ళతో పాటు వైద్య శిబిరాలు, 130కి పైగా తాగునీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాయంత్రం 04.00గం.లకు తొలిపావంచా వద్ద భక్తులు కొబ్బరికాయలు కొట్టి గిరి ప్రదక్షిణ చేయనున్న సందర్భంగా కొబ్బరి కాయలు కొట్టేందుకు వీలుగా గడ్డర్స్ ను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే కొందరు భక్తులు స్వా మిని దర్శించుకోవడం ప్రారంభించారని, కొండపైకి వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సులను కూడా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. మధ్యా హ్నం 02.30గం.ల వరకు స్వామి దర్శనం ఉంటుందని, అర గంట విరామం తదుపరి రాత్రి 7గం.ల వరకు దర్శనాలు ఉంటా యన్నారు. అలాగే రాత్రి 08.30గం.ల నుంచి 10.00గం.ల వర కు స్వామి దర్శనం కొనసాగుతుందన్నారు. సాయంత్రం 04. 00 గం.లకు స్వామి పుష్పరథం ప్రారంభం అవుతుందని, దానికి కూడా అధికారులు తగు ఏర్పాట్లు చేశారన్నారు. అన్ని శాఖల అధిపతుల సమన్వయంతో గిరి ప్రదక్షిణకు వచ్చే భక్తులకి ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు ఈవో వివరించారు.

**భక్తుల హర్షధ్వానాలతో కదిలిన పుష్పరథం కనుల పండుగల జరిగిన గిరి ప్రదక్షిణ:** సింహాచలం గిరి ప్రదక్షిణ సందర్భంగా తొలిపావంచా వద్ద ఏర్పాటుచేసిన శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి పుష్పరథం భక్తుల హర్షధ్వానాల మధ్య అంగరంగ వైభవంగా కదిలింది. మాజీ కేంద్ర మంత్రి, ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు శనివారం సాయంత్రం 04.15గం. లకు జెండా ఊపి రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. శ్రీనివాసమూర్తి,స్థానిక కార్పొరేటర్ పీ.వి. నర్సింహం, ఆలయ స్థానాచార్యులు డా. టి.పి.రాజగోపాలాచార్యులు భాగస్వాములయ్యారు. తొలుత ఆలయ స్థానాచార్యులు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పరథాన్ని ప్రారంభించారు.ఆషాడ పౌర్ణమి ముందు రోజు గిరిప్రదక్షణను దేవస్థానం నిర్వహించడంతో శనివారం తెల్లవారు జాము నుంచే వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా రాష్ట్రం నుంచి భక్తులు తండోపతండాలుగా వచ్చి సింహాద్రి అప్పన్నకు నమస్కరించి గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విశిష్టతను సంతరించుకున్న గిరి ప్రదక్షిణకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చారు. గిరి ప్రదక్షిణ సుమారు 32 కి.మీ మేర కొనసాగగా, సింహాచలం నుంచి బీఆర్టీఎస్ రోడ్డు మీదుగా హనుమంతవాక జంక్షన్, తెన్నేటి పార్కు, ఎంవీపీ డబుల్ రోడ్డు, సీతమ్మధార, మాధవ ధార,ఎన్ఏడీ, గోపాలపట్నం, బుచ్చిరాజు పాలెం, ప్రహ్లాదపురం మీదుగా భక్తులు తిరిగి సింహాచలం కు భక్తులు చేరుకోనున్నారు. గిరిప్రదక్షిణతో సింహగిరి సమీపం లోని అడివివరం గ్రామంలో భక్తుల సందడి నెలకొంది. విశాఖ వాసులతో పాటు చుట్టు పక్కల జిల్లాలు,ఒడిషా నుంచి కూడా భక్తులు అధిక సంఖ్య లో గిరి ప్రదక్షిణలో పాల్గొనడటంతో సింహగిరులు గోవింద నామస్మరణతో మారుమ్రోగింది.

**అప్పుఘర్ స్నాన ఘట్టం వద్ద పరిస్థితిని సమీక్షించిన జిల్లా కలెక్టర్**

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గిరి ప్రదక్షిణలో భాగంగా భక్తుల సౌకర్యార్థం అప్పుఘర్ వద్ద ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాన్ని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. శనివారం అక్కడకు వెళ్లిన ఆయన అక్కడ పరిస్థితిని సమీక్షించారు. కాసేపు ఉండి భక్తుల రాకపోకలను గమనించారు. అధిక సంఖ్యలో భక్తులు వస్తుండటంతో ఇన్ గేట్, అవుట్ గేట్ వద్ద భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, భక్తుల రద్దీతో క్యూలైన్ స్ట్రక్ అవ్వకుండా జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. అక్కడ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నఎస్పీ ర్యాంకు అధికారితో కలెక్టర్ కాసేపు మాట్లాడారు. అప్రమత్తంగా ఉండాలని, భక్తుల తోపులాట జరగకుండా చూసుకోవాలని చెప్పారు. వచ్చిన వారిని వచ్చినట్లే వెళ్లి పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

దుస్తులు మార్చుకునే గదుల వద్ద, స్నాన ఘట్టం పరిధిలో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, ప్రక్రియ సజావుగా, సులభంగా జరిగేలా జాగ్రత్త వహించాలని అక్కడున్న అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఎస్ఎంఆర్ కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ప్రొప్రైటర్, ఓనర్ ఆచారి, కన్స్ట్రక్షన్ పార్ట్నర్స్, గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులకు అరటి పండ్లు, జామ పళ్ళు పంపిణీ చేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వద్ద ప్రసాదాలు పంపిణీ చేశారు. 15వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు యడ్లపల్లి కళా ఆధ్వర్యంలో భక్తుల కాళ్లు నొప్పులకు మసాజ్ చేశారు. జనసేన నాయకులు బాదంపాలు టీ కూడా పంపిణీ చేశారు. సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు.సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆధ్వర్యం లో, నాణ్యత ఫుడ్ ప్రోడక్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు.

# స్టేడియంలకు పూర్వ వైభవం



**అనకాపల్లి,జూలై,20(ఆంధ్రప్రత్రిక):** రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం రావుగోపాలరావు కలక్షేత్రంలను అభివృద్ధి చేసి పూర్వవై భవానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కొనతాల రామకృష్ణ అన్నారు. శనివారము అధికారులతో కలిసి స్టేడియంలను. పరిశీలించారు. క్రీడలకు రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం. ఎంతగానో ఉపయోగపడేదని గత ప్రభుత్వం. రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం రావు గోపాల కలెక్షత్రములను. అధికార దర్పాలకు వాడుకున్నారు గాని వాటి బాగోగులు పట్టించుకోలేదన్నారు. కనీసం మైనర్ రిపేర్లు కూడా జరుపలేదన్నారు. అనకాపల్లి క్రీడలకు పెట్టింది పేరని. మరల యధావిధిగా స్టేడియం లను నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రంలో టీడీపీ ఇంఛార్జి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ , తెలుగు దేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వినర్ మల్ల సురేంద్ర, జనసేన పార్టీ నాయకులు వాకాడ బాబు,పీలా గొల్ల బాబు, ఆళ్ల రామచంద్రరావు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గాయత్రి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు



**విశాఖపట్నం, జూలై 20 (ఆంధ్రప్రత్రిక):** శ్రీ వరహాలక్ష్మీ నరసింహ స్వామి గిరిప్రదక్షిణ సందర్భంగా అక్కయ్యపాలెంలో ఉన్న లక్ష్మీ గాయత్రి హాస్పిటల్ అధినేత డాక్టర్ కాంద్రేంగుల వెంకట రామ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచితమెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరంగిరి ప్రదక్షిణ చేసిన భక్తులకునొప్పులు సంబంధించిన ఆయింట్మెంట్లు మరియు అన్ని రకాల మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయడమే కాకుండా ఏమైనా అత్యవసర చికిత్స అందించడానికి ఆక్సిజన్స్, ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉన్నాయనిఅన్నారు. ఈ కార్యక్రమం లోమెడికల్ స్టాప్ కోటి, హాస్పిటల్ ఇన్చార్జి ఈశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీరంగపట్నం వరద ముంపు





**కోరుకొండ, జూలై 20 (ఆంధ్రప్రత్రిక) :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం వరద ముంపునకు గురైంది. ఏజెన్సీ ప్రాంతంలోని కురిసిన భారీ వర్షాలకు బురద కాలువ పొంగి ప్రవహించడంతో, మండలంలోని శ్రీరంగపట్నం గ్రామం లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇందులో భాగంగా కోరుకొండ నుండి రాఘవపురం వెళ్లే శ్రీరంగపట్నం మెయిన్ రోడ్డు వరద నీటిలో మునిగిపోయింది. దీంతో ప్రయాణికులు గ్రామస్తులు తీవ్ర అసౌకర్యం గురయ్యారు. శ్రీరంగపట్నం గ్రామాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు సందర్శించి అక్కడ వరద పరిస్థితిని సమీక్షించి సహాయక చర్యలు చేపట్టారు.

# నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొడ్డుకు తెలగంశెట్టి సత్కారం



**కోరుకొండ, జూలై 20 (ఆంధ్రప్రత్రిక) :** తెలుగుదేశం పార్టీ రాజా నగరం నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరిని ఆ పార్టీ సీనియర్ నాయకుడు తెలగంశెట్టి శ్రీను పార్టీ నాయకులతో కలిసి ఘనంగా సత్కరించారు. రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి ఏడాదికాలం పూర్తయిన సందర్భంగా బూరుగుపూడి వద్ద ఉన్న రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శ్రీను, పలువురు నాయకులు ఘనంగా సత్కరించారు. సౌమ్యుడు, పార్టీ పట్ల విధేయత, క్రమశిక్షణ కలిగిన బొడ్డు వెంకటరమణచౌదరికి ప్రభుత్వపరంగా మరి ంత గుర్తింపు దక్కాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. ఏడాది కాలంలో ఆయన పార్టీ కోసం అందించిన సేవలను పార్టీ నాయకులు గుర్తు చేశారు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్ డి ఏ అభ్యర్థుల విజయానికి ఆయన చిత్తశుద్ధితో పనిచేశారని తెలియ జేశారు.అదేవిధంగా నియోజకవర్గానికి చెందిన పలువురు టీడీపీ నాయకులు బొడ్డు వెంకట రమణ చౌదరిని ఘనంగా సత్కరించారు.

# వరద ఉధృతి ప్రాంతాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన...





**పునరావాస కేంద్రాలను, ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు పర్యవేక్షించిన కలెక్టర్ -ప్రభుత్వాదేశాలు మేరకు నష్టపోయిన రైతాంగానికి ఇన్పుట్ సబ్సిడీ అందించే దిశగా చర్యలు- కలెక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం, జూలై 20 (ఆంధ్రపత్రిక):** జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతా ల్లోని ప్రజలను పునరావాస కేంద్రాలకు ముంపు ప్రాంతంలోని కుటుంబాలను చేర్చే విధంగా అధికారులు అవగాహన కల్పించి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదేశించారు. శనివారం కలెక్టర్ పి ప్రశాంతి ఇటీవలి భారీగా కురిసిన వర్షాలు వలన వరద ప్రభావిత గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ముంపు ప్రాంతాలలో నీటిని తొలగించేందుకు డ్వామా అధ్వర్యంలో మోటార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు సేవలు వినియోగించుకుని, పునరావాస పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పునరావాస కేంద్రాలకు వచ్చే నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి సౌకర్యాలను కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పునరావాస కేంద్రంకు వచ్చిన వారితో కలెక్టర్ మాట్లాడారు. పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాల్లో పక్కాగా శానిటేషన్ అమలు చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం నల్లజర్ల తాహసిల్దార్ కార్యాలయంలో ఎర్ర కాలువ వరద ఉధృతి వలన పంట నష్టాలపై తీసుకోవలసిన ప్రస్తుత ప్రాథమిక అంశాలపై వ్యవసాయ శాఖ, డ్వామా ఇతర అధికారు లతో సమీక్షించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో పంట పొలాలు, లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కావడానికి వర్షాలు కారణం కాదని, ఎర్ర కాలువ నుంచి వొచ్చిన వరద నీరు కారణం అన్నారు. గత మూడు రోజులుగా నీట మునిగిన పంటల ప్రాథమిక అంచనాలకి రావడం జరుగుతోందన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అల్పపీడన ప్రభావంతో జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా ఎర్ర కాలువ వరద ఉధృతి వలన నిడదవోలు, నల్లజర్ల మండలాల్లో కొన్ని గ్రామాలోని పంట పొలాలు ముంపు బారిన పడ్డాయన్నారు. ఈ రెండు మండలాల్లో ప్రాథమిక అంచనా మేరకు సుమారు 10 వేల హెక్టార్లలో వరి పంటకు నష్టం వాటిల్లే ఆకాశము ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలవకుండా ఇంజన్ల తో తోడించే విధంగా డ్వామా అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించామన్నారు. క్రాప్ డామేజ్ కి సంబంధించిన ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి తగు ఆదేశాలు రాగానే ఇన్ఫిట్ సబ్సిడీని రైతులకు అందించే విధంగా తగు చర్యలు చేపడతామన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న పునరావాస కేంద్రాలకు రావాలన్నారు. ప్రస్తుతం వర్షాలు అధికంగా ఉన్నందున ప్రజలకు ఏటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించే విధంగా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు, ముంపునకు గురైయ్యే గృహాలకు చెందిన ప్రజలను కుటుంబాలని తక్షణం పునరావాస కేంద్రానికి తరలించి ఆహారం, తగిన వైద్యం అందజేయాలన్నారు. ఆయా రీ హాబిటేషన్ కేంద్రాల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సెక్రెటరీస్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో సమీక్ష సమావేశంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, డ్వామా పీడీ ఏ.. ముఖ లింగం, డి ఎమ్ అండ్ హెచ్ వో డా కే. వేంకటేశ్వర రావు, తహసీల్దార్ పి. కృష్ణా రావు, మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు పంచాయతి ,సచివాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ‘పే స్కేల్ “ శాశ్వత పరిష్కారం చేయాలని మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి వినతి



**అమరావతి జూలై 20 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ వీ.ఆర్.ఎ”ఎస్ జే.ఏ.సి ఆధ్వర్యంలో గ్రామ రెవెన్యూ సహాయకుల ‘పే స్కేల్ “ని శాశ్వత పరిష్కారం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కి వినతి విజయవాడ బందర్ రోడ్ లోని రాష్ట్ర మంత్రివర్యులు అనగానీ సత్యప్రసాద్ గారి క్యాంపు కార్యాలయంలో కలిసిన వీ.ఆర్.ఏ లు గ్రామ రెవెన్యూ సహాయకులకు శాశ్వత పరిష్కారముగా పే స్కేల్ అమలు చేయాలని వినతి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 27 వేల మంది వీఆర్ఏలకు గాను ప్రస్తుతము 19 వేల మంది వీఆర్ఏలము రెవెన్యూ శాఖలో గ్రామస్థాయిలో విధులు నిర్వహిస్తున్నాము. ప్రస్తుతము ఇస్తున్న 11 వేల రూపాయల వేతనంతో మా కుటుంబాలను పోషించుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము ప్రస్తుత మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు తేదీ 01-06-2018 న రూ. 10500/- లకు పెంచిన వేతనమే తప్ప గత ప్రభుత్వము ఐదు సంవత్సరాల కాలంలో వేతనం పెంపుదల చేయలేదు. 2017 లో ప్రస్తుత మన ముఖ్యమంత్రివర్యులు మా వీఆర్ఏల డి ఏ ను 100 నుంచి 300 రూపాయలకు పెంచగా గత ప్రభుత్వము 300 రూపాయలు డి ఏ ను తొలగించి మా వద్ద నుంచి సుమారు 14 వేల రూపాయలు ప్రతి ఒక్క వీఆర్ఏ నుండి డియర్ రికవరీ చేయడం జరిగింది. గ్రామస్థాయిలో మా వీఆర్ఏలు మన ప్రభుత్వము ఏర్పాటుకు ఎంతో కృషి చేయడం జరిగింది.

కావున మాపై దయవుంచి శాశ్వత పరిష్కారముగా మా వీఆర్ఏలకు పే స్కేలు అమలు చేసి నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించవలెనని తమరిని వేడుకుంటున్నాము అనీ వినతి పత్రంలో పేర్కొని తమరు ముఖ్యమంత్రి ప్రస్తుతం తీసుకెళ్లి మా సమస్యని పూర్తిగా పరిష్కరించాలని కోరుతూ విజ్ఞన పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనకాపల్లి లోవరాజు , రాష్ట్ర కోశాధికారి నంద్యాల నారాయణ, కర్నూలు జిల్లా అధ్యక్షులు సురేష్,నారాయణ శివ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుపై బహిరంగ విమర్శలు.. పోలీసు అధికారుల సంఘం క్షమాపణలు

**టీడీపీ కేంద్ర కార్యాలయంలో వర్ల రామయ్యతో పోలీసు సంఘం ప్రతినిధుల సమావేశం-పైఅధికారుల వల్లే అలా చేయాల్సి వచ్చిందని వివరణ-ఎవరు అధికారంలో ఉంటే వారి విధానాలు అమలు చేస్తామని వ్యాఖ్య**

**అమరావతి జూలై 20 (ఆంధ్రపత్రిక):** గత ప్రభుత్వంలో చంద్రబాబుపై బహిరంగ విమర్శలు చేసిన పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పాలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యను కలిసి క్షమాపణ కోరారు. అప్పట్లో జరిగిన పరిణామాలను మనసులో పెట్టుకోవద్దని బతిమలాడారు.

పై అధికారుల ఒత్తిడి వల్ల అలా అనాల్సి వచ్చిందని అని చెప్పుకొచ్చారు. అనంతరం, ఏపీ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ‘వర్ల రామయ్యను కలిసి పోలీసు బైలాస్‌లో ఉన్న కొన్ని నిబంధనలను తొలగించాలని కోరాం. పోలీసు వ్యవస్థ మనోభావాలు దెబ్బతీసేలా ఎవరైనా మాట్లాడితే దానికి కౌంటర్ ఇవ్వడమే కానీ వ్యక్తిగతంగా ఎవరిపైనా కక్ష లేదు. నాడు చంద్రబాబుపై విమర్శలు చేసినప్పుడూ ఒక పోలీసు అధికారిగా అలా చేయకూడదని నాకు అనిపించింది. గత ప్రభుత్వంలో వైసీపీ నేతలు పోలీసు వ్యవస్థను నిందించినప్పుడు కూడా ఖండించాం. ప్రభుత్వ ఉద్యోగిగా ఎవరు అధికారంలో ఉంటే వారి విధానాలను అమలు చేయాల్సి వస్తుంది. మాకంటూ ప్రత్యేక అధికారాలేమీ ఉండవు. ఒకప్పుడు ఆంధ్ర పోలీసులు పనికిరారని తెలంగాణ పోలీసుల్ని ఆశ్రయించిన వైసీపీ అధినేత జగన్.. అదే ఆంధ్ర పోలీసులతోనే గత ఐదేళ్లు పాలించారు. ఇప్పుడు మళ్లీ పోలీసుల్ని తప్పుబట్టడం సరికాదు. జగన్ వ్యాఖ్యాల్ని తీవ్రంగా ఖండిస్తున్నాం” అని పేర్కొన్నారు.

# చంద్రబాబు, జ్యోతుల నెహ్రూ విజయంతో షిరిడి సాయి బాబాకు మొక్కు చెల్లించుకున్న నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కోట సత్యవతి





**గోకవరం, జులై 20 (ఆంధ్రపత్రిక) :** సార్వత్రిక ఎన్నికల్లో చంద్ర్‌బాబు ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూ ఎమ్మెల్యేగా విజయం సాధించాలని జగ్గంపేట నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గుమ్మళ్ళదొడ్డి ఎంపీటీసీ సభ్యురాలు కోట సత్యవతి, గుమ్మళ్ళదొడ్డి గ్రామ టిడిపి ఉపాధ్యక్షులు కోట సూరిబాబు దంపతులు షిరిడి సాయిబాబా మొక్కుకున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా అఖండ విజయం సాధించడం జగ్గంపేట ఎమ్మెల్యేగా జ్యోతుల నెహ్రూ చరిత్రలో కనివిని ఎరుగని మెజార్టీతో విజయం సాధించడంతో షిరిడి వెళ్లి సాయిబాబా వారి దర్శనం చేసుకుని బాబా వారి పాదాల వద్ద ఉంచిన ప్రత్యేక కండువాను బాబా వారి చిత్రపటాన్ని శనివారం జగంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి దంపతులను బాబా వారి కండువాతో సత్కరించి సాయిబాబా వారి చిత్రపటం బహుకరించారు.

# సింగపూర్ యూనివర్సిటీలో మాస్టర్స్ పట్టా పొందిన అనా కొణిదెల



**అమరావతి జూలై 20 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అనా కొణిదెల సింగపూర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. శ్రీమతి అనా కి ఇది రెండో మాస్టర్స్ డిగ్రీ. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లో వైభవంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో పట్టా స్వీకరిం చారు. ఆగ్నేయాసియా దేశాల కళలు, సామాజిక విజ్ఞానం (ఆర్ట్స్ మరియు సోషల్ సైన్సెస్) లో ఆమె ఈ మాస్టర్స్ చేశారు. మాస్టర్స్ పట్టా పొందినందుకు సతీమణికి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. శ్రీమతి అనా కొణిదెల రష్యాలోని సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో చదివారు. అక్కడ ఓరియంటల్ స్టడీస్ లో హానర్స్ పట్టా పొందారు. ఆసియా దేశాల చరిత్ర, భాషలు, జీవన విధానంపై అధ్యయనానికిగాను తొలుత డిగ్రీ పొందారు. ఆ అధ్యయనంలో థాయిలాండ్ చరిత్ర ఒక ప్రత్యేక సబ్జెక్ట్ గా ఉంది. సెయింట్ పీటర్స్‌బర్గ్ స్టేట్ యూనివర్శిటీలో ఉండగానే మూడు భాషలు కూడా నేర్చుకున్నారు. ఆ తర్వాత బ్యాంకాక్‌లోని చులాలాంగ్‌కార్న్ యూనివర్సిటీ నుంచి థాయ్ స్టడీస్‌లో శ్రీమతి అనా మొదటి మాస్టర్స్ డిగ్రీ సాధించారు.

# శవరాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్ జగన్ రెడ్డి



**అయినవిల్లి,జులై 20 (ఆంధ్రపత్రిక):** ఎక్కడ శవం కనిపించినా జగన్ అక్కడ ప్రత్య క్షమై ఈ చావుకు కారణం తెలుగు దేశం అంటాడు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ హెచ్ ఆర్డీ సభ్యుడు దళిత రత్న నేదునూరి వీర్రాజు పి.సి పాయింట్లు శవాల మీద పేలా లు ఏరుకు నేం దుకు జగన్మో హన్ రెడ్డి బయలు దేరాడు శాస నసభలో చర్చలు చేయ్యడానికి ధైర్యం లేక ఢిల్లీలో డ్రామా లాడ టానికి వెళ్తావా నీకు సిగ్గూ, శర ం మానం, మర్యాద ఉందా జగన్ రెడ్డి అని అడుగుతున్నా? శాసన సభలో శ్వేతపత్రం పై చర్చకు పెడుతున్నాం మాట్లా డమని ప్రభుత్వం చెప్పింది. 164 సీట్లతో కూటమి ప్రభుత్వం ఏర్పడి 40 రోజులు కాలేదు. రాష్ట్రం ముందుకెళ్లాలని అందరూ కోరుకుం టుంటే నీకు రాష్ట్రపతి పాలన కావాలా నివ్వు ముఖ్యమంత్రిగా రక్తం మరిగావు కనుక నీకు రాష్ట్రపతి పాలన కావాలని మాట్లాడుతున్నావా జగన్ రెడ్డి కూటమి విజయం చూసి నీకు బుర్ర కానీ చెదిరిపో యిందా ?.పల్నాడు పరామర్శకు బయలుదేరుతున్న చంద్రబాబు నాయుడు ని, లోకేష్ ని, తెలుగుదేశం పార్టీ నేతలను అందరినీ కూడా జగన్మోహన్ రెడ్డి నో పోలీసు యంత్రాంగంతో ఇంటి గేట్లుకు తాళ్లు కట్టించి బయటకు రానివ్వలేదు గుర్తులేదా జగన్ రెడ్డి. రాష్ట్రంలో విద్వంసకర రాజకీయాలకు జగన్మోహన రెడ్డే తెరలేపాడు. శాంతి భద్రతల చర్చ జరుగుతుందని ఏ రోజైతే వార్తలు వచ్చాయో ఆరోజే మిథున్ రెడ్డి రెడ్డప్పను కలవడానికి వెళ్ళాడు.ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన దాడిని రాజకీయ రంగు పులిమి విద్వేషాలు రెచ్చగొట్టి శవరాజకీయాలు చేస్తున్నారు.నువ్వు చేసిన ఆర్థిక విధ్వంసం ఎన్ని లక్షల కోట్లో లెక్కలు తెలనున్నాయన్న విషయాన్ని తప్పుదారి పట్టించడానికి నీ ఆర్దిక ఉగ్రవాదం ప్రజలకు తెలియకుండా డైవర్షన్ రాజకీయాలుకు తెరలేపావన్న విషయం రాష్ట్ర ప్రజలక అందరికీ తెలుసు జగన్ రెడ్డి.మీ మాజీ శాసనసభ్యుడు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్య అను చరుడు పి యస్ ఖాన్ అనుచరులు మృతుడు రశీద్, హంతకుడు జిలానీ ఇద్దరూ నీ పార్టీకి చెందిన వారేననే సంగతి జగన్ రెడ్డి నువ్వు దాచినా రాష్ట్ర ప్రజలకు అంతా తెలుసు.రాష్ట్ర యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా పరిశ్రమలు రాబట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తు ంటే అది నీకు ఇష్టం లేకే పరిశ్రమలు రాష్ట్రా నికి రాకుండా అట్టు కునేందు ఇటువంటి కుటిల రాజకీయ విషయం రాష్ట్రం మీద చిమ్ముతున్నావ్.రాష్ట్ర ప్రజలు నిన్నూ నీ పార్టీనీ చీదరిం చుకున్నా నీ పార్టీని అదఃపాతాళానికి ఒక్క తొక్కు తొక్కినా ఇంకా నీలో మార్పు రాలేదు బహుషా ఇంక వస్తుందని కుడా అనుకో వడం లేదని పుట్టు కతో వచ్చిన బుద్దులు పుడకలతో కానీ పోవు ఇది టిడిపి చెయ్యించిన మర్డర్ అని జగన్ మోహన్ రెడ్డి ఆరోపించిన కొద్ది సేపటికే మీ పార్టీకి చెందిన నర్సరావు పేట మాజీ శాసనసభ్యుడు గోపి రెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ హత్యతో టిడిపి కి ఎటువంటి సంబంధం లేదని ఇది రాజకీయ హత్య కాదని కేవలం గంజాయి మత్తులోనే జిలానీ రశీద్ ను చంపాడని జగన్ పెంచి పెంచి పోషించిన గంజా యి మత్తు లో పి.యస్ ఖాన్ అనుచరుడు జిలానీ రశీద్ ను చంపా డని స్పష్టంగా చెప్పడం వినిపించలేదా విద్వంసపు జగన్ రెడ్డీ అని వీర్రాజు ఘాటుగా విమర్శించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**కొయ్యలగూడెం జూలై 20(ఆంధ్రపత్రిక):** కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామం నందు పేకాట స్థావరంపై దాడి ఎస్సై జె.విష్ణువర్ధన్ తెలిపిన వివరాలు ప్రకారం కన్నాపురం గ్రామం నందు పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చెయ్యగా ఆ సమయంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5200 రూపాయల నగదును మరియు పేక ముక్కలను స్వాధీన పరుచుకుని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు.

# పెడన బ్రాంచ్ సహకార సంఘ ఉద్యోగుల కమిటీ ఏర్పాటు



**పెడన ,జూలై 20(ఆంధ్రపత్రిక):** కృష్ణా జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ పెడన బ్రాంచ్ పరిధిలోని సహకార సంఘాల ఉద్యోగుల నూతన కమిటీని శనివారం నాడు ఏర్పాటు చేశారు. బ్రాంచ్ పరిధిలో ఉన్న 15 సంఘాల నుంచి ఈ కమిటీలోకి తీసుకున్నారు.

నందమూరు గ్రామ విశాల సకార పరపతి సంఘం ఫంక్షన్ హాల్ లో ఉద్యోగులు సమావేశమై ఏకగ్రీవంగా కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షునిగా నిమ్మగడ్డ భోగేంద్ర రావు (బుద్దాలపాలెం )ఉపాధ్యక్షునిగా మట్టా రవికుమార్ (పెడన) జాయింట్ సెక్రటరీగా కుమారి (రామానుజ వత్తర్లపల్లి ) కోశాధికారిగా పీవీ సత్యనారాయణ (కవిపురం )ఎన్నిక కాగా సభ్యులుగా కే శ్రీనివాసరావు దేవదానం చింతామురళి బడే గంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన కమిటీని సంఘం నాయకులు జన్యావుల రామాంజనేయులు యార్లగడ్డ రామ్మోహన్ రావు మెట్ల శ్రీనివాసరావు వెంకటరత్నం పలువురు ఇతర ఉద్యోగులు అభినందించారు.



హైదరాబాద్ మహానగరం, హైటెక్ సిటీ నందు నిర్వహించిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ మహాసభ ప్రారంభోత్సవానికి కర్ణాటక కమ్మ సంఘ సభ్యులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు



# కలవరపెడుతున్న భూ సమస్యలు
# వాటిని ప్రక్షాళన చేస్తేనే పరిష్కారాలు

## భూ వివాదాలు సుదీర్ఘంగా కొనసాగడానికి రెవెన్యూ చట్టంలో ఉన్న లొసుగులు కూడా కారణం

**ఆత్మకూరు, జూలై 20 ఆంధ్రపత్రిక :** రెవిన్యూ రికార్డుల ప్రక్షాళన జరిగి భూముల వివరాలు 'డిజిటలైజ్' చేసే క్రమంలో దొర్లిన తప్పిదాలతో మర్రిపాడు సన్నకారు పేద రైతులు,తల్లడిల్లి పోతున్నారు. పేదలు పొలాల సమస్యలు వాటి పరిష్కారం పేరిట రెవిన్యూ కేంద్రాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతూ సహనాన్ని కోల్పో తున్నారు. ఒక్క ఎకరా ప్రభుత్వ భూమి కబ్జా కాకుండా కాపాడినా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని రక్షించినట్లేనని నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులు కొలువులో ఉన్న రెవిన్యూ నిబంధనలు పొలాల పరిష్కా రానికి ప్రతిభందకాలుగా మారుతున్నట్లు బహిరంగ రహస్యమేనని రైతులు వాపోతున్నారు. భూ రికార్డుల వ్యవస్థ పారదర్శకంగా, సరళంగా ఉండాలి. భూమి కొనాలన్నా, రిజిస్ట్రేషన్ చేయించుకో వాలన్నా, ఇతర ధ్రువీకరణ పత్రాలు సంపాదించాలన్నా- రెవిన్యూ విభాగాల్లో సంక్లిష్టత లేని వాతావరణం తప్పనిసరి. మండలంలో ఆ విషయంలో మర్రిపాడు మండలం ఎంతో వెనకబడి ఉంది. భూమి పత్రాల నిర్వహణలో దశాబ్దాలుగా మర్రిపాడు మండల స్థితి దిగనాసిగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలలో భూ విస్తీర్ణం లోను జనాభా పరంగా మర్రిపాడు మండలం 1వ స్థానంలో నిలిచినప్పటికీ- రెవిన్యూ సంస్కరణల విషయంలో చురుగ్గా ముందడుగు వేయకపోవడం పరిస్థితులు గుణాత్మకంగా మారకపోవడం అధికారులు గమనించవలసిన అవసరం ఉందనేది మండల రైతన్నల అభిప్రాయం భూ వివాదాలు సుదీర్ఘంగా పరిష్కారం కాకపోవడంతో ఘర్షణలు తలెత్తున్నాయి. చిన్న చిన్న అంశాలతో ఇరువర్గాలు అటవీకంగా దాడులకు తెగబడుతున్నారు. మాట మాట పెరుగుతున్న ఘర్షణలు రక్తాన్ని కళ్ల చూస్తున్నాయి. ఏకంగా తోడబుట్టిన వారిని, రక్త సంబంధీకులను సైతం లెక్క చేయకుండా హత్య చేసే వరకు దారితీ స్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి ఎన్నో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉంటున్న భూ వివాదాలకు ఎక్కడా పరిష్కారం లభించడం లేదు. ఎన్ని మార్గాలు వెతికినా అంతిమంగా ఆక్రమణలు, ఘర్షణలే పరిష్కార మార్గమని సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారు. దీంతో దాడులు పరిపాటి అయిపోయాయి. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో భూ వివాదాలు హింసాత్మకంగా మారుతున్నాయి. రెండు వర్గాల మధ్య వచ్చే భూ వివాదానికి ఎక్కడికి వెళ్లినా సత్వర పరిష్కారం లభించకపోవడమే అసలు తగదాలకు కారణమవుతున్నాయని తెలుస్తోంది. వారసత్వ పంపకాలు, కోనుగోలు అమ్మకాలు, గట్టు పంచాయితీలు అంశంలో సత్వర పరిష్కాలు.





కాక తిప్పలు పడుతున్నారు వాస్తవంగా వివాదం తలెత్తగానే అధికారులను ఆశ్రయిస్తున్నప్పటికీ సత్వరం కాదు కదా తరాలు మారినా భూ వివాదాలు అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయి. అయితే ఇందుకు అధికారుల వ్యవహారశైలి, రెవిన్యూ లోపాలు కారణాలుగా చెబుతున్నారు. వివాదాలు సుదీర్ఘంగా కొనసాగడానికి రెవెన్యూ చట్టంలో ఉన్న లొసుగులు కూడా కారణమని తెలుస్తోంది. మ్యూటేషన్ విషయంలో సరైన విధానాలు, విచారణలు లేకుండానే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ చేపడుతున్న ఘటనలు ఉన్నాయి. ఒక సర్వే నెంబరు రీ సెటిల్మెంట్ లిస్ట్ ప్రకారము టెన్వన్ ప్రకారము మరియు ఆర్ హెచ్ ప్రకారము మరియు ఎఫ్ఎంబి ప్రకారము సబ్ డివిజన్ కాబడి సబ్ డివిజన్ ప్రకారము నమోదు కాబడి వన్ బి నందు సబ్ డివిజన్ చేయబడి పట్టాదారు పాసుపుస్తకాలు నమోదు మంజూరు కాబడినటువంటి భూములు పూర్తి సర్వే నెంబర్లను రెవెన్యూ వారు 2018లో తయారుచేసిన పూర్తి సర్వే నెంబర్ను నిషేదితది జాబితాలో ఉంచి సబ్ రిజిస్టర్ వారికి ఇవ్వబడినది. ఈ విధమైనటువంటి సర్వే నెంబర్లు సబ్ రిజిస్టార్ వాళ్ళు రిజిస్టర్ కు అనుమతించుటలేదు. సంప్రదించినప్పుడు సబ్ డివిజన్ కాబడినవి. మా సర్వే నెంబర్లు ప్రోహిబిటెడ్‌లో లేవు కదా ఎందువలన మీరు రిజిస్ట్రేషన్కు తిరస్కరిస్తున్నారు అని అడుగుగా పూర్తి సర్వే నంబర్ ప్రోహిబిటెడ్ లో ఉన్నందువలన మేము రిజిస్టర్ చేయుము ఈ విషయాన్ని రెవెన్యూ అధికారులు గుర్తించగలరని పేద మధ్యతరగతి రైతులు విన్నవిస్తున్నారు. వెబ్ లాండ్ నందు మిస్సింగ్ నెంబర్స్. కొన్ని రెవెన్యూ గ్రామాలలో ఆన్లైన్ వెబ్ లాండ్ నందు ఇంతవరకు ఆన్లైన్ కాలేదు. వీటిని 2009వ ప్రభుత్వం వారు ఆన్లైన్ ప్రక్రియ కానీ సర్వే నంబర్లు మాత్రము అప్పటిలో రెవెన్యూ వారు నమోదు చేయలేదు ఆన్లైన్లో లేవు కావున ఈ సర్వే నెంబర్లను రైతుల పేరు అడంగల్ వన్ బీ లు పట్టాదార్ పాస్ పుస్తకములు లేక వారు వారి భూమి ఆన్లైన్లో లేనందు వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ప్రభుత్వం వారు తక్షణమే స్పందించి జిల్లాలోనే అన్ని రెవెన్యూ గ్రామాలలో వెబ్ లాండ్ నందు నమోదు కాని సర్వే నెంబర్లను నమోదు చేసి రైతుల పేర్లను ఆన్లైన్ చేసి వారికి పట్టాదారు పాసుపుస్తకంలను మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. కొన్ని రెవెన్యూ గ్రామాలలో పూర్వము రీ సెటిల్మెంట్ రిజిస్టర్ నందు కాలం త్రీ లో ఐ అనగా ఇనాం గా నమోదు కాలం 14 నందు పేరు మరియు పట్టా నెంబర్ నమోదు అయినటువంటి సర్వే నెంబర్లను ఆన్లైన్ అడంగల్ నందు భూమి స్వభావము దగ్గర ఇనాం గా నమోదు చేయబడింది. ఈ సర్వే నంబర్లు నిషేధిత ఆస్తుల జాబితాలో లేనప్పటికీ సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలోనే ఇనాం అని భూమి స్వభావము ఉంటే మేము రిజిస్టర్ చేయము అంటున్నారు. తక్షణమే నమోదు చేస్తేనే రిజిస్టర్కు అనుమతి వస్తుందని పై విషయాలను పరిశీలించి జిల్లా అధికారులు సన్నకారు రైతులను దృష్టిలో ఉంచుకొని రెవిన్యూ లోపాలను ప్రక్షాళన చేసి రైతుల కష్టాలను తీరుస్తారని మర్రిపాడు మండల రైతులు కోరుతున్నారు.

## కలెక్టర్, డీఐజీ, ఎస్పీలను కలిసిన
# మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, జూలై 20 ఆంధ్రపత్రిక:** కర్నూలు జిల్లా కేంద్రంలో కలెక్టర్ రంజిత్ భాష, డీఐజీ కోయ ప్రవీణ్, ఎస్పీ గరికపాటి బిందు మాధవ్ లను మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి, రాఘవేంద్ర స్వామి మొమెంటో, పరిమళ ప్రసాదం, బోకేలను అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈయనతో పాటు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి పీఏ వెంకట్రామి రెడ్డి

## ఛత్రపతి శివాజీ హైందవ శ్రేష్ట పురస్కారానికి ఎన్నికైన
# మంత్రాలయం సూర్యనారాయణ చార్యులు

### పురస్కారాన్ని అందజేయనున్న హిందూ ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల



**మంత్రాలయం, జూలై 20 ఆంధ్రపత్రిక:** హిందూ ఉపాధ్యాయ సమితి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వ్యాస పౌర్ణమి పురస్కరించుకొని ప్రతి సంవత్సరం తమ సంస్థ నుండి ఉత్తమ ఉపాధ్యాయులకు మరియు ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమంలో ప్రతిభ కనబరచిన ప్రముఖులకు హిందూ ధార్మిక సమితి పేరుపైన వ్యాస పుర స్కారాలను ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది.

ఇందులో భాగంగా కర్నూలు పట్టణంలోని టీజీవి కళాక్షేత్రంలో ఆదివారం నాడు వ్యాస పౌర్ణమి పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో విద్యావృతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆంధ్రప్రదేశ్,తెలంగాణ రాష్ట్రంలోని 118 మంది ఉపాధ్యాయు లకు,వ్యాస పురస్కారాలను మరియు ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి న 29 మందికి ఛత్రపతి శివాజీ హైందవ శ్రేష్ట అనే పురస్కారాలను ఇచ్చి సత్కరించడం జరుగుతుంది అని, ఇందులో భాగంఘా మంత్రాలయంకు చెందిన సూర్యనారాయణ చార్యులకు హైందవ శ్రేష్ట అనే పురస్కా రాన్ని ఇచ్చి,సత్కరించడం జరుగుతుందని హిందు ఉపాధ్యాయ సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు మహేష్ దేగల,రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కురువ చంద్రశేఖర్ మరియు కార్యవర్గ సభ్యులు తెలిపారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి
# మాన్యం భూములను రక్షించండి



**చౌడేపల్లి,జూలై20(ఆంధ్రపత్రిక):** చౌడేపల్లి మండలం తోపాటు పట్టణంలోని కాశీవిశ్వేశ్వర స్వామి మన్యం భూములను రక్షించాలని బిజెపి నాయకులు, దేవస్థానం నిర్మాణదాతలు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ ను కోరారు. శనివారం తిరుపతిలోని ప్రధాన కార్యాలయానికి వెళ్లి మాన్యం భూముల స్థితిగతులను తెలిపినట్లు బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ తెలిపాడు. చౌడేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో కోట్లాది విలువ చేయు మాన్యం భూములు ఉన్నాయని, వాటిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకొని, చౌడేపల్లి, చిన్న కొండమర్రి, విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయాలకు చెందిన మాణ్యం భూములను కబ్జా కోరాల నుంచి విడిపించి ఆలయాల్లో నిత్య కైంకర్యాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ను కోరినట్లు ఆయన వివరించారు. చిన్న కొండా మర్రి విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ నిర్మాణదాత మనోహర్, బిజెపి నాయకుడు గందోడి ప్రవీణ్ కుమార్‌ను కమిషనర్ను కలిసిన వారిలో ఉన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై
# మహిళలకు అవగాహన కార్యక్రమం



**చౌడేపల్లి,జూలై20(ఆంధ్రపత్రిక):** మండలంలోని ఐకెపి మహిళలకు డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం జరిగింది. స్థానిక వెలుగు భవనంలో బంగారు రుణాలు,తక్కువ వడ్డీలు వ్యవసాయ రుణాలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలు డిజిటల్ లావాదేవీలు సైబర్ క్రైమ్ మోసాలను గురించి మహిళలకు అర్థమయ్యే రీతిలో ఎన్ వి రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ కళాజాత మ్యాజిక్ షో ద్వారా పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఐకెపి ఎపిఎం నర్సోత్తమ రెడ్డి, మేనేజర్లు వెంకటేష్ బాబు, గీర్వాణి, డప్పు చిరంజీవి, వెంకటేష్, ఐకెపి మహిళలు పాల్గొన్నారు.

# రాజనాలబండ పై సత్య ప్రమాణాల జోరు



**చౌడేపల్లి,జూలై20(ఆంధపత్రిక):** సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ పై శనివారం ప్రమా ణాల జోరు కొనసాగింది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన కక్షిదారులతో రాజనాలబండ జనసంద్రమైంది. ఉదయాన్నే ఆలయ ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్న ఆంజనేయ స్వాములకు, విశేష అభిషేకం, అలంకరణ గావించారు. మదనపల్లి మండలం వలసపల్లి, హనుమంతుకు చెందిన 250 గ్రాముల బంగారం, రూ 80 వేల నగదు, దొంగలించబడింది. దీంతో ఆ గ్రామం నుంచి దాదాపు 150 మంది అనుమానితులు తరలివచ్చి ఆలయంలో ప్రమాణం చేశారు. అదేవిధంగా పుంగనూరు మండలం బరినేపల్లి, చిన్న వెంకటప్ప ఇంట్లో 30 గ్రాముల బంగారం నెక్లెస్ అపహరించారు. వారు సైతం రాజనాల బండకు వచ్చి ప్రమాణాన్ని వాయిదా వేసుకుని వెళ్లారు. వీరితోపాటు మరికొందరు ప్రమాణాలను వాయిదా వేసుకుని వెళ్లడం కనిపించింది. ఈ కార్యక్రమంలో టిటిడి సూపరిండెంట్ శ్రీనివాసరావు, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్, ప్రధానార్చకుడు కృష్ణమూర్తి, స్థానికులు పాల్గొన్నారు.

## చంద్రగిరి-రేణిగుంట
# టౌన్ బస్సుల పునః ప్రారంభం..



**రేణిగుంట జూలై 20 (ఆంధ్రపత్రిక) :** గత కొంతకాలంగా నిలిపివేసిన చంద్రగిరి-రేణిగుంట టౌన్ సర్వీస్ బస్సులను ఎన్డీఏ కూటమి చొరవతో పునః ప్రారంభం అయ్యాయి. ఫిబ్రవరి నెలలో ఎంబీఏ కూటమిలో భాగమైన బిజెపి మండల నాయకులు రేణిగుంట నుంచి ర్యాలీగా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ను కలసి చంద్రగిరి రేణిగుంట టౌన్ సర్వీస్ బస్సులను పునః ప్రారంభించాలని మెమరాడం అందించారు. దేశంలో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ మెమొరాండాన్ని పరిగణంలోకి తీసుకొని చంద్రగిరి రేణిగుంట టౌన్ బస్సు సర్వీసులకు రెండు బస్సులను కేటాయించారు. రేణిగుంట బస్టాండ్ కు వచ్చిన టౌన్ సర్వీస్ బస్సును బిజెపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా విన్నతిని పరిగణంలోకి తీసుకొని బస్సులు కేటాయించిన ఆర్ఎం కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రేణిగుంట బస్టాండ్ లో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా బస్టాండ్ లో ఉన్న మరుగుదొడ్లు ను వినియోగంలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. బస్టాండ్ వచ్చే మహిళ ప్రయాణికులు మరుగుదొడ్లు లేకుండా అనేక ఇబ్బందులకు పడుతున్నారని తెలిపారు. బస్టాండ్‌లో పారిశుద్ధ్య లోపం కూడా ఉందని ఆర్టీసీ తరఫున స్లీపర్ లోను నియమించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, బిజెపి మండలాధ్యక్షులు జి పాలెం తేజోవతి ప్రధాన కార్యదర్శి ప్రేమ్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు జాన్ మధుకర్,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఐనూర్ భాస్కర్,యువ మోర్చా అధ్యక్షులు వేణుగోపాల్,జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు చంగల్ రాయులు, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షులు అన్నపూర్ణమ్మ,శ్యామ్ గెహ్లాద్, రాజశేఖర్,టిడిపి సీనియర్ నాయకురాలు,మహిళా ఓదార్పు సంఘం అధ్యక్షులు పుమణి,కార్తీక్ రెడ్డి, నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



**హిందూపురం, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనే యస్వామి ఆలయ నిర్మాణానికి సడ్లపల్లికి చెందిన హరిబాబు రూ.10,116లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు అయన విరాళాన్ని అందజేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిమెంట్ వెంకటేష్ రెడ్డి, శివా రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**నందికొట్కూరు, జూలై 20 ఆంధ్రపత్రిక:** నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి శేషి శేయ నారెడ్డి నగర్ చెందిన ,యోహాన్ అలియాస్ హుస్సేన్,, అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పగడాల మండలం, ముచ్చుమర్రి, గ్రామానికి చెందిన మైనర్ బాలిక అదృశ్యం కేసుకి సంబంధించి, నిందితులుగా ఉన్న ముగ్గురు బాలురల్లో ఒక్కరికి మృతుడు మేన మామ. మైనర్ బాలిక అదృశ్య కేసులో విచారణ నిమిత్తము యోహాను అలియాస్ హుసేన్ ను మిడ్తూరు పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లినట్లు పుకార్లు షికారు చేసాయి. అయితే ఈ విచారణ సమయంలో పోలీసులు తీవ్రంగా కొట్టినందు నే యోహాను మృతి చెందా దని నందికొట్కూరు నియోజకవర్గంలో సోషల్ మీడియాలో వార్త దావనంలా వ్యాపించింది. అనారోగ్య కారణాలతో మృతి చెందాడా, విచారణలో కొట్టడంతో మృతి చెందాడా అనే విషయాలను పోలీస్‌లు వెల్లడించలేదు. మృతుడి కుటుంబీకులు మాత్రం పోలీస్ లు కొట్టడం తోనే యోహాను మరణించాడని ఆరోపిస్తున్నారు. మృతుడి శవాన్ని, నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి, పోస్టుమార్టం కోసం తరలించారు.

## ఘనంగా సుల్తాన్ షాహిద్
# దర్గా గంధమహోత్సవం



**ఆత్మకూరు,జూలై 20 ఆంధ్రపత్రిక:** నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశ్రీశ్రీ హజరత్ సుల్తాన్ వలియా దర్గా గంధ మహోత్సవం సందర్భంగా నేటి తెల్లవారుజామున గంధ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గంధమును కలిపి గంధ కలశమును అస్వం పై ఊరేగింపుగా దర్గా వద్దకు తీసుకొని వచ్చారు. స్వామి వారి సమాధి కి గంధం పూసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం దర్గా వద్దకు వచ్చిన భక్తులకు గంధమును అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గంధ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా దర్గా వద్ద భారీగా ఫకిరుల వాయిద్య గీతాలను ఏర్పాటు చేశారు.. ఫకీరుల గీతాలాపన భక్తులకు ఎంతో ఆలరించాయి. ఈ దర్గాలో నిర్వహించిన గంధ మహోత్సవానికి జిల్లా వాసులతోపాటు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల భక్తులు మరియు చెన్నై, బెంగళూరు, తెలంగాణ ప్రాంతాల నుండి కూడా భక్తులు భారీగా వచ్చారు. దర్గా గంద మహోత్సవానికి వచ్చిన భక్తులు ఎంతో భక్తి శ్రద్ధతో స్వామివారిని ప్రత్యేకంగా ప్రార్థించి పూజలు నిర్వహించారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు కావాల్సిన అన్ని సదుపాయాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

## మంత్రాలయం నియోజకవర్గ
# తెదేపా ఇన్చార్జ్ పై వీడని ఉత్కంఠ



**మంత్రాలయం, జూలై 20 ఆంధ్రపత్రిక:** మంత్రాలయం నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ ఎవరికి ఇస్తారనే దాని పై ఇంత వరకు ఉత్కంఠ వీడలేదు. కొత్త ప్రభుత్వం వచ్చి నలభై రోజులు పూర్తి అయినా ఇంత వరకు మంత్రాలయంకు ఇన్చార్జి ను అధిష్టానం నియమించలేదు. నియోజకవర్గంలో రెండు పర్యాయాలు పోటీ చేసి ఓడిపోయిన తిక్కారెడ్డికా లేక ఇటీవలే ఎన్నికల్లో ఓటమి చవిచూసిన మాధవరం ఎన్ రాఘవేం ద్రరెడ్డి మధ్య ఇన్చార్జ్ పదవి తీవ్ర స్థాయిలో పోటీ నెలకొంది. అయితే ఎన్నికల్లో ఓటమి చెందిన వ్యక్తులకు నియోజకవర్గ ఇన్చార్జ్ భాధ్యతలు కేటాయిస్తారు. ఇది ఆనవాతిగా వస్తుంది. 2014,2019 ఎన్నిక ల్లో మంత్రాలయం నియోజకవర్గ నుండి పాలకుర్తి తిక్కారెడ్డి తేదేపా తరపున ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అయితే అప్పుడు అయన్నే ఇన్చార్జ్ గా కొనసాగిస్తూ పార్టీ ఆదేశాలు జారీ చేసింది. 2024 ఎన్నికల్లో తిక్కారెడ్డిను కాదని మాధవరం బీసీ వాల్మీకి వర్గానికి చెందిన ఎన్ రాఘవేంద్రరెడ్డి కి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. అసంతృప్తితో ఉన్న తిక్కారెడ్డిని కర్నూలు జిల్లా పార్లమెంట్ పార్టీ అధ్యక్షులుగా నియమించారు. అప్పటి నుంచి తిక్కారెడ్డి వర్గీయులు ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డికి ఎన్నికల్లో మద్దతు తెలపలేదని వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. 2024 ఎన్నికల్లో ఫలితాలల్లో రాష్ట్రంలోఎన్డీఏ ప్రభుత్వం ఘన విజయం సాధించి, జూన్ 12 నఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో మాత్రం తెదేపాఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి పై వైకాపా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి విజయం సాధించారు. అయితే ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థినే ఇన్చార్జ్ గా నియమించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ గా అవకాశం ఇవ్వాలని అధినేతను కోరినట్లు సమాచారం. దీంతో మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ విషయంలో తెదేపా కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. అటు అధికారులు కూడా ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం. తిక్కారెడ్డి కి ఇన్చార్జ్ వస్తుందని వారి వర్గీయులు అంటున్నారు. పత్రిక ప్రకట లో మాత్రం రాఘవేంద్రరెడ్డి మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జ్ అంటూ వారి వర్గీయులు రాస్తున్నారు. నియోజకవర్గం లో వంట ఏజెన్సీ , రేషన్ షాపు డీలర్లు, మరి కొన్ని గతంలో ఉన్న వైసిపి ప్రభుత్వంలో ఉన్న వారిని తొలగించి కూటమి అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో తేదేపా కార్యకర్తలకు ఇప్పించారు. ఏది ఏమైనా ఇన్చార్జ్ ఎవరి అనే దాని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది .తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఇన్చార్జి గా ఎవరిని నియమిస్తారో తెలియాలంటే జూన్ 27 న మంత్రాలయం నియోజకవర్గ పార్టీ అమరావతి లో జరిగే సమీక్షలో అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో రోజులు ఆగాల్సిందే.

# వైభవంగా శాంకబరి దేవి ఉత్సవాలు







**ఇంద్రకీలాద్రి, విజయవాడ: జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఇంద్రకీలాద్రి పై శ్రీ అమ్మవారి శాకంబరీ దేవి ఉత్సవములు 2 వ రోజు శాకంబరీ దేవి ఉత్సవములు 2 రోజు సందర్భంగా ఆకుకూరలు మరియు కూర గాయలుతో అలంకరించిన దేవస్థానం ప్రాంగణ ములు, శ్రీ అమ్మవారు, ఉపాలయములలోని దేవ తామూర్తులు, మరియు ఉత్సవ మూర్తులు.. మూ డు రోజుల పాటు దేవస్థానం నందు అంగరంగ వైభవముగా జరగుచున్న శ్రీ అమ్మవారి శాకంభరీ దేవి ఉత్సవములు...విశేషముగా విచ్చేస్తున్న భక్తు ల కొరకు తగు ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారు లు... అలంకరణ నిమిత్తం పెద్ద మొత్తంలో ఆకు కూరలు, కాయగూరలు విరాళముగా అందజేసిన భక్తులు. ఈ 3 రోజుల పాటు భక్తులందరికీ ప్ర సాదముగా వివిధ రకముల ఆకుకూరలు, కాయ గూరలతో వండిన కదంబం ప్రసాదం పంపిణీ చేస్తున్న దేవస్థానం వారు. శ్రీ అమ్మవారికి శాకంబ రీదేవిగా కూరగాయలు, ఆకుకూరలు మరియు పండ్లతో విశేషముగా అలంకరణ చేసి పూజ వైదిక కార్యక్రమాలు నిర్వహించిన భూలోకములో సకాలములో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలు మరియు రైతులు సుఖ-శాంతులు మరియు సంతోషాలతో జీవించుదుర ని, వైదిక కమిటి వారు తెలిపినట్లు ఆలయ ఈవో కె ఎస్ రామరావు గారు ఒక ప్రకటనలో తెలిపారు..



విజయవాడలోని మాగుంట కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రైల్వే గతిశక్తి అధికారి శ్రీనివాస్, ఈ సందర్భంగా మాగుంట శ్రీనివాసులు రెడ్డి అధికారి శ్రీనివాస్‌తో టంగుటూరు, సూరారెడ్డి పాలెం, కరవది, అగ్రహారం గేట్ త్వరతగతిన పూర్తి చేయాలని మరియు రైల్వే స్టేషన్ లో ఆధునీకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.

## పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుండి వినతులు స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

- వివిధ ప్రాంతాల నుండి వచ్చి తమ బాధతుల చెప్పుకున్న సామాన్యులు
- 15 సెంట్ల స్థలాన్ని సెంటు పట్టాల జాబితాలో కలిపి పరిహారం కొట్టేశారని ఆచంట మహిళ ఆవేదన
- సంతకాల ఫోర్జరీతో రూ.30 లక్షల రుణా లు తెచ్చారన్న చిలకలూరిపేట డ్వాక్రా మహిళలు
- విచారణ చేయించి చర్యలు తీసుకుంటామని సీఎం హామీ



**అమరావతిజూలై 20 (ఆంధ్రపత్రిక) :** సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలు, పార్టీ కార్యకర్తలు నుండి వినతులు స్వీకరించారు. మంగళ గిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజలు, కార్యకర్తల నుండి నేరుగా వినతులు తీసుకుని వారి సమస్యలు విన్నారు. గత ప్రభు త్వంలో తాము ఎలా బాధితులు అయ్యిందీ వివరించారు. వైసీపీ నేతలు అక్రమంగా లాక్కున్న తమ ఆస్తులను తిరిగి తమకు అప్పగిం చేలా చూడాలని కోరారు. సంతకాలు ఫోర్జరీ చేసి బ్యాంకుల్లో రుణా లు తీసుకొచ్చారని యానిమేటర్లపై డ్వాక్రా సంఘాల సభ్యులు ఫిర్యాదు చేశారు. ప్రతి శనివారం పార్టీ కార్యాలయానికి సీఎం వస్తుండటంతో వికలాంగులు, వృద్ధులు వచ్చి తమ బాధలు చెప్పుకున్నారు. ఆచంట నియోజకవర్గం, వెంకటాలచెరువుకు చెందిన పిల్లి పార్వతి అనే మహిళ తన భూమిని వైసీపీలోని తమ బంధువులు ఆక్రమిం చారని సీఎంకు తెలిపారు. తన భూమిని తిరిగి ఇప్పించాలని కోరారు. బాధితురా లు పార్వతి తెలియజేసిన వివరాల ప్రకా రం నా స్థలాన్ని తిరిగి నాకు ఇప్పిం చండి" అని పిల్లి పార్వతి ముఖ్యమంత్రి వద్ద విలపించారు. సావ ధానంగా సమస్యను విన్న చంద్రబాబు తిరిగి స్థలం వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. చిలకలూరి పేట నియోజక వర్గం, తిమ్మాపురంనకు చెందిన అనీలా డ్వాక్రా సంఘ సభ్యులు సీఎంను కలిశారు. గ్రూపు సభ్యుల అనుమతి లేకుండా యానిమేటర్లు తమ సంతకాలు ఫోర్జరీలు చేశారని, తద్వారా యూనియన్, గోదావరి బ్యాంక్ లో రూ.30 లక్షల రుణాలు తీసుకున్నారని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. తాము పోలీసుల ను ఆశ్రయించగా 5 నెలల్లో సొమ్ము తిరిగి ఇస్తామని అంగీకారం పత్రం రాసిచ్చినప్పటికీ నేటికీ ఆ సొమ్ము చెల్లించలేదన్నారు. పైగా పోలీసులతో కుమ్మక్కై బెదిరిస్తున్నారన్నారు. రుణం సొమ్ము చెల్లించాలని బ్యాంకు అధికారులు ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై విచారణ చేయించి, నిందితులపై చర్యలు తీసుకుని సొమ్మును రికవరీ చేయిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## అమ్మవారికి పవిత్ర సారె సమర్పణ



**ఇంద్రకీలాద్రి,విజయవాడ జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఆషాడ మాసం సంద ర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్ర మంలో భాగంగా ఈరోజు శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవి సమేత శ్రీ కాళహ స్తీశ్వర స్వామివార్ల దేవస్థానం, శ్రీకాళహస్తి నుండి ఇంద్రకీలాద్రి పై నున్న శ్రీ కనకదుర్గ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు గాను గౌరవనీయులైన శ్రీకాళహస్తి శాసనసభ్యులు శ్రీ బొజ్జల శ్రీధర్ మరియు శ్రీ కాళహస్తి ఆలయ ఉప కార్యనిర్వాహణాధికారి ఎన్ ఆర్ కృష్ణా రెడ్డి మరి యు అధికారులు అమ్మవారికి ఆషాడ సారె సమ ర్పించుటకు విచ్చేయగా వీరికి దుర్గ గుడి ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు గారు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనం తరం వీరు అమ్మవారిని దర్శనం చేసుకొని అమ్మ వారికి పవిత్ర సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదా శీర్వచనం చేయగా, ఆలయ కార్య నిర్వహణాధికారి శ్రీ అమ్మవారి ప్ర సాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు. అనంతరం శ్రీకాళహస్తి శాసనసభ్యులు వారు దుర్గ గుడి కార్యనిర్వాహనాధికారి గారికి శ్రీ కాళహస్తి దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటములు అందజేశారు.

# ప్రకాశం జిల్లా సమస్యలపై ముఖ్యమంత్రిని కలసిన మాగుంట

**ఒంగోలు, జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి విజయవాడలో రాష్ట్ర పార్లమెంటు సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు గారు జరిపిన సమావేశం సందర్భంగా ప్రకాశం జిల్లాలోని కొన్ని ముఖ్య సమస్యలను తెలియజేసి వాటిని త్వరితగతిన పరిష్కరించవలసినదిగా కోరినారు. జాతీయ ఉపాది హామీ పథక నిధులతో యం. పి., పంచాయితీ, శాసనసభ్యుల మొదలగు నిధులతో కలిపి పనులు చేపట్టుటకు మరిన్ని జాతీయ ఉపాది హామీ నిధులు రాబట్టడం, ప్రకాశం జిల్లాలో రోడ్లనిర్మాణానికి సెంట్రల్ రోడ్డు నిధులు రాబట్టడం, రాష్ట్ర ఆర్ అండ్ బి రోడ్లును నేషనల్ హైవే రోడ్లుగా మార్చడం, సింగరాయకొండ వద్ద యమర్జన్సీ విమాన లాండింగ్ పనులు పూర్తికి నిధులు కోరుట, ఒంగోలు పార్లమెంటు పరిధిలో రాచర్ల, దర్శి మరియు కొండపిలో మూడు కేంద్రీయ విద్యాలయాలు - కంభంలో నవోదయ విద్యాలయాన్ని మంజూరు కోరడం, ప్రకాశం





తదితర జిల్లాలకు 13 మెడికల్ కాలేజీలు మంజూరు కోరడం, గిద్దలూరులో సైనిక్ స్కూలు మంజూరు కోరడం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద రోడ్లు -వంతెనల నిర్మాణానికి నిధులు, దొనకొండలో వి.యల్.ఆఫ్. నావల్ స్టేషన్, ఆర్మీ లాబ్ మరియు ఏవిఎషణ్ అకాడమీ మరియు ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు, ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లు ఏర్పాటు, నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే లైను సత్వర పూర్తికి నిధులు మరియు ప్రకాశం జిల్లాలో మంజూరైన 4 రైల్ ఓవర్ మరియు ఒక రైల్ అండర్ వంతెనల సత్వర పూర్తికి చర్యలు తీలుకోవలసినదిగా కోరినారు. వీటితోపాటు వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తికి, మార్కాపురం క్రొత్త జిల్లా ఏర్పాటు, కనిగిరిలో ట్రిపుల్ టి కాలేజి మంజూరుకు, పెదచెర్లోపల్లి మండలంలో తయారీ జోన్ ఏర్పాటుకు 18,859 కోట్లు మంజూరు, ఒంగోలు పట్టనణానికి అండర్ గ్రౌండ్ వాటర్ సిస్టం, శిల్పారామం మరియు పెద్ద స్టేడియం మంజూరు, ప్రకాశం జిల్లాలో జంతు ప్రదర్శన శాల ఏర్పాటుకు చర్యలు తీలుకోవలసినదిగా కోరినారు. దీనికి ముఖ్యమంత్రిగారు సానుకూలంగా స్పందించి తప్పక కృషిచేసి ఏర్పాటు చేస్తానని తెలియజేశారు.

## శ్రీ శైలం నుండి కనకదుర్గమ్మకు పవిత్ర సారె సమర్పణ



**ఇంద్రకీలాద్రి,విజయవాడ జూలై 20 (ఆంధ్రపత్రిక) :** ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానం నందు శ్రీ అమ్మ వారికి పవిత్ర సారె సమర్పించు కార్యక్రమంలో భాగంగా ఈరోజు శ్రీ భ్రమ రాంభికా మల్లిఖార్జున స్వామి వారి దేవ స్థానం, శ్రీశైలం నుండి ఆలయ కార్యని ర్వాహణాధికారి డి. పెద్దిరాజు దంప తులు, అర్చకులు మరియు అధికారు లు శ్రీ కనకదుర్గ అమ్మవారికి ఆషాడ పవిత్ర సారె సమర్పించుటకు విచ్చేయగా వీరికి దుర్గ గుడి ఆలయ కార్యని ర్వహణాధికారి కె ఎస్ రామరావు గారు ఆలయ మర్యాదలతో మంగళ వాయిద్యముల నడుమ స్వాగతం పలికారు. అనంతరం వీరు అమ్మవా రిని దర్శనం చేసుకొని అమ్మవారికి పవిత్ర సారె సమర్పించారు. అనంతరం వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా కార్యని ర్వహణాధికారి కె.ఎస్ రామరావు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేసినారు. అనంతరం శ్రీశైలం దేవస్థానం వారు శ్రీ దుర్గ గుడి కార్యనిర్వాహనాధికారి గారికి మరియు సిబ్బందికి శ్రీశైలం దేవస్థానం శేషవస్త్రం, ప్రసాదములు మరియు చిత్రపటము అందజేశారు. అనంతరం మహామండపం 6వ అంతస్తు నందు దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, సహాయ కార్యనిర్వాహనాధికారి గార్లు, శ్రీశైలం దేవస్థానం అర్చకులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఆర్ ఎమ్ యూనివర్శిటీలో నానో జాతర



**అమరావతి, జులై 20 (ఆంధ్రపత్రిక) :** ఏపీఎస్ఆర్ యూనివర్సిటీలో శనివారం నానో జాతర పేరిట ప్రత్యేక సైన్స్ అవగాహన సదస్సు జరిగింది. బెంగళూరుకు చెందిన నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్స్ కేంద్రం, ఏపి ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ లు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ప్రధానంగా విద్యార్థులకు నానో సైన్స్ రంగాల్లో వస్తున్న మార్పులు జరుగుతున్న అభివృద్ధి, వాటి ప్రయోజనాలను వివరించే లక్ష్యంతో ఈ నానో జాతరను ఏర్పాటు చేశారు గుంటూరు కృష్ణ విజయవాడ జిల్లాలకు చెందిన వివిధ కళాశాల నుంచి 300 మంది విద్యార్థులు, అధ్యాపకులు నానోజాతరకు హాజరయ్యారు. నానో అండ్ సాఫ్ట్ మేటర్ సైన్స్ సెంటర్ డైరెక్టర్ బి వి ఎల్ ప్రసాద్ నానో





సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక రంగాల్లో క్విజ్ పోటీలను నిర్వహించారు. విజయవాడకు చెందిన మేరీ స్టెల్లా కళాశాల ఆంధ్రా లయోలా కళాశాల కేబీఎన్ కళాశాల ల విద్యార్థులు మొదటి మూడు స్థానాలను దక్కించుకోగా, గుంటూరు హిందూ కళాశాల విద్యార్థులు నాలుగో బహుమతిని కైవసం చేసుకున్నారు. విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎస్ఆర్ఎం యూనివర్సిటీ డీను డాక్టర్ సి వి టామీ, కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ పార్థసారథి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు నానో సైన్స్ రంగాల వైపు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎల్లంపల్లి శివశంకర్ కూడా పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com